RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



06 ఫిబ్రవరి 2025 గురువారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:211

## ‘మహా కుంభమేళాకు హాజరు కావడం దైవానుగ్రహమే’

### ప్రయాగ్ రాజ్ త్రివేణి సంగమం వద్ద పుణ్య స్నానం ఆచరించిన ప్రధాని నరేంద్ర మోడీ



ప్రయాగ్ రాజ్ ఫిబ్రవరి 5ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం ప్రయాగ్ రాజ్‌లో త్రివేణి సంగమం వద్ద పుణ్య స్నానం ఆచరించారు. ‘మహా కుంభమేళాకు హాజరు కావడం దైవానుగ్రహమే’ అని భావిస్తున్నానని ఆయన తెలిపారు. ‘భక్తితో ధ్యానంలో నిమగ్నమైనట్లు’ ఆయన చెప్పారు. ప్రధాని మోడీ పుణ్య స్నానం ఆచరిస్తున్నప్పుడు చేతిలో రుద్రాక్షమాల పట్టుకున్నారు. ముదురు కాషాయ రంగు జెర్సీ ధరించిన మోడీ మంత్రోచ్చాటన చేస్తూ సూర్యునికి, గంగకు ప్రార్థనలు చేశారు. ‘ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళాలో పాల్గొనడం దైవానుగ్రహమే. త్రివేణి సంగమం వద్ద కోట్లాది మందిఇతర భక్తుల వలె పుణ్య స్నానం ఆచరించాను. ‘భక్తితో ధ్యానంలో నిమగ్నమయ్యాను’ అని మోడీ ‘ఎక్స్’ పోస్ట్‌లో తెలిపారు. ‘గంగా మాత శాంతి, విజ్ఞత, మంచి ఆరోగ్యం, సమరస భావంతో అందరినీ ఆశీర్వదించుగాక’ అని మోడీ అన్నారు.ప్రధాని మోడీ త్రివేణి సంగమం వద్దకు అరైల్ ఘాట్ నుంచి ఒక పడవలో చేరుకున్నారు. ఆయన వెంట ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఉన్నారు. మోడీ ఆ ప్రదేశానికి చేరుకునేటప్పుడు నదికి రెండు వైపుల బారులు తీరిన జనసమూహం చేతులు ఊపుతుండగా ఆయన ప్రత్యభివాదం చేశారు. పవిత్ర స్నానం ఆచరించిన తరువాత ప్రధాని మోడీ నదిపై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఒక వేదికపైకి ఎక్కి హారతి సహా పూజాదికాలు నిర్వహించారు. ఆయన పవిత్ర నదులకు పాలు, పూలు సమర్పించారు. ఆయన త్రివేణి సంగమం వద్ద ఒక చీర కూడా సమర్పించారు. ఒక అర్చకుని మార్గదర్శకంలో ప్రధాని మోడీ ఆ ప్రక్రియలు నిర్వర్తించారు. కాగా, ప్రధాని పర్యటన కోసం భద్రతను కట్టుదిట్టం చేశారు. ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు, ఉత్తర ప్రదేశ్ మిల్కీపూర్‌లో ఉప ఎన్నిక జరుగుతున్న రోజు ఆయన పర్యటన చోటు చేసుకున్నది.

## ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో57.70 శాతం వోట్లు పోలు ..



న్యూఢిల్లీ ఫిబ్రవరి 5 ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో బుధవారం సాయంత్రం 5 గంటల వరకు 57.70 శాతం వోట్లు పోలైనట్లు అధికార గణాంకాల ద్వారా తెలుస్తోంది. ఢిల్లీలోని మొత్తం 70 నియోజకవర్గాల్లో పోలింగ్ ఉదయం 7 గంటలకు మొదలైంది. సాయంత్రం 6 గంటలకు ముగిసింది. ఎన్నికల కమిషన్ డేటా ప్రకారం, సాయంత్రం 5 గంటల వరకు 57.70 శాతం మంది వోటర్లు తమ వోటు హక్కు వినియోగించుకున్నారు. ఢిల్లీలో అర్హులైన వోటర్లు సుమార కోటి 56 లక్షల మంది ఉన్నారు. అత్యధికంగా ఈశాన్య జిల్లాలో 63.83 శాతం పోలింగ్ నమోదైంది. అత్యల్పంగా న్యూఢిల్లీ జిల్లాలో 54.37 శాతం నమోదైంది. ఇతర నియోజకవర్గాల్లో ముస్తఫాబాద్‌లో అత్యధికంగా 66.68 శాతం, కరోల్ బాగ్‌లో అత్యల్పంగా 47.40 శాతం నమోదైంది.షాహ్‌దారాలో 61.35 శాతం, నైరుతి ఢిల్లీలో 58.05 శాతం, ఉత్తర ఢిల్లీలో 57.24 శాతం, మధ్య ఢిల్లీలో 55.24 శాతం, ఆగ్నేయ ఢిల్లీలో 53.77 శాతం వోట్లు పోలయ్యాయని ఇసి డేటా తెలియజేసింది. ఢిల్లీలోని 70 నియోజకవర్గాల్లో 13766 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. మొత్తం అభ్యర్థుల సంఖ్య 699. క్రితం సారి 2020లో నిర్వహించిన ఎన్నికల్లో ఢిల్లీలో 62.59 శాతం మంది వోటర్లు తమ వోటు హక్కు వినియోగించుకున్నారు. అయితే, 2024 లోక్‌సభ ఎన్నికల్లో 56 శాతం మంది మాత్రమే వోట్లు వేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్‌ఖడ్, భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా, కేంద్ర మంత్రులు ఎస్ జైశంకర్, హర్దీప్ సింగ్ పురి, కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ, ఆప్ అధినేత అర్విండ్ కేజ్రీవాల్ ఉదయమే వోటు వేసినవారిలో ఉన్నారు.

## రైతుల ఖాతాల్లో రైతు భరోసా జమ:మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



హైదరాబాద్, ఫిబ్రవరి 5(భారత్ సమాచార్)రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు బుధవారం జమవుతాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఎకరం వరకు సాగు చేస్తున్న రైతుల ఖాతాల్లో నిధులు జమ కానున్నాయి. 17.03 లక్షల రైతుల ఖాతాల్లో నిధులు జమవుతాయని, సీఎం ఆదేశాలతో జమ చేస్తున్నామని పేర్కొన్నారు.

వ్యవసాయయోగ్యమైన భూములన్నింటికీ రైతుభరోసా జనవరి 26న ప్రారంభోత్సవం రోజున రాష్ట్రవ్యాప్తంగా 32 జిల్లాల్లోని 563 గ్రామాలలో 9లక్షల 48వేల 333 ఎకరాలకు రూ.4,41,911మంది రైతులకు ఎకరానికి రూ.6 వేల చొప్పున రూ.569 కోట్ల పెట్టుబడి సాయం బ్యాంకుల్లో వేశారు. విడతల వారీగా రాష్ట్రంలోని వ్యవసాయయోగ్యమైన భూములన్నింటికీ రైతుభరోసా నిధులు విడుదల చేయనున్నట్లు తెలిపారు.పంటలు పండిన భూముల లెక్కేసిన సర్కార్ రైతు భరోసా కేవలం సాగు భూములకే ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. దీంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాకాలంలో సాగైన భూమి వివరాలను వ్యవసాయ శాఖ నుంచి ప్రభుత్వం తెప్పించుకుని పరిశీలించింది. దాదాపు 1.39 కోట్ల ఎకరాల్లో పంటలు సాగైనట్లు గుర్తించింది. దీంతో వీటిని ప్రామాణికంగా తీసుకుని రైతు భరోసా చెల్లించాలనుకుంటుంది. ఈ మేరకు అవసరమైన నిధులను సిద్ధం చేసుకుంది. సాగుకు యోగ్యమైన భూమి కుడా ఇంతకు మించి ఉంటే అవకాశం లేదని ప్రభుత్వం అంచనా వేసింది. 1.40 కోట్ల ఎకరాలకు రైతు భరోసా ఇచ్చేందుకు సిద్ధం అవుతుండగా, ఇక నుంచి సాగు చేయలేని భూములకు రైతు భరోసా వేయకూడదనినిర్ణయించుకున్నారుఇక నుంచి వీరికి కూడా అవకాశం : అయితే కొత్తగా పట్టదారు పాసు పుస్తకాల పొందడం, గతంలో బ్యాంక్ ఖాతా నంబరు, ఐఎఫ్ఎస్‌సీ కోడ్ తప్పుపడటం, ఖాతా నిర్వాహణ సరిగ్గా లేకపోవడం వంటి సమస్యలతో వేలాది మంది రైతుబంధు నిలిచిపోయేది. ఇప్పుడా సమస్యలను సరిచేసుకుని సంబంధిత పత్రాలను క్లస్టర్ వ్యవసాయ విస్తరణాధికారుల వద్ద సమర్పిస్తే వారి వివరాలను పరిశీలించి అర్హులకు పెట్టుబడి సాయం అందించనున్నట్లు అధికారులు తెలిపారు.

## కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ వంద శాతం అబద్ధం ఎక్స్ లో పోస్ట్ లో మండిపడ్డ కెటిఆర్



హైదరాబాద్ ఫిబ్రవరి 5 కాంగ్రెస్ ప్రభుత్వంపై మరోసారి మాజీ మంత్రి కెటిఆర్ ఫైరయ్యారు. కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ వంద శాతం అబద్ధమని మండిపడ్డారు. ఈ మేరకు బుధవారం కెటిఆర్ ఎక్స్ లో పోస్ట్ పెట్టారు. కాంగ్రెస్.. హామీలు, ప్రకటనలన్నీ రాజకీయ నాటకాలేనని రుజువైందన్నారు.“బీసీ డిక్లరేషన్‌పై కాంగ్రెస్‌కు స్పష్టత లేదు. నిన్న సమర్పించిన డేటాపై ప్రభుత్వానికి అవగాహన లేదు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఇచ్చే ఉద్దేశం లేదని తెలుస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా యూటర్న్ తీసుకుంది. యూటర్న్ తీసుకుని కేంద్రంపై నెపం పెడుతున్నారు. రాహుల్‌గాంధీ తనపేరును ఎన్నికల గాంధీగా మార్చుకోవాలి” అని కెటిఆర్ దుయ్యబట్టారు. కాగా, న్న జరిగిన ప్రత్యేక అసెంబ్లీ సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం.. ఎస్సీ వర్గీకరణ, బీసీ డిక్లరేషన్ నివేదకలపై చర్చ పెట్టిన సంగతి తెలిసిందే.

ఢిల్లీలోఅసెంబ్లీ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకున్నరాహుల్ గాంధీ

వార్తా 2 లో

## లక్షంతో జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదంపై పోరును ఉద్ధృతం చేయాలీ అన్ని భద్రత సంస్థలు కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా ఆదేశం



న్యూఢిల్లీ ఫిబ్రవరి 5 (‘చొరబాటు రహితం’ చేయాలనే లక్షంతో జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదంపై పోరును ఉద్ధృతం చేయాలని భద్రత సంస్థలు అన్నిటినీ కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా బుధవారం ఆదేశించారు. జమ్మూ కాశ్మీర్‌లో భద్రత పరిస్థితిపై ఢిల్లీలో రెండు రోజుల్లో రెండు ఉన్నత స్థాయి సమీక్ష సమావేశాలకు అమిత్ షా అధ్యక్షత వహిస్తూ, నరేంద్ర మోడీ ప్రభుత్వం స్థిరంగా, సమన్వయంతో సాగిస్తున్న కృషి కారణంగా ఆ కేంద్రపాలిత ప్రాంతంలో ఉగ్ర వాతావరణం బలహీనపడిందని కూడా చెప్పారు. ‘చొరబాటు రహితం’గా ఆ ప్రాంతాన్ని మార్చాలనే లక్షంతో ఉగ్రవాదంపై పోరును ఉద్ధృతం చేయవలసిందని అన్ని భద్రత సంస్థలను హోమ్ శాఖ మంత్రి ఆదేశించినట్లు ఒక అధికార ప్రకటన వెల్లడించింది. ‘ఉగ్రవాదుల ఉనికిని నిర్మూలించాలన్నది మన లక్షం కావాలి’ అని అమిత్ షా స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో ప్రభుత్వం జమ్మూ కాశ్మీర్ నుంచి ఉగ్రవాదాన్ని తుడిచిపెట్టడానికి కట్టుబడి ఉందని అమిత్ షా తెలిపారు.‘మాదకద్రవ్యాల వ్యాపారం ద్వారా ఉగ్రమూకలకు నిధుల సరఫరాను ఎటువంటి పరిస్థితుల్లోను అరికట్టవలసిందే’ అని ఆయన స్పష్టం చేశారు. మంగళ, బుధవారాల్లో ఆర్మీ, పోలీస్, పారా మిలిటరీ దళాలు, ఇతర సంస్థల ఉన్నతాధికారులతో జమ్మూ కాశ్మీర్ భద్రత పరిస్థితిని హోమ్ శాఖ మంత్రి సమీక్షించారు. వరుసగా రెండు రోజుల్లో జమ్మూ కాశ్మీర్‌లో భద్రత పరిస్థితిపై హోమ్ శాఖ మంత్రి ఆవిధంగా కూలంకష చర్చలు జరపడం ఇదే ప్రథమం. ఈ సమావేశాలకు హాజరైనవారిలో జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, కేంద్ర హోమ్ శాఖ కార్యదర్శి గోవింద్ మోహన్, ఇంటలిజెన్స్ బ్యూరో (ఐబి) డైరెక్టర్ తపన్ దేకా, డిజిపి నళిన్ ప్రభాత్, ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, ఇతర సైనిక, పోలీస్, పౌర ఉన్నతాధికారులు ఉన్నారు. దక్షిణ కాశ్మీర్ కుల్గామ్ జిల్లాలో ఉగ్రవాద దాడి నేపథ్యంలో ఈ సమావేశాలు జరిగాయి. ఆ దాడిలో మాజీ సైనికుడు మంజూర్ అహ్మద్ వగే ప్రాణాలు కోల్పోగా, ఆయన భార్య, మేనకోడలు గాయపడ్డారు.

## భారత్‌కు చేరుకున్న అక్రమ వలసదారుల విమానం



అమృత్‌సర్ ఫిబ్రవరి 5 అగ్ర రాజ్యం అమెరికాలో కొత్తగా ఏర్పాటైన డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతోంది. అక్రమ వలసదారులపై మొదటి నుంచి కఠినంగా ఉంటున్న ట్రంప్ అధ్యక్షుడుగా రెండవ విడత బాధ్యతలు చేపట్టిన తరువాత నుంచి వారి గుర్తింపు, తరలింపు ప్రక్రియను వేగవంతం చేశారు. ఈ క్రమంలో కొంత మంది భారతీయులను వెనుకకు పంపిన విషయం విదితమే. సరైన ధ్రువపత్రాలు లేకుండా, చట్టవిరుద్ధంగా తమ దేశంలోకి అడుగు పెట్టిన భారత పౌరులను అమెరికా ప్రత్యేక విమానంలో స్వదేశానికి పంపింది. దానితో 104 మంది భారతీయులతో టెక్సాస్ నుంచి బయలుదేరిన అమెరికా సైనిక విమానం సి17 బుధవారం మధ్యాహ్నం 1.55 గంటలకు అమృత్‌సర్‌లోని శ్రీ గురు రామ్‌దాస్‌జీ అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగింది.వారిలో 33 మంది పంజాబ్ వారు కాగా, హర్యానా, గుజరాత్ నుంచి 33 మంది వంతున, మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్ నుంచి ముగ్గురు వంతున, చండీగఢ్ నుంచి ఇద్దరు ఉన్నారని అభిజ్ఞ వర్గాలు తెలియజేశాయి. సి17 విమానంలో 205 మంది అక్రమ వలసదారులు ప్రయాణిస్తున్నట్లు అంతకు ముందు వార్తలు తెలిపాయి. యుఎస్ ప్రభుత్వం వెనుకకు పంపిన అక్రమ భారత వలసదారుల మొదటి బృందం ఇది. ఇక రానున్న రోజుల్లో మరిన్ని విమానాలు అమెరికా నుంచి భారత్‌కు రానున్నాయని సంబంధిత అధికారులు వెల్లడించారు. ఇది ఇలా ఉండగా, యుఎస్ దేశీయాంగ విభాగం అధికారుల గణాంకాల ప్రకారం, 20407 మంది భారతీయుల వద్ద సరైన ధ్రువపత్రాలు లేనట్లు తేలింది. వారిలో 17940 మందిని వెనుకకు పంపేందుకు తుది ఉత్తర్వులు జారీ చేశారు. 2467 మంది ఇఆర్ఓ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రిమూవల్ ఆపరేషన్స్) నిర్బంధంలో ఉన్నారు.

ప్రజాబలం

06 ఫిబ్రవరి 2025 గురువారం

# గర్వించదగ్గ వాగ్గేయకారుడు

## శ్యామశాస్త్రి

సంగీత త్రిమూర్తులలో మూడవ వాడైన శ్యామశాస్త్రి (ఏప్రిల్ 26, 1763 – ఫిబ్రవరి 6, 1827) ప్రసిద్ధ కర్ణాటక సంగీత విద్వాంసులు. దాక్షిణాత్య కర్ణాటక సంగీత రత్న త్రయంలో వయసురీత్యా పెద్దవారు శ్యామశాస్త్రి (క్రీ.శ. 1763 –1827). శ్యామ శాస్త్రి కన్నా త్యాగరాజు కొద్దిగా చిన్నవారు (క్రీ.శ.1767 –1847). వీరు ఇరువురి కన్నా చిన్నవారు ముత్తుస్వామి దీక్షితులు (క్రీ. శ. 1776–1835). శ్యామశాస్త్రి తండ్రి విశ్వనాథ శాస్త్రి. ప్రస్తుత ప్రకాశం జిల్లాలోని గిద్దలూరుకు సమీపంలోగల కంభం ప్రాంతీయులు. మహమ్మదీయుల దండయాత్ర లకు బెదిరి వారి కుటుంబీకులు 17వ శతాబ్దంలో తమిళనాడుకు వలస వెళ్ళి అక్కడే స్థిరపడ్డారు. శ్యామశాస్త్రి అసలు పేరు వేంకట సుబ్రహ్మణ్యము. అయితే, చిన్న తనంలో ముద్దుపేరుగా శ్యామకృష్ణ గా పిలుస్తూ, ఆ పేరే చివరకు వ్యవ హారికంలో సార్ధకమైందని ఆయన శిష్యులు పేర్కొంటారు. పుత్రుడు కలుగునని" చెప్పినట్లే ఇతనితల్లి గర్భవతిఅయి క్రీ.శ1763లో చిత్ర భాను సంవత్సరంలో మేష రవి కృత్తికా నక్షత్రమునందు శ్రీనగరమ ను తిరువారూరిలో శ్యామశాస్త్రిలు జన్మించినట్లు పేర్కొంటారు. తండ్రి విశ్వనాథ శాస్త్రి సంస్కృత, తెలుగు భాషలలొ పండితుడు కావడంతో, శ్యామశాస్త్రి చిన్న తనంలో తండ్రి దగ్గరే సంస్కృతాంధ్ర భాషలు అభ్యసించాడు. సంగీతం లో తన మేనమామ దగ్గర స్వరపరి చయం కల్గినా, ఆ పిదప తంజా వూరులో 'సంగీత స్వామి' అనబడే ప్రముఖ తెలుగు సంగీత విద్వాంసు ని దగ్గర, తంజావూరులోని రాజాస్థానంలో సంగీత విద్వాంసు డైన శ్రీ పచ్చిమిరియము ఆది అప్పయ్య సహకారంతో సంగీత శాస్త్రాలలో మర్మములు ఎన్నో అధ్యయనం చేశాడు. శ్యామ శాస్త్రి రచించిన అనేక కీర్తనలు ఉల్లాసం కలిగించేవి, చక్కని లయ, తాళ ప్రదర్శనలకు అనుగుణంగా ఉండేవి. నాదోపాసన ద్వారా ఆత్మా నందం సాధించ వచ్చని ఆయన అభిప్రాయ పడేవారు. శ్యామశాస్త్రి తెలుగు, తమిళ, సంస్కృత భాషల లో అనేక కృతులు, కీర్తనలు రచించినా అధికభాగం తెలుగులోనే వ్రాశారు. అయితే, త్యాగరాజు తన కీర్తననలో భావ రాగలకు అధిక ప్రాధాన్యత ఇవ్వగా, శ్యామశాస్త్రి కీర్తనలలో క్లిష్టమైన 'తాళ' రచన చేసినట్లు సంగీతాభిమానులు అంటారు. శ్యామశాస్త్రి కీర్తనలలో క్లిష్టమైన రచనతోపాటు, ఆయనకు శిష్యులు అధిక సంఖ్యలో లేక పోవడం వల్ల కూడా, ఈయన కీర్తనలు అధిక ప్రాచుర్యం పొంద లేదని వారు భావిస్తారు. శ్యామశాస్త్రి రచించిన "ప్రోవవ మ్మ" , "మాంజిరాగం" అలాగే 'కల్లడ '(కలగడ ), 'చింతామణి ' రాగాలు, "హిమాద్రిసుతీ " అనే కీర్తన, ఒకే స్వరంతో సంస్కృతం,తెలుగు భాషలలొ వేరు వేరుగా రాసిన ఆయన కీర్తనలు సంగీత కళాకారు లందరికి సుపరిచతమే.. త్యాగరాజాదులచే కొనియాడ బడిన ఆయన లయ జ్ఞానము శ్లాఘనీయమైనది. ఆనంద భైరవి రాగమన్న ఆయనకు చాల యిష్ట మని చెప్తారు. ఆయన మదురైకు వెళ్లినపుడు మీనాక్షి దేవిని స్తుతిం చుచూ తొమ్మిది కృతులు ("నవరత్న మాలిక") గానం చేశాడు.శ్యామశాస్త్రి ప్రసిద్ధి చెందిన ఆనంద భైరవీ, ధన్యాసి, కల్గడ, కళ్యాణి, కాంభోజి, కాపి, చింతామణి వంటి రాగాల్లో కృతులు స్వర పరిచాడు. సంగీత పాఠాల్లో సరళీ స్వరాలు, జంట స్వరాలు, గీతాలు, స్వర జతులు, వర్ణాలు, కృతులు అనేవి ఒక పద్ధతిలో నేర్పుతారు. వీటిలో స్వరజతి రూపకర్త శ్యామశాస్త్రి. తోడి రాగంలో "రావే హిమగిరి కుమారి", భైరవి రాగంలో 'కామాక్షీ అనుదినము'వంటివి కొన్ని ప్రసిద్ధి జెందిన స్వరజతులు. ఈ స్వర జతులే కాకుండా విలోమ చాపు తాళాన్ని కూడా శ్యామశాస్త్రి బహుళ ప్రాచుర్యం లోకి తెచ్చాడు. సాధారణంగా చాపు తాళం గతి 3 ం 4 పద్ధతిలో ఉంటుంది. ఇలా కాకుండా 4 ం 3 రీతిలో తాళ గతిని మార్చి కొన్ని కీర్తనలు స్వర పరిచా డు. పూర్వి కళ్యాణి రాగంలో 'నిన్ను వినగ మరి', ఫరజ్ రాగంలో 'త్రిలోక మాత నన్ను' అనేవి ఈ విలోమ చాపు తాళంలో ప్రసిద్ది చెందిన కీర్తనలు. తంజావూరు జిల్లాలో తిరువాయూరులో ఉన్న కామాక్షి దేవాల య అర్చకత్వం చేసుకుంటూ, తన గాన కళా పాండిత్యంలో కామాక్షి అమ్మవారి సేవలో, ఆమె సన్ని ధానం లోనే 'శ్యామకృష్ణ' అనే ముద్రతో అనేక కీర్తనలు, కృతులు రచించాడయన. శ్యామశాస్త్రి ఇంటి ఇలవేల్పుగా కామాక్షిదేవిని కీర్తిస్తూ, తమ ఇంటి 'ఆడపడుచుగా' అమ్మవారిని భావిస్తూ – అపూర్వం, అనన్య సామాన్య కృతులెన్నింటినో శ్యామ శాస్త్రి రచించాడని ఆయన శిష్యులు, సంగీత కళారాధకులు పేర్కొంటారు. అందువల్లనే, శ్యామ శాస్త్రి తన కీర్తనలలో కొన్నింటిని "శ్యామకృష్ణ – సహోదరి" అని పేర్కొన్నట్లు వారు చెపుతారు. శ్యామశాస్త్రి కుమారుడు సుబ్బరాయ శాస్త్రి కూడా ప్రముఖ వాగ్గేయకారిడిగా ప్రసిద్ది చెందాడు. శ్రీ అలసూరు కృష్ణయ్య , శ్రీ తలగం బాడి పంచనాదయ్య తదితరులు శ్యామశాస్త్రి శిష్యులలో ప్రముఖులు.

# అమెరికాలో ఉద్యోగాలు చేస్తున్న విదేశీయులకు పొంచి ఉన్న మరో ముప్పు

## హెచ్1 బీ, ఎల్1 వీసాలను ఆటో రెన్యువల్ చేసుకోవడానికి ఉన్న అవకాశం రద్దు !?

న్యూ డిల్లీ ఫిబ్రవరి 5 : అమెరికాలో ఉద్యోగాలు చేస్తున్న విదేశీయులకు మరో భారీ షాక్ ఎదురయ్యే ముప్పు పొంచి ఉంది. హెచ్1 బీ, ఎల్1 వీసాలనుఆటో రెన్యువల్ చేసుకోవడానికి ఉన్న అవకాశాన్ని రద్దు చేయాలని ఇద్దరు రిపబ్లికన్ సెనెటర్లు తీర్మానం ప్రవేశ పెట్టారు.

వర్క్ వీసాలకు ఆటో రెన్యువల్ అనేది ఇమ్మిగ్రేషన్ అమలుకు అత్యంత ప్రమాదకరమైందన్నారు. హెచ్1 బీ, ఎల్1 వీసాల గడువు పొడిగింపును పెంచుతూ బైడెన్ సర్కారు నిర్ణయం తీసుకొంది. గతంలో ఇది కేవలం 180 రోజులు ఉండగా, గత సర్కారు 540 రోజులకు పెంచింది. ఈ నేపథ్యంలో ట్రంప్ కఠిన వలసల నియంత్రణ , కఠిన వీసా రూల్స్‌కు ఇది అడ్డంకిగా మారుతుందని సెనెటర్లు వాదిస్తున్నారు.

ఈ నేపథ్యంలో బైడెన్ నిర్ణయాన్ని రద్దు చేయాలని ఇద్దరు తీర్మానం కూడా ప్రవేశ పెట్టారు. గత ప్రభుత్వ నిబంధనను 13 జనవరి 2025న డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ ఫైనల్ చేసింది.ఇది వలసదారులు, శరణార్థులు, గ్రీన్ కార్డ్ దారులు, హెచ్1 బీ, ఎల్1 వీసా దారుల భార్యలపై ప్రభావం చూపింది. భారీ సంఖ్యలో వర్క్ వీసాలపై పనిచేస్తున్న భారతీయులు లబ్ధి పొందారు. సెనెటర్లు జాన్ కెన్నడీ, రీక్ స్కాట్‌లు కాంగ్రెస్ రివ్యూ యాక్ట్ కింద జనవరి 31న బైడెన్ నిర్ణయం రద్దు తీర్మానం ప్రతిపాదించారు. నాడు కెన్నడీ మాట్లాడుతూ గత సర్కారు నిర్ణయం ప్రమాదకరమైందన్నారు. వర్క్‌పర్మిట్స్‌ను ఆటోమేటిక్‌గా 540 రోజులు పొడిగించేలా బైడెన్ ప్రభుత్వ నిబంధన తీసుకురావడంతో ఇమ్మిగ్రేషన్ చట్టాల అమలును దెబ్బతీయడమే కాక, అమెరికా భద్రత కూడా ప్రమాదంలో పడుతుందని కెన్నడీ వ్యాఖ్యానించారు. సెనేటర్ స్కాట్ కూడా బైడెన్ నిర్ణయాన్ని ఖండించారు. అక్రమ వలసదారులు ఏళ్ల తరబడి అమెరికాలో ఉద్యోగాలు చేసేందుకు ఇది సహకరిస్తుందని వ్యాఖ్యానించారు. ఈ నిబంధనలు రద్దు చేయకుండా అక్రమ వలసదారులను గుర్తించడం కష్టమని అభిప్రాయపడ్డారు.

# కుల గణన పై మాట్లాడే హక్కు కేటీఆర్, హరీష్ రావు, కవిత సహా బీఆర్ఎస్ నేతలకు లేదు

### బీసీలు ఎస్సీ లు కాంగ్రెస్ కు మద్దతు ఇవ్వడం చూసి బీఆర్ఎస్ ఓర్వలేకపోతుంది
### ఆనాడు కుటుంబ సర్వే ఎందుకు బయట పెట్టలేక పోయారు
### బీఆర్ఎస్ నేతలను నిలదీసిన తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జలకాంతం




**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:ఫిబ్రవరి 5** తెలంగాణ కోసం, ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఉద్యమాలు చేసే కోదండ రామ్, మందకృష్ణ లాటి వారిని అరెస్ట్ చేయించింది బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ లో కుటుంబ సర్వే చేసాం అని చెబుతున్న కేటీఆర్ ఎందుకు బయట పెట్టలేక పోయారని తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జలకాంతం ప్రశ్నించారు. బదవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మెడియా సమావేశం లో మాట్లాడుతూ ఆనాడు అసంబ్లీ లో అట్టి విషయాన్ని ఎందుకు చెప్పలేదని కేటీఆర్ ను ప్రశ్నించారు. కుల గణన పై మాట్లాడే హక్కు కేటీఆర్, హరీష్ రావు, కవిత సహా బీఆర్ఎస్ నేతలకు అర్హత లేదు...బీసీలు ఎస్సీ లు కాంగ్రెస్ కు మద్దతు ఇవ్వడం చూసి బీఆర్ఎస్ ఓర్వలేకపోతుందని విమర్శించారు.కాంగ్రెస్ ఆ నాడు మాటిచ్చి నేడు బీసీ ల రిజర్వేషన్ అమలు, ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ముందుకు వచ్చినట్లు గజ్జలకాంతం స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కు, కాంగ్రెస్ పార్టీ కు బీసీలు అండగా ఉంటారు అని అన్నారు. తెలంగాణ ప్రజా సంఘాల నేతలు హామీమాదిగ జాతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఎప్పటికీ మరిచిపోని జేపీసీ చైర్మన్ గజ్జలకాంతం పేర్కొన్నారు.

# ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో పట్టుబడిన రూ.47 కోట్లు విలువైన ఫారిన్ గంజాయి

న్యూ డిల్లీ ఫిబ్రవరి 5 ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో మరోసారి భారీగా ఫారిన్ గంజాయి పట్టుబడింది. బుధవారం ఉదయం కస్టమ్స్ అధికారులు విమానాశ్రయంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సమయంలో బ్యాంకాక్ నుంచి వచ్చిన ఐదుగురిని తనిఖీ చేసిన అధికారులు విదేశి గంజాయిని గుర్తించారు. 5 ట్రాలీ బ్యాగుల్లో నింపి తీసుకొచ్చిన ఫారిన్ గంజాయిని కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఐదుగురు స్మగ్లర్లను అదుపులోకి తీసుకున్నారు. మార్కెట్ లో ఈ గంజాయి విలువ దాదాపు రూ.47 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. నిందితులపై కేసు నమోదు చేసిన అధికారులు విచారణ చేపట్టారు.

# ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం

## –ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జలకాంతం

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** ఎస్సీ వర్గీకరణ, బీసీ కుల గణన విషయంలో ప్రభుత్వ నిర్లయం హర్షణీయమని ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ గజ్జలకాంతం అన్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో గజ్జల కాంతం మాట్లాడారు. ఎన్నో దశాబ్దాలుగా పరిష్కారానికి నోచుకొని సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాహసోపేతంగా పరిష్కారానికి శ్రీకారం చుట్టారని అన్నారు. వర్గీకరణ వల్ల ఎంతోమంది దళిత కులాలన్నింటికీ న్యాయం జరుగుతుందని అన్నారు. జనాభా దామాషా ప్రకారం ప్రతి వర్గానికి న్యాయం జరిగినప్పుడే ప్రజాస్వామ్యం పరిడవిల్లుతుందని అన్నారు. ప్రజా సమస్యలపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్ ఎప్పుడు కోల్పోయిందని విమర్శించారు.

# ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ ను వ్యతిరేకించండి

## లేబర్ కోడ్స్ రద్దు చేయాలి.

## అఖిలపక్ష కార్మిక సంఘాలు.

విశాఖపట్నం కేంద్రంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని దీన్ని యావత్ ప్రజానీకం, కార్మికవర్గం వ్యతిరేకించాలని అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు పేర్కొన్నారు. కార్మికులకు నష్టం చేసేటటువంటి నాలుగు లేబర్ కోడ్స్ను రద్దు చేయాలని దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు ఈ రోజు విశాఖ నగరంలో జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా అఖిలపక్ష కేంద్ర కార్మిక సంఘాలైన సిఐటియు, ఏఐటియుసి, ఐఎన్టియుసి, సిఎఫ్టియుఐ, ఏపీఎఫ్టియు తదితర సంఘాల నాయకులు ఆర్కెఎస్వి కుమార్, జిఎస్జె అచ్యుతరావు,

బి.నాగభూషణం, ఎన్.కనకారావు, దేవా లు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మకానికి పెట్టిందన్నారు. నేషనల్ మానిటైజేషన్ పైపులైన్ పేరుతో ప్రభుత్వ ఆస్తులను కార్పొరేట్ కంపెనీలకు ధారాధత్తం చేస్తుందన్నారు. మొన్న పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ పూర్తిగా కార్పొరేట్ అనుకూల బడ్జెట్ అని ఈ బడ్జెట్లో కార్మికులకు రైతులకు వ్యవసాయ కార్మికులకు దళితులు గిరిజనులు మైనార్టీలకు సంబంధించిన ఏ విధమైన నిధులు కేటాయించలేదన్నారు. విద్యా, వైద్య రంగాలను పూర్తిగా విస్మరించారన్నారు. ఈ బడ్జెట్ ప్రజానీకం తీవ్రంగా వ్యతిరేకించాలని కోరారు.

మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్కోడ్లా మార్చి కార్మికులను యజమాన్యాలకు బానిసలుగా చేస్తుందన్నారు. ఈ లేబర్ కోడ్స్ అమలు జరిగితే కార్మికులు సమ్మె చేసే హక్కును సంఘం పెట్టుకొని హక్కును యాజమానితో బేరసారలాడే హక్కును కోల్పోతారన్నారు. ఈ లేబర్కోడ్స్ వల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోతారు. కావున తక్షణమే నాలుగు లేబర్ కోర్సును విరమించుకోవాలని డిమాండ్ చేసారు.

# ఢిల్లీలోఅసెంబ్లీ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకున్నరాహుల్ గాంధీ



న్యూ డిల్లీ ఫిబ్రవరి 5 దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కొనసాగుతోంది. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా.. ఢిల్లీ ప్రజలు ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాలకు తరలివస్తున్నారు. పలువురు రాజకీయ నాయకులు కూడా తమ ఓటును వినియోగించుకుంటున్నారు. కొద్దిసేపటిక్రితం కాంగ్రెస్ అగ్రనాయకుడు, ఎంపీ రాహుల్ గాంధీ ఓటు వేశారు. నిర్మాణ్ భవన్‌లోని పోలింగ్ కేంద్రంలో రాహుల్ తన ఓటు హక్కు వినియోగించుకున్నారు.ఇక, కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. శాంతినికేతన్ కేంద్రంలో కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పురీ ఓటు వేశారు.అలాగే, ఆప్ నేత మనీశ్ సిసోదియా తన సతీమణితో కలిసి ఓటు వేశారు. ఢిల్లీ బిజెని అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా.. మయూర్ విహార్‌లోని పోలింగ్ కేంద్రంలో తన సతీమణితో కలిసి ఓటు వేశారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## పేషెంట్లకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

## జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

### మాతా శిశు ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**జగిత్యాలప్రజాబలం ప్రతినిధి:** ఫి :ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. బుధవారం రోజున స్థానిక మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రి రికార్డులను, పరిసరాలను పరిశీలించారు. ఓపీ సేవలు, ఐపీ సేవలు, ల్యాబ్ రికార్డ్స్, ఐపీ, రికార్డ్స్ పరిశీలించారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు సమయపాలన పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు. సైకాలజీకి సంబంధించిన వార్డును, పిడియాట్రిక్ వార్డు, ఎమర్జెన్సీ వార్డు, గర్భిణీలకు సంబంధించి ఎటువంటి వైద్య సేవలు అందిస్తున్నారు, నార్మల్ డెలివరీకి సంబంధించి ట్రీట్ మెంట్ ఎలా ఇస్తున్నారని అని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో పేషెంట్లకు శుభ్రమైన త్రాగునీరు అందిస్తున్నారా అని తెలుసుకున్నారు. అదే విధంగా పేషెంట్లకు సరఫరా చేసే ఆహారాన్ని నాణ్యమైనది అందిస్తున్నారా లేదా అని పరిశీలించారు. పేషెంట్లకు ఇబ్బంది కలుగకుండా వైద్య సేవలు కల్పించాలని సూచించారు. రోగులకు అన్ని రకాల చికిత్సలకు అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయా అని ఫార్మసీని పరిశీలించారు. అనంతరం ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రాంగణంలో కొత్తగా నిర్మిస్తున్న 50 పడకల క్రిటికల్ కేర్ ను పరిశీలించి, నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. లిక్విడ్ మెడికల్ ఆక్సిజన్ ప్లాంట్ ప్లాట్ఫామ్ నిర్మాణం మంజూరు చేసి పనులను పరిశీలించారు. కలెక్టర్ వెంట జగిత్యాల ఆర్డీవో మధుసుధన్, డా. ఏ. సుమన్ రావు, ఇంచార్జ్ మెడికల్ సూపరింటెండెంట్, డాక్టర్ యాకుబ్ పాషా, డిప్యూటీ రేసిడేంట్ మెడికల్ ఆఫీసర్,సీసీఎస్, ఆర్ఎంవో లు, వైద్యాధికారులు, ఆస్పత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అహింసా వాది సరిహద్దు గాంధీ

మహాత్మా గాంధీజీ లాగే ఖాన్ అబ్దుల్ గఫర్ ఖాన్ అహింసా వాది. జాతిపిత గాంధీ అహింసా మార్గంలో అడుగులు వేసి బ్రిటీష్ పాలకుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించిన స్వాతంత్ర్య సమరయోధుడు. అందుకే అయన సరిహద్దు గాంధీగా పేరెన్నిక గన్నాడు. ఖాన్ అబ్దుల్ గఫర్ ఖాన్.... ఈ పేరును ఈ తరానికి చెందిన చాలా మంది విని ఉండక పోవచ్చు. కాని సరిహద్దు గాంధీ అంటే కొంత మందికి అయినా గుర్తుకు రావచ్చు. పాకిస్థాన్‌లోని పంఖ్తూన్ రాష్ట్రంలో ఒక పఠాన్‌గా జన్మించాడు. 'ఆయుధం పట్టుకొని యుద్ధం చేసే పఠాన్ కన్నా అహింసా మార్గమే ఆయుధంగా ధరించిన పఠాన్ ప్రమాద కరమైన వ్యక్తి" అని బ్రిటీష్ పాలకులతో అనిపించుకున్న గొప్ప ధీరుడు. "నేను ఎట్టి పరిస్థితుల్లో అహింసా మార్గాన్ని వీడను. పగ, ప్రతీకారం జోలికి వెళ్లను. నన్ను అణచివేసిన, హింసించిన వ్యక్తులను కూడా క్షమిస్తాను" అన్న ప్రతిజ్ఞతో 'కుదాయ్ కిద్మత్ గర్' పేరిట భారత స్వాతంత్ర్య పోరాటానికి స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసిన శాంతి కాముకుడు సరిహద్దు గాంధీ. "బాద్షా ఖాన్" గా కూడా సరిహద్దు గాంధీ పేరుగాంచాడు. స్వాతంత్ర్య సమర యోధుడు, గాంధేయవాది. భారతరత్న పురస్కారాన్ని పొందిన తొలి భారతీయేతరుడు. "ఎర్రచొక్కాల ఉద్యమం" ప్రారంభించిన ప్రముఖుడు. ఆయన అనుచరులను "ఖుదాయీ ఖిద్మత్‌గార్" (భగవత్సేవకులు) అని పిలిచేవారు. అయన పష్తో లేదా పక్తూనిస్తాన్ కు చెందిన రాజకీయ, ధార్మిక నాయకుడు. అబ్దుల్ గఫర్ ఖాన్ భారత దేశంలో బ్రిటిష్ ఆక్రమణకు వ్యతిరేకంగా పోరాడిన స్వాతంత్ర్య యోధుడు. 'బచా ఖాన్' గా ప్రసిద్ధి చెందిన అయన మహాత్మా గాంధీకి చాలా సన్నిహితుడు, మిత్రుడు, ఆయన భారత దేశంలో సరిహద్దు గాంధీగా, పాకిస్తాన్లో బచా ఖాన్ గా సుపరిచితులు. జనవరి 30, 1948 న మహాత్మా గాంధీ హత్యకు 40 సంవత్సరాల తరువాత జనవరి 20, 1988 న మరణించాడు. ఇస్లాం యొక్క గొప్ప అహింసా సైనికుడు. వేలాది అహింసా పఠాన్‌ల విధేయతను పొందిన గొప్ప జాతీయవాద నాయకుడు. అబ్దుల్ గఫర్ ఖాన్ 1890 ఫిబ్రవరి 6 న నాటి అవిభక్త భారత దేశంలోని, నేటి పాకిస్తాన్లో ఉన్న వాయువ్య సరిహద్దు నగరమైన ఉత్మాన్జైలో జన్మించాడు. 1910 లో, 20 సంవత్సరాల వయస్సులో, బెచే ఉత్మాన్జై లోని ఒక మసీదులో ఒక పాఠశాలను స్థాపించాడు. 1921 లో 'అంజుమాన్-ఇ ఇస్లా-ఇ ఆఫ్ఘనియా' (ఆఫ్ఘన్ రిఫార్మ్ సొసైటీ), అలాగే 1927 లో యువత ఉద్యమమైన 'పాక్తున్ జిర్గా' స్థాపించాడు. మే 1928 లో, బచా ఖాన్ తీర్థయాత్ర నుండి మక్కాకు తిరిగి వచ్చిన తరువాత, పాష్టో భాషలో నెలవారీ రాజకీయ పత్రిక 'పాక్తున్' (పాష్తున్) ను స్థాపించాడు. భారత స్వాతంత్ర్యం కోసం ఖాన్, ఐక్య, లౌకిక, స్వతంత్ర దేశం లక్ష్యాన్ని సాధించగల ఏకైక స్థిరమైన మార్గం... గాంధీ 'సత్యాగ్రహం' సూత్రాలను గట్టిగా అవలంబించడం ద్వారా మాత్రమే, అని నిర్ధారణకు వచ్చాడు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమం ఊపందుకుంది. ఆయన 1920 లలో 'ఖుదై ఖిద్మత్గర్' (దేవుని సేవకులు) ను స్థాపించాడు.1928 లో ఖాన్ మొట్టమొదటి సారిగా మహాత్మా గాంధీని కలుసు కున్నాడు. భారత కాంగ్రెస్ పార్టీతో సంబంధం కలిగి ఉన్నాడు. అతి త్వరలో ఆయన గాంధీకి అత్యంత సన్నిహితుడు అయ్యాడు. స్వతంత్ర, అవిభక్త, లౌకిక... హిందువులు, ముస్లింలు కలిసి శాంతితో జీవించే భారతదేశం గురించి కలలు కన్నాడు. 1931 లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి వరించినా, "నేను ఒక సాధారణ సైనికుడిని, ఖుదై ఖిద్మత్గర్... అల్లా సేవకునిగా మాత్రమే నేను సేవ చేయాలను కుంటున్నాను" అని చెప్పి సున్నితంగా తిరస్కరించాడు. అయన చాలాకాలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీలో సభ్యుడిగా మాత్రం ఉన్నాడు. భారత భూభాగంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా మహాత్మా గాంధీ పోరాడు తుండగా, అప్పటి వాయువ్య సరిహద్దు ప్రావిన్స్ అని పిలువబడే ఇప్పుడు ఆఫ్ఘనిస్తాన్లో భాగమైన ఆ దేశంలోని వాయువ్య ప్రాంతంలో లక్ష మందిని తుపాకులు వాడడానికి, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా అహింసాత్మకంగా పోరాడడానికి ప్రతిజ్ఞ చేయడానికి ఒప్పించాడు. ఆ సైన్యాన్ని అల్లాహ్ సేవకులు ఖుదై ఖిద్మత్గర్ అని పిలిచాడు. లక్ష మంది ముస్లింలు అయన "ఖుదై ఖిద్మత్గర్" లేదా "అల్లాహ్ యొక్క సేవకులు" ఉద్యమంలో చేరారు. మహాత్మా గాంధీ తత్వాన్ని అనుసరించాల్సిన అవసరాన్ని ఖాన్ వారికి వివరించి ఒప్పించాడు. బ్రిటీష్ పాలన ముగిసిన తరువాత భారత దేశాన్ని విభజించ కూడదని డిమాండ్ చేయడం ద్వారా, ఖాన్ ముస్లింలలో చాలా మందికి శత్రువుగా మారాడు. తన ప్రజల హక్కుల కోసం నిరంతరం ఆయుధాలు ఎత్తకుండా కష్టపడ్డాడు. గాంధీ మాదిరిగానే, గఫర్ ఖాన్ తన ప్రజల అభ్యున్నతి స్వాతంత్ర్య సాధన ద్వారానే సాధ్య మని నిజాయితీగా నమ్మాడు. ఖాన్ ప్రావిన్స్ లో పాఠశాలలను తెరిచాడు. మహిళలను సమాజ ప్రధాన స్రవంతిలోకి తీసుకు రావడానికి కృషి చేశాడు. తన అహింసా సైనికులను రోజుకు కనీసం రెండు గంటల సామాజిక పని చేయమని ప్రోత్సహించాడు. భారత విభజనకు తీవ్రంగా వ్యతిరేకించిన ఆయన భారత రాజకీయ నాయకులతో కలసి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నాడు. భారతదేశ రాజకీయ నాయకులతో మరీ ముఖ్యంగా గాంధీ నెహ్రూ, కాంగ్రెస్ పార్టీతో కలసి పోరాటం సలిపాడు. సరిహద్దు ప్రాంతపు ముస్లిం లీడర్లు, ఆయన ముస్లింల ద్రోహి అని 1946 లో హత్యా ప్రయత్నం చేసారు.మొదటి నుంచి దేశ విభజనను వ్యతిరేకిస్తూ వచ్చిన ఖాన్ చివరకు నిర్ణయాన్ని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకే వదిలేశాడు. ఆ సమావేశం అత్యధిక మెజారిటీతో దేశ విభజన తీర్మానాన్ని ఆమోదించింది. ఆ సమావేశంలో గఫర్ ఖాన్‌తో పాటు మహాత్మాగాంధీ, రామ్ మనోహర్ లోహియా, జయప్రకాష్ నారాయణ్‌లు పాల్గొనలేదు.'మీకు అండగా నిలబడ్డాం. మీతో పాటు పఠాన్లు దేశ స్వాతంత్ర్యం కోసం ఎన్నో త్యాగాలు చేశారు. సరిహద్దు ప్రాంత వాసులకు ద్వేషిగా మారాడు. దేశ విభజన ఆగలేదు. అబ్దుల్ గఫార్ ఖాన్ పరిస్థితి అగమ్యగోచరమయ్యింది. బాద్షా ఖాన్, అనుయాయులు, భారత పాకిస్తాన్ నాయకులు తీవ్రంగా ద్రోహం చేశారని భావించారు. కాంగ్రెస్ పార్టీని, భారత రాజకీయ నాయకులను ఉద్దేశించి బాద్షాహ్ ఖాన్ అన్న ఆఖరి మాటలు, "మీరు మమ్మల్ని తోడేళ్ళ ముందు విసిరేసారు"అల్లర్లు, హింసతో ఏమీ సాధించలేమని, శాంతి, సౌభ్రాతృత్వాలతో సంపాదించింది శాశ్వతంగా మిగిలి పోతుందని పిలుపు నిచ్చాడు. ఇటు బ్రిటీష్ ఇండియాలో, అటు పాకిస్థాన్‌లో 27 ఏళ్లపాటు జైలు జీవితాన్ని అనుభవించిన సరిహద్దు గాంధీ అఫ్గానిస్థాన్‌లోని కాబూల్ నగరానికి వెళ్లి ప్రవాస జీవితం గడిపాడు.1969లో మహాత్మాగాంధీ శతజయంతి ఉత్సవాల సందర్భంగా గఫర్ ఖాన్ భారత్‌కు వచ్చాడు. ఆయనకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఢిల్లీకి వచ్చి అంతర్జాతీయ అవగాహన కింద ఇచ్చే 'జవహర్ లాల్ నెహ్రూ అవార్డు' అందుకున్నాడు.

# దురాచారాన్ని అంతం చేద్దాం !

నేటి ఆధునిక డిజిటల్ ప్రపంచంలో కూడా అనేక మూఢనమ్మకాలు, దురాచారాలు సమాజంలో కొనసాగుతూనే ఉన్నాయి. మాయలు, మంత్రాలు, తాయత్తులు నేటికీ మనలో భాగమై ఉన్నాయి. అదే విధంగా ప్రపంచంలోని కొన్ని దేశాల్లో నేటికీ బాలికలు, స్త్రీల జననేంద్రియాలను వైద్య విధానాలకు విరుద్ధంగా, బలవంతంగా, అనారోగ్యకర పద్ధతుల్లో పాక్షికంగా లేదా పూర్తిగా తొలగించడం లేదా గాయపరచడం అనే దురాచారం అమరులు కావడం సోచనీయంగా ఉన్నది. దీనినే శాస్త్రీయ భాషలో "బాలికల, స్త్రీల జననేంద్రియ వికృతీకరణ లేదా ఫీమేల్ జెనిటల్ మ్యుటిలేషన్" అని పిలుస్తాం. ఇది ఒకలాంటి స్త్రీల జననేంద్రియాలకు చేసే సున్తీగా భావించాలి. ఇలాంటి ప్రమాదకర, అనారోగ్యకర, నిష్ప్రయోజన, నష్టదాయక అనాచారాన్ని కట్టడి చేయడానికి 2012లో ఐరాస జనరల్ అసెంబ్లీ తీర్మానం ప్రకారం ప్రతి ఏట 06 ఫిబ్రవరిన ప్రపంచ దేశాలు "అంతర్జాతీయ బాలికల, స్త్రీల జననేంద్రియ వికృతీకరణ వ్యతిరేక దినం (ఇంటర్నేషనల్ జే ఆఫ్ జీరో టాసరెన్స్ ఫర్ ఫీమేల్ జెనిటల్ మ్యుటిలేషన్)" పాటించుట ఆనవాయితీగా మారింది. అంతర్జాతీయ బాలికల, స్త్రీల జననేంద్రియ వికృతీకరణ వ్యతిరేక దినం – 2025 ఇతివృత్తంగా "చర్యల వేగాన్ని పెంచుదాం : బాలికల, స్త్రీల జననేంద్రియ వికృతీకరణ దురాచార అంతానికి బలమైన సమైక్య ఉద్యమాలు" అనే అంశాన్ని తీసుకున్నారు. ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు చేకూర్చకుండా కేవలం హానిని మాత్రమే కలిగిస్తున్న 'బాలికల, స్త్రీల జననేంద్రియ వికృతీకరణ' దురాచారం వల్ల తీవ్రమైన శారీరక నొప్పులు, రక్తస్రావం, శరీర కణజాలాల విధ్వంసం, ఇతర అవయవాల విధులకు నష్టం, ఇన్‌ఫెక్షన్లు పెరగడం, దీర్ఘకాల అనారోగ్యం, సంతానలేమి, శిశు జనన సమస్యలు, మానసిక ఒత్తిడి పెరగడం, శస్త్రచికిత్సలు పెరగడం, మూత్రం చూసినపుడు తీవ్రమైన మంట కలగడం లాంటి అనర్థాలు జరుగుతాయని తెలిస్తే ఆశ్చర్యకరంగా, అనాగరికంగా తోస్తున్నది. బాలికల, స్త్రీల జననేంద్రియ వికృతీకరణ దురాచార పద్ధతిలో బాలికల లేదా స్త్రీల క్లిటారిస్‌ను పాక్షికంగా లేదా పూర్తిగా తొలగించడం, లాబియా మైనరా లేదా మేజరాలను తొలగించడం లేదా గాయపరచడం, వజీనల్ ద్వారాన్ని తగ్గించడాన్ని అశాస్త్రీయంగా, అనారోగ్యకరంగా, ఆక్షేపణీయంగా చేయడం కొనసాగుతున్నది.

ఇలాంటి హానికరమైన విధానంలో ప్రిక్కింగ్, పీర్సింగ్, ఇన్‌సైజింగ్, స్క్రాపింగ్, లేదా కాలరైజింగ్ పద్ధతులను వాడుతూ జననేంద్రియాలను గాయపరచడం, పాక్షికంగా లేదా పూర్తిగా తొలగించడం జరుగుతున్నది. బలవంతంగా అమలు చేస్తున్న హానికారక బాలికల, స్త్రీల జననేంద్రియ వికృతీకరణ దురాచారంతో ప్రతి ఏట 4.4 మిలియన్ల బాలికలు లేదా స్త్రీలు (రోజుకు 12,000 మంది) బాధపడుతూ ఉన్నారు. ఇప్పటికే 200 మిలియన్ల కన్న అధికంగా బాలికలు, మహిళలు బాలికల, స్త్రీల జననేంద్రియ వికృతీకరణ దురాచార బారిన పడ్డారని అధ్యయనాలు తెలుపుతున్నాయి. దాదాపు 30 ఆఫ్రికన్ దేశాలు (ఏడాదికి 3 మిలియన్లు), మిడిల్ ఈస్ట్ దేశాలతో పాటు దాదాపు విశ్వవ్యాప్తంగా ఈ దురాచారం కొనసాగుతున్నది. గత దశాబ్ద కాలంగా బాలికల, స్త్రీల జననేంద్రియ వికృతీకరణ దురాచారం క్రమంగా తగ్గుతున్నట్లు కూడా గమనించడం కొంత ఊరటను ఇస్తున్నది. దీని వల్ల బాలికల/మహిళల మానవ హక్కుల ఉల్లంఘన, అసమానతలు పెరగడం, విద్యకు దూరం కావడం, ఆర్థిక నష్టాలు, అనారోగ్యాలు కలుగుతున్నాయి. ఈ సామాజిక, లింగ ఆధార దురాచారాన్ని కట్టడి చేయడానికి అందరం సమైక్యమై, గళాలను విప్పుతూ, చర్యల వైపు అడుగులు వేస్తూ, సంపూర్ణ అవగాహన కల్పించడమే ఉత్తమ మార్గమని తెలుసుకోవాలి. ఆడ శిశువు నుంచి 15 ఏండ్ల బాలికలకు, కొన్ని సందర్భాల్లో మహిళలు కూడా జననేంద్రియ వికృతీకరణ ఆచారం వలయంలో చిక్కుతూ తీవ్రమైన బాధలను నిశ్శబ్దంగా అనుభవిస్తున్నారు.

పెళ్లి కాని యువతులు, బాలికలు, మహిళలు జననేంద్రియ వికృతీకరణ దురాచారం విష వలలో చిక్కి తల్లడిల్లుతున్నారు. సామాజిక, సంస్కృతి, మత విశ్వాసాల చెరలో చిక్కిన బాలికలు, మహిళలు ఈ దురాచారం బారిన పడుతున్నారు. కొన్ని మతాల్లో పెళ్లికి ముందు వధువు జననేంద్రియ వికృతీకరణ తప్పనిసరి అని తెలిస్తే బాధ కలుగుతుంది. యువతులు లేదా మహిళల్లో లైంగిక కోరికలను నియంత్రణలో ఉంచడానికి కూడా ఈ దురాచారం కొనసాగుతున్నట్లు పేర్కొనబడింది. బాలికల, స్త్రీల జననేంద్రియ వికృతీకరణ దురాచారాన్ని ఏ మత గ్రంథాలు ప్రస్తావించనప్పటికీ దానిని ఆధునిక యుగంలో కూడా కొనసాగించడం విచారకరం. మౌళిక మానవ హక్కుల హననం జరుగుతున్న వేళ కూడా బాలికల, స్త్రీల జననేంద్రియ వికృతీకరణ దురాచారంతో వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడం, అతివను చులకనగా చూడడం, హింసించడం కొనసాగుతున్నది. ఈ దురాచారానికి చరమ గీతం పాడడానికి ప్రభుత్వాలు, పౌర సమాజం, స్వచ్ఛంధ సంస్థలు కలిసి అవగాహన కలిగించడానికి చొరవ చూపుతూ బాలికల, స్త్రీల జననేంద్రియ వికృతీకరణ దురాచార అంతానికి ప్రతినబూనాలి.

# వాణిజ్య పోరుకు తెర తీసిన ట్రంప్

డోనాల్డ్ ట్రంప్ ఎన్నికల ముందు నుంచీ ప్రకటించినట్లుగానే ప్రపంచ వాణిజ్య పోరుకు తెర తీశాడు. తన పన్నులను వ్యతిరేకించే విదేశమైనా లేక అమెరికాలో ఉన్న కంపెనీ అయినా సరే వారంతా చైనా అదుపులో ఉన్నట్లే అన్నాడు. ఇది రాసిన సమయంలో చెప్పిన మాటలకు, పాఠకులకు చేరే సమయానికి మార్పులు, విస్తరణ జరిగే రీతిలో ట్రంప్ వేగం కనిపిస్తోంది. కెనడా, మెక్సికోల మీద విధించిన పన్నుల అమలు కొంత కాలం వాయిదా వేస్తామనంటతో పాటు 'ఐరోపా మీద త్వరలో విధిస్తా, వారు అమెరికా పట్ల భయంకరంగా వ్యవహరించారు, లాభాలకు ఒక అవకాశంగా తీసుకున్నారు, చైనా మీద ప్రకటించిన మొత్తాన్ని పెంచుతా' అన్నాడు. స్వంత జనాలు, కంపెనీలతో పాటు ప్రపంచ వృద్ధికి నష్టం. అమెరికా పలుకుబడికీ దెబ్బ అన్న అనేక మంది ఆర్థికవేత్తల హెచ్చరికలను ఖాతరు చేయటం లేదు. కెనడా, మెక్సికోలపై 25 శాతం, చైనా వస్తు దిగుమతుల మీద పది శాతం పన్ను విధిస్తూ ఫిబ్రవరి ఒకటవ తేదీన ఉత్తర్వులు జారీ చేశాడు. ఇప్పటి వరకు వెల్లడైన వైఖరులను చూస్తే అదిరించి బెదిరించి దారికి తెచ్చుకోవాలన్న ఎత్తుగడ కనిపిస్తోంది. పన్నులను వ్యతిరేకిస్తున్న వారు ఎవరైనా కుహనా వార్తల వాల్‌స్ట్రీట్ జర్నల్, స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టే (హెడ్జ్ ఫండ్స్) వారు లేదా సంస్థలు చైనా అదుపుల్లో ఉన్నట్లే అన్నాడు. తన నిర్ణయాలకు అద్భుత స్పందన వస్తున్నదని చెప్పుకున్నాడు. ఇతర దేశాలకు రాయితీల రూపంలో అమెరికా లక్షల కోట్ల డాలర్లు నష్టపోతున్నదన్నాడు. జనాలకు ఆర్థికంగా కొంత నొప్పి కలగవచ్చుగానీ అమెరికా ప్రయోజనాలకు ఆ మాత్రం భరించక తప్పదన్నాడు. దక్షిణాఫ్రికా భూములను గుంజుకుంటున్నదని, కొన్ని సామాజిక తరగతుల పట్ల చెడుగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ, ఆ దేశానికి రానున్న రోజుల్లో నిధులు నిలిపివేస్తామని, గతంలో ఇచ్చిన వాటి మీద దర్యాప్తు చేస్తామని చెప్పాడు.

ఖండనలతో పాటు యావత్ ప్రపంచం అప్రమత్తమై ఎలా ఎదుర్కోవాలా అన్న శోధనలో పడింది. అక్రమంగా దిగుమతి అవుతున్న ఫెంటానిల్ నిరోధానికి జాతీయ అత్యవసర పరిస్థితిని ట్రంప్ ప్రకటించాడు. కృత్రిమ సింథటిక్, నల్లమందుతో తయారు చేసే నొప్పి నివారణ, మత్తు మందును ఫెంటానిల్ అని పిలుస్తున్నారు. దీన్ని ఔషధంగా వినియోగించటానికి అనుమతి ఉంది. మాదక ద్రవ్యంగా కూడా వినియోగిస్తున్నారు. అక్రమంగా దిగుమతి అవుతున్న ఫెంటానిల్ అమెరికాలో లక్షల మంది ప్రాణాలు తీసిందని అధ్యక్ష భవన మీడియా కార్యదర్శి కారోలిన్ లీవిట్ ఆరోపించారు. డోనాల్డ్ ట్రంప్ అంటే అమెరికా, అమెరికా అంటే ట్రంప్ అన్నట్లుగా పరిస్థితి తయారు కావటంతో కొంత మంది ఇప్పుడు 'ట్రంపెరికా' అని పిలుస్తున్నారు. తాము చర్చలను తప్ప ఘర్షణను కోరుకోలేదని, కానీ ప్రతికూల చర్యలకు పూనుకోక తప్పటంలేదని మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షియిన్‌బామ్ ఎక్స్ ద్వారా ప్రకటించారు. మెక్సికో ప్రయోజనాల రక్షణకు అవసరమైన చర్యలన్నింటినీ తీసుకోవాలని తమ ఆర్థిక మంత్రిని కోరినట్లు తెలిపారు. మాదక ద్రవ్యాల ముఠాలతో మెక్సికో ప్రభుత్వం కుమ్మక్కు అయినందునే తాము పన్నులు విధించాల్సి వస్తోందంటూ అధ్యక్ష భవనం చెప్పిన సాకును ఆమె ఖండించారు. అమెరికా నుంచి దిగుమతి అయ్యే ఏఏ వస్తువులను లక్ష్యంగా చేసుకోవాలో ఇంకా వెల్లడించలేదు. స్వతంత్ర మెక్సికో చరిత్రలో జరిగిన అతి పెద్ద దాడులలో ఇదొకటని, అమెరికా-కెనడా-మెక్సికో కుదుర్చుకున్న ఒప్పందానికి ఇది విరుద్ధమని పాలక పార్టీ నేత రికార్డో, ఆర్థిక మంత్రి ఎబ్రార్డ్ ప్రకటించాడు. తాము నష్టపడతామని, వారికీ అదే జరుగుతుందన్నారు. ప్రస్తుతం అమెరికాకు ఎగుమతుల్లో చైనాతో మెక్సికో పోటీ పడుతోంది. మూడో వంతు మెక్సికో జీడిపి అమెరికాకు ఎగుమతులపై ఆధారపడి ఉంది. ఎగుమతి, దిగుమతుల్లో మెక్సికో వాణిజ్య మిగుల్లో ఉంది. అమెరికా నుంచి దిగుమతి చేసుకొనే పంది మాంసం, జున్ను, వ్యవసాయ ఉత్పత్తులు, ఉక్కు, అల్యూమినియం వస్తువుల మీద ఐదు నుంచి 20 శాతం వరకు పన్నులు విధించాలని ఆలోచిస్తున్నది. బీరు, వైన్, పండ్లు, పండ్ల రసాలతో సహా అమెరికా నుంచి వచ్చే వస్తువులపై 25 శాతం పన్ను విధించనున్నట్లు కెనడా ప్రధాని జస్టిన్ ట్రుడేవ్ ప్రకటించాడు. తొమ్మిది వేల కిలోమీటర్ల దూరం ఉన్న సరిహద్దులో ఇరు దేశాల వాణిజ్య లావాదేవీలు రోజుకు రెండున్నర బిలియన్ల డాలర్ల మేర జరుగుతున్నాయి. పన్నుల విధింపు తమ మీద ఆర్థిక యుద్ధం ప్రకటించటం, రెండు దేశాల మధ్య ఉన్న చారిత్రక బంధాన్ని ఉల్లంఘించటమే అంటూ దీన్ని తాము, కెనడియన్లతో కలసి ప్రతిఘటిస్తామని బ్రిటీష్ కొలంబియా ప్రధాని డేవిడ్ ఇబై ప్రకటించాడు. డాలర్‌కు డాలర్ అన్న పద్ధతిలో దెబ్బ తీస్తామని కెనడాలోని ఓంటారియో రాష్ట్ర నేతలు చెప్పారు. తమ మీద అడ్డగోలుగా పన్ను విధిస్తే గట్టిగా ప్రతిస్పందిస్తామని ఐరోపా యూనియన్ ప్రతినిధి వ్యాఖ్యానించాడు.

ట్రంప్ చర్యను ఖండిస్తూ చర్చలకు ద్వారాలను తెరిచే ఉంచామని చైనా వాణిజ్య, ఆర్థిక మంత్రిత్వ శాఖలు ప్రకటించాయి. ప్రపంచ వాణిజ్య సంస్థలో పన్నుల విధింపును సవాలు చేస్తామని ప్రకటించాయి. ఫెంటానిల్ అమెరికా సమస్య. దాని మీద ఏ చర్య తీసుకున్నా తాము మద్దతు ఇస్తామని చైనా స్పష్టం చేసింది. తాము ఇప్పటికే అమెరికాకు సహకరిస్తున్నామని, గణనీయమైన ఫలితాలు కూడా వచ్చాయన్నారు. ట్రంప్ పన్నులు చైనా ఆర్థిక వ్యవస్థకు పెద్ద దెబ్బ కాదని వాణిజ్య రంగ నిపుణులు చెబుతున్నారు. ప్రపంచ ఆర్థిక రంగం మీద అమెరికా పన్నులు ఎలాంటి ప్రభావితం కలిగిస్తాయో అన్న ఆందోళన చెందుతున్నట్లు జపాన్ ఆర్థిక మంత్రి కాటో చెప్పాడు. తమ మీద ప్రభావం ఎలా ఉంటుందో చూసి తగిన చర్యలు తీసుకుంటామన్నాడు. మెక్సికోలో ఉత్పత్తి కేంద్రాలున్న దక్షిణ కొరియా కంపెనీల మీద ఎలాంటి ప్రభావం పడుతుందో సన్నిహితంగా గమనించాలని ఆ దేశ తాత్కాలిక అధ్యక్షుడు చోరు శాంగ్ మోక్ ప్రభుత్వ సంస్థలను ఆదేశించాడు. కొన్ని కంపెనీలు అమెరికాలో ఉత్పత్తి జరపాలని ఆలోచిస్తున్నాయి. పిజా, కార్ల ధరలు పెరుగుతాయి సిద్ధంగా ఉండండి అంటూ అమెరికా సెనెట్‌లో ప్రతిపక్ష డెమొక్రటిక్ పార్టీ సెనెటర్ చార్లెస్ షుమర్ హెచ్చరించాడు. కార్ల విడి భాగాల దిగుమతులపై పన్ను విధించి ధరలు పెరిగేందుకు దోహదం చేయవద్దని అమెరికన్ ఆటోమోటివ్ పాలసీ మండలి అధ్యక్షుడు మాట్ బ్లంట్ కోరాడు. పరిణామాలు, పర్యవసానాలను ఎదుర్కొనేందుకు భారత్‌తో సహా వర్ధమాన దేశాలన్నీ సిద్ధం కావాలని కోటక్ మహీంద్ర బ్యాంక్ స్థాపకుడు ఉదరు కోటక్ కోరారు. తమకు నష్టం చేసే దేశాలన్నింటి మీద పన్నులు వేస్తానని ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అమెరికా వస్తువులను అన్యాయంగా భారత్ అడ్డుకుంటున్నదని ఆరోపించాడు. ట్రంప్ పన్నులతో జరిగేదేమిటి అన్న చర్చ ఎన్నికలకు ముందే ప్రారంభమైంది. బస్తీ మే సవాల్ అంటూ అన్ని దేశాల మీద తొడగొట్టిన కారణంగా మిగతా దేశాలన్నింటికీ కలిపి ఎంత నష్టం జరుగుతుందో ఒక్క అమెరికాకు అంత ఉంటుంది. ఏ ఏ వస్తువుల మీద పన్నులు విధిస్తారు, చేసిన ప్రకటనలు, ఇచ్చిన ఆదేశాలకు ట్రంప్ కట్టుబడి ఉంటాడా అన్నది కూడా చూడాల్సి ఉంది. బెదిరించటం వెనక్కు తగ్గటం అతని చరిత్ర. తొలిసారి అధికారానికి వచ్చినపుడు అక్రమ వలసలను నివారించటంలో విఫలమైనందున మెక్సికో వస్తువులపై ఐదు నుంచి 25 శాతం పన్నులు విధిస్తానని ప్రకటించాడు. తరువాత వెనక్కు తగ్గాడు. నిఘంటువులో దేవుడు, ప్రేమ, మతం తరువాత అందమైన పదం పన్నులు అని ట్రంప్ వర్ణించాడు. అమెరికా చరిత్రలో 1890 దశకంలో 25వ అధ్యక్షుడు విలియమ్ మెకిన్లీ ఎడా పెడా పన్నులు విధించిన నేతగా నమోదయ్యాడు. ఇప్పుడు ట్రంప్ అదే బాటలో నడుస్తున్నట్లు వర్ణిస్తున్నారు. ఇప్పటికే పెద్ద ఎత్తున లోటు బడ్జెట్‌తో ఉండగా పన్నులు తగ్గించాలని ట్రంప్ తలపెట్టాడు. తద్వారా వచ్చిన నష్టాన్ని విదేశీ దిగుమతులపై పన్ను విధింపుతో పూడ్చాలని చూస్తున్నాడు. అయితే దానికి దేశ కార్మిక వర్గాన్ని ఫణంగా పెట్టాలని చూస్తున్నాడు. దిగుమతి పన్నులు వేల కోట్ల డాలర్లు బహుశా లక్షల కోట్లు కూడా తమ ఖజానాలోకి వచ్చిపడవచ్చని ప్రపంచ ఆర్థిక వేదిక సమావేశాల్లో ట్రంప్ చెప్పాడు. అమెరికా విధించే పన్నులు ఎలా ఉండబోతున్నాయి? సామాన్యుల మీద ఎంత భారం పడుతుందన్నది ఇప్పుడు పెద్ద చర్చగా ఉంది. టాక్స్ ఫౌండేషన్ సంస్థ చెబుతున్నదానిని బట్టి కెనడా, మెక్సికోల మీద పన్ను కారణంగా అమెరికా జిడిపి 0.8 శాతం దిగజారుతుంది. 1.3 ఎగుమతులు, 2.8 శాతాల చొప్పున దిగుమతులు తగ్గుతాయి. లక్షా 84 వేల ఉద్యోగాలు పోతాయి. ఎంత భారం పడుతుందనే లెక్కలు అన్నీ ఒకే విధంగా లేవు. పన్ను మొత్తం 272 బిలియన్ డాలర్లు ఉంటే కుటుంబానికి ఏటా 2,600 డాలర్లు అదనపు భారం అని కార్పే క్రాస్ బోర్డర్ సొల్యూషన్స్ పేర్కొన్నది. కెనడా, మెక్సికో దిగుమతుల మీద 25 శాతం చొప్పున అమలు చేస్తే 232.5 బి.డాలర్లు, చైనా వస్తువులపై 43.2 మొత్తం 275.7 బి.డాలర్లని దీని ప్రకారం 33 కోట్ల జనాభాలో తలకు 835 డాలర్ల చొప్పున నలుగురున్న ప్రతి కుటుంబం మీద 3,342 డాలర్లని మరో లెక్క. చైనా వస్తువులపై 60 శాతం, మిగతా వాటిపై 20 శాతం విధిస్తే ఏటా కుటుంబం మీద 2,600 డాలర్ల భారమని పీటర్సన్ ఇన్‌స్టిట్యూట్, మొత్తం మీద పది శాతం విధిస్తే 2,045 డాలర్లని టాక్స్ ఫౌండేషన్, 7,600 డాలర్లు ఉంటుందని నేషనల్ రిటెయిల్ ఫెడరేషన్ అంచనా. ఈ పన్నులతో కంపెనీలు, వినియోగదారుల నుంచి ప్రతిఘటన ఎదురు కావచ్చని కూడా చెబుతున్నారు. తొలిసారి అధికారానికి వచ్చినపుడు ట్రంప్ విధించిన పన్నులకు ప్రతిగా ఐరోపా యూనియన్, చైనా చర్యలు తీసుకున్నాయి. వ్యవసాయ రంగంలో ట్రంప్ మద్దతుదార్లు, ఇతరులూ నష్టపోయారు. జూరిచ్ విశ్వవిద్యాలయం, మసాచుసెట్స్, హార్వర్డ్, ప్రపంచ బ్యాంకు చేసిన అధ్యయనాల ప్రకారం ట్రంప్ విధించిన పన్నులు అమెరికాలో ఉపాధిని పునరుద్ధరించలేదని అలాగని ఉపాధిని తగ్గించలేదని కూడా తేలింది. అందువలన ఇప్పుడు ట్రంప్ చెబుతున్న మాటలు, చేతల ప్రభావం, పరిణామాలు, పర్యవసానాలు వెంటనే వెల్లడయ్యే అవకాశాలు లేవు. భారత్‌తో సహా వివిధ దేశాలలో స్టాక్ మార్కెట్లు, కరెన్సీ విలువల్లో ఒడుదుడుకులు మాత్రం కనిపిస్తున్నాయి.

# బడ్జెట్ కోసం కసరత్తు...

విజయవాడ, ఫిబ్రవరి 4, ఏపీలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నిర్వహణకు ప్రభుత్వం సిద్ధపడింది. అయితే సమావేశాలపై ఒక నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం.. బడ్జెట్ ఎప్పుడు ప్రవేశ పెడతారో నిర్ణయం తీసుకోనుంది. ఈనెల 6న జరిగే మంత్రివర్గ సమావేశంలో బడ్జెట్ ఎప్పుడు ప్రవేశ పెట్టాలా అన్నదానిపై డిసైడ్ కానుంది. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రవేశపెడుతున్న పూర్తి స్థాయి బడ్జెట్ కావడంతో భారీ అంచనాలు ఉన్నాయి. అందుకు అనుగుణంగానే బడ్జెట్ రూపొందించడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈనెల 24 నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించుకుంది. కానీ బడ్జెట్ మాత్రం ఎప్పుడు ప్రవేశ పెట్టాలా అన్న దానిపై ఈనెల 6న జరిగే క్యాబినెట్ భేటీలో నిర్ణయం తీసుకుంటారు. ఇప్పటికే ప్రభుత్వం వివిధ శాఖల నుంచి ప్రతిపాదనలు తీసుకుంటోంది.ప్రధానంగా సంక్షేమ పథకాలపై పూర్తిస్థాయి కసరత్తు చేస్తోంది. వీటికి సంబంధించి బడ్జెట్లో కేటాయింపులు చేయనుంది. అయితే ఈ సంక్షేమ పథకాలకు సంబంధించి వివిధ శాఖల నుంచి కీలక ప్రతిపాదనలు కూడా వచ్చాయి. వాటిపై క్యాబినెట్లో చర్చించనున్నారు. అదే సమయంలో కీలక బిల్లులను సైతం సిద్ధం చేస్తున్నారు. ఈసారి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మూడు వారాలకు పైగా నిర్వహించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో నాలుగైదు రోజులపాటు మాత్రమే బడ్జెట్ సమావేశాలు కొనసాగాయి. గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఇలానే కొనసాగింది. అప్పట్లో విపక్షాలుగా ఉన్న తెలుగుదేశం, జనసేన దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసేవి. ఎక్కువ రోజులు అసెంబ్లీ సెషన్స్ నిర్వహించాలని కోరేవి. అందుకే ఇప్పుడు అధికారంలోకి రావడంతో వీలైనంతవరకు ఎక్కువ రోజులు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని కూటమి ప్రభుత్వం భావిస్తోందిఈసారి బడ్జెట్ పై భారీ అంచనాలు ఉన్నాయి. వార్షిక బడ్జెట్ కావడంతో పూర్తిస్థాయి కేటాయింపులు ఉంటాయని భావిస్తున్నారు. ముఖ్యంగా సంక్షేమ పథకాలకు భారీగా కేటాయింపులు పెంచే ఛాన్స్ కనిపిస్తోంది. కూటమి అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు అవుతోంది. సూపర్ సిక్స్ పథకాల్లో పింఛన్లు, ఉచిత గ్యాస్ సిలిండర్ తప్ప ఇంకా ఏమీ అమలు చేయలేదు. అన్నదాత సుఖీభవ అమలుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఉగాది నుంచి ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం పథకం ప్రారంభం కానుంది. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి తల్లికి వందనం ప్రారంభించేందుకు కూడా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. బడ్జెట్లో కేటాయింపులు చేయడం ద్వారా ఈ పథకాలపై ఒక స్పష్టత ఇవ్వనుంది కూటమి ప్రభుత్వం. బడ్జెట్ కేటాయింపులు బట్టి సంక్షేమ పథకాల అమలుపై ఒక స్పష్టత రానుందిబడ్జెట్ రూపొందించే పనిలో బిజీగా ఉన్నారు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్. అన్ని శాఖల నుంచి ప్రతిపాదనలు కోరారు. అదే సమయంలో పెండింగ్ బిల్లులు, ఇతరత్రా కేటాయింపులపై కూడా కసరత్తు చేస్తున్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిస్థాయి వార్షిక బడ్జెట్ కావడంతో.. భారీ అంచనాలు ఉన్నాయి. అందుకే వాటిని అందుకునేందుకు వీలుగా.. బడ్జెట్ రూపకల్పన చేస్తున్నట్లు తెలుస్తోంది.

# కొత్తగా 7500 ఆదర్శ పాఠశాలలు

విజయవాడ, ఫిబ్రవరి 5, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యా వ్యవస్థలో కీలక సంస్కరణలు చేపట్టేందుకు సిద్ధమైంది. వచ్చే విద్యా సంవత్సరం(2025-26) నుంచి 7500 ఆదర్శ ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ చర్యలు చేపట్టింది. ఇందుకోసం గత వైసీపీ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.117ను రద్దు చేయాలని ప్రభుత్వం యోచిస్తుంది.త్వరలో కొత్త విద్యా విధానంపై ఉత్తర్వులు జారీ చేయనున్నారు. కొత్త విధానంలో 1 నుంచి 5 తరగతులు ఉండే పాఠశాలల్లో క్లాస్ కు ఒక ఉపాధ్యాయుడిని కేటాయించనున్నారు. 60 మంది విద్యార్థులు ఉండాలనే నిబంధనను సడలించి, 50 మంది విద్యార్థులు ఉన్నా ఆదర్శ పాఠశాలలుగా గుర్తించాలని ప్రభుత్వం యోచిస్తుంది.వైసీపీ ప్రభుత్వంలో ప్రాథమిక పాఠశాలల నుంచి 3, 4, 5 తరగతులను ప్రాథమికోన్నత, హైస్కూళ్లకు మార్చారు. ఈ తరగతులను తిరిగి వెనక్కి తీసుకొచ్చి ప్రాథమిక బడుల్లో విలీనం చేయాలని ప్రభుత్వం భావిస్తుంది. పాఠశాలల దూరం ఎక్కువగా ఉంటే బేసిక్ ప్రైమరీ స్కూళ్లను కొనసాగించనున్నారు. ఇక్కడ 1 నుంచి 5 తరగతులు నిర్వహిస్తారు.

విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయులను కేటాయిస్తారు. జీవో 117ని రద్దు చేసిన తర్వాత తీసుకురాబోయే సంస్కరణలపై ప్రాథమికంగా క్షేత్రస్థాయిలో ప్రతిపాదనలను సిద్ధం చేశారు. పురపాలికల్లో వార్డును యూనిట్‌గా తీసుకుని ఆదర్శ పాఠశాలలను ఏర్పాటు చేస్తారు.ప్రైవేట్ స్కూళ్ల మోజులో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుంది. దీంతో పాటు గత ప్రభుత్వం హయాంలో 3, 4, 5 తరగతులను హైస్కూళ్లకు తరలించడంతో సింగిల్ టీచర్ స్కూళ్ల సంఖ్య పెరిగింది. రాష్ట్రంలో 12,500 పైగా సింగిల్ టీచర్ స్కూళ్లు ఉన్నాయి.1, 2 క్లాసులు, 1-5 తరగతులను ఒక్క టీచర్ మాత్రమే నిర్వహిస్తున్నారు. కొత్త విధానంలో ఎల్‌కేజీ, యూకేజీ వంటి ప్రీ స్కూల్ విద్యను అందించే అంగన్వాడీలను శాటిలైట్ ఫౌండేషన్ పాఠశాలలుగా మార్చనున్నారు. ప్రీస్కూల్‌తో పాటు 1, 2 తరగతులు బోధించే స్కూళ్లను ఫౌండేషన్ పాఠశాలలుగా మార్చనున్నారు.ప్రీస్కూల్, 1 నుంచి 5 తరగతి వరకు బోధన చేసే పాఠశాలలను బేసిక్ ప్రాథమిక పాఠశాలలు పరిగణిస్తారు. 6 నుంచి 10వ తరగతి వరకు ఉన్న పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా కొనసాగిస్తారు. ప్రీ స్కూల్, 1 నుంచి 5 ఐదో తరగతి వరకు బోధన చేసేలా గ్రామ పంచాయతీ, వార్డు, డివిజన్ లో ఆదర్శ ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేయనున్నారు.కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీల చట్టం రూపొందిస్తుంది. ఇప్పటికే ముసాయిదా చట్టాన్ని విద్యాశాఖ తయారు చేసింది. దీనిని బడ్జెట్ సమావేశాల్లో ప్రవేశపెట్టి ఆమోదించనున్నారు. త్వరలోనే ముసాయిదాను పబ్లిక్ డోమైన్ లో పెట్టి సలహాలు, సూచనలు స్వీకరించనున్నారు.ఫిబ్రవరి 10లోపు ప్రాథమిక సీనియారిటీ జాబితా విడుదల చేయనున్నారు. బదిలీల చట్టం డ్రాఫ్ట్ లో... రెండేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న వారు బదిలీలకు అర్హులు. ఎనిమిదేళ్ల సర్వీసు పూర్తయితే తప్పనిసరిగా బదిలీ అవ్వాలి. సీనియారిటీని లెక్కింపులో అకడమిక్ సంవత్సరాలను ప్రామాణికంగా తీసుకోనే అవకాశం వంటి కీలక అంశాలు ఉన్నాయి.కొత్తగా 7500 ఆదర్శ పాఠశాలలు

విజయవాడ, ఫిబ్రవరి 5, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యా వ్యవస్థలో కీలక సంస్కరణలు చేపట్టేందుకు సిద్ధమైంది. వచ్చే విద్యా సంవత్సరం(2025-26) నుంచి 7500 ఆదర్శ ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ చర్యలు చేపట్టింది. ఇందుకోసం గత వైసీపీ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.117ను రద్దు చేయాలని ప్రభుత్వం యోచిస్తుంది.త్వరలో కొత్త విద్యా విధానంపై ఉత్తర్వులు జారీ చేయనున్నారు. కొత్త విధానంలో 1 నుంచి 5 తరగతులు ఉండే పాఠశాలల్లో క్లాస్ కు ఒక ఉపాధ్యాయుడిని కేటాయించనున్నారు. 60 మంది విద్యార్థులు ఉండాలనే నిబంధనను సడలించి, 50 మంది విద్యార్థులు ఉన్నా ఆదర్శ పాఠశాలలుగా గుర్తించాలని ప్రభుత్వం యోచిస్తుంది.వైసీపీ ప్రభుత్వంలో ప్రాథమిక పాఠశాలల నుంచి 3, 4, 5 తరగతులను ప్రాథమికోన్నత, హైస్కూళ్లకు మార్చారు. ఈ తరగతులను తిరిగి వెనక్కి తీసుకొచ్చి ప్రాథమిక బడుల్లో విలీనం చేయాలని ప్రభుత్వం భావిస్తుంది. పాఠశాలల దూరం ఎక్కువగా ఉంటే బేసిక్ ప్రైమరీ స్కూళ్లను కొనసాగించనున్నారు. ఇక్కడ 1 నుంచి 5 తరగతులు నిర్వహిస్తారు.

విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయులను కేటాయిస్తారు. జీవో 117ని రద్దు చేసిన తర్వాత తీసుకురాబోయే సంస్కరణలపై ప్రాథమికంగా క్షేత్రస్థాయిలో ప్రతిపాదనలను సిద్ధం చేశారు. పురపాలికల్లో వార్డును యూనిట్‌గా తీసుకుని ఆదర్శ పాఠశాలలను ఏర్పాటు చేస్తారు.ప్రైవేట్ స్కూళ్ల మోజులో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుంది. దీంతో పాటు గత ప్రభుత్వం హయాంలో 3, 4, 5 తరగతులను హైస్కూళ్లకు తరలించడంతో సింగిల్ టీచర్ స్కూళ్ల సంఖ్య పెరిగింది. రాష్ట్రంలో 12,500 పైగా సింగిల్ టీచర్ స్కూళ్లు ఉన్నాయి.1, 2 క్లాసులు, 1-5 తరగతులను ఒక్క టీచర్ మాత్రమే నిర్వహిస్తున్నారు. కొత్త విధానంలో ఎల్‌కేజీ, యూకేజీ వంటి ప్రీ స్కూల్ విద్యను అందించే అంగన్వాడీలను శాటిలైట్ ఫౌండేషన్ పాఠశాలలుగా మార్చనున్నారు. ప్రీస్కూల్‌తో పాటు 1, 2 తరగతులు బోధించే స్కూళ్లను ఫౌండేషన్ పాఠశాలలుగా మార్చనున్నారు.ప్రీస్కూల్, 1 నుంచి 5 తరగతి వరకు బోధన చేసే పాఠశాలలను బేసిక్ ప్రాథమిక పాఠశాలలు పరిగణిస్తారు. 6 నుంచి 10వ తరగతి వరకు ఉన్న పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా కొనసాగిస్తారు. ప్రీ స్కూల్, 1 నుంచి 5 ఐదో తరగతి వరకు బోధన చేసేలా గ్రామ పంచాయతీ, వార్డు, డివిజన్ లో ఆదర్శ ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేయనున్నారు.కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీల చట్టం రూపొందిస్తుంది. ఇప్పటికే ముసాయిదా చట్టాన్ని విద్యాశాఖ తయారు చేసింది. దీనిని బడ్జెట్ సమావేశాల్లో ప్రవేశపెట్టి ఆమోదించనున్నారు. త్వరలోనే ముసాయిదాను పబ్లిక్ డోమైన్ లో పెట్టి సలహాలు, సూచనలు స్వీకరించనున్నారు.ఫిబ్రవరి 10లోపు ప్రాథమిక సీనియారిటీ జాబితా విడుదల చేయనున్నారు. బదిలీల చట్టం డ్రాఫ్ట్ లో... రెండేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న వారు బదిలీలకు అర్హులు. ఎనిమిదేళ్ల సర్వీసు పూర్తయితే తప్పనిసరిగా బదిలీ అవ్వాలి. సీనియారిటీని లెక్కింపులో అకడమిక్ సంవత్సరాలను ప్రామాణికంగా తీసుకోనే అవకాశం వంటి కీలక అంశాలు ఉన్నాయి.

# పట్టభద్రుల ఎన్నికల్లో వలంటీర్లు

గుంటూరు, ఫిబ్రవరి 5, ఏపీలో పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికల ఇంట్రెస్టింగ్‌గా మారాయి. రెండు స్థానాలకు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోల్స్ జరగబోతున్నాయి. ఈ నెల 27న జరిగే ఎన్నికకు నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. అయితే గత ఎన్నికల్లో రికార్డు మెజార్టీతో అధికారంలోకి వచ్చిన కూటమి పార్టీలు..ఈ రెండు స్థానాలపై గురిపెట్టాయి.ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించి వారి గెలుపు బాధ్యతను ఆయా జిల్లాల్లోని ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులకు అప్పగించింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, నేతల వలసలతో డీలా పడిపోయిన వైసీపీ ఈ ఎన్నికల్లో పోటీ చేయకూడదని డిసైడ్ అయింది. దీంతో వార్ వన్ సైడ్ అన్నట్లుగా ఉంటుందని భావించిన కూటమికి..వాలంటీర్ల రూపంలో సవాళ్లు ఎదురవుతున్నాయి. కూటమి పార్టీల అభ్యర్థులపై పోటీకి వాలంటీర్లు సై అంటుండటం ఆసక్తి రేపుతోంది.కృష్ణ-గుంటూరు, గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక వేడెక్కుతోంది. ప్రతిపక్షం వైసీపీ పోటీకి దూరంగా ఉండిపోవడంతో గెలుపు నల్లేరు మీద నడకే అని భావించాయి కూటమి పార్టీలు. అనూహ్యంగా పోటీకి సై అంటూ వాలంటీర్లు దూసుకు వచ్చారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు తమకిచ్చిన మాటను తప్పారంటూ కూటమి అభ్యర్థులను దెబ్బతీయాలని భావిస్తున్నారట వాలంటీర్లు. పట్టభద్రుల ఎమ్మెల్సీగా తమలో ఒకరిని పోటీకి నిలబెట్టాలని నిర్ణయించారు.విజయవాడలో జరిగిన సమావేశంలో గోదావరి జిల్లాల పట్టభద్ర ఎమ్మెల్సీగా వాలంటీర్ వానపల్లి శివగణేశ్, కృష్ణ-గుంటూరు నుంచి వాలంటీర్ లంక గోవింద రోజులు పోటీకి దిగనున్నారు. గత ప్రభుత్వంలో సేవలు అందించిన వాలంటీర్లను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పక్కన పెట్టింది. అయితే పలుసార్లు విజ్ఞప్తి చేసినా..నిరసన తెలిపినా వారిని విధుల్లోకి తీసుకోలేదు. దీంతో ఎమ్మెల్సీగా పోటీ చేసి తమ సత్తా చాటాలని వాలంటీర్లు భావిస్తున్నారు.గత ఎన్నికల్లో వైసీపీ ఓటమికి వాలంటీర్లే కారణమనే అభిప్రాయం ఉంది. క్యాడర్, లీడర్లను పట్టించుకోకుండా వాలంటీర్లకు పెద్దరికం ఇవ్వడం వల్లే కార్యకర్తలు అసంతృప్తికి లోనయ్యారన్నది కాదనలేని వాస్తవం. వైసీపీ ఓడిపోవడానికి ప్రధాన కారణాల్లో ఇదీ ఒకటనేది పొలిటిక్స్ ఎక్స్‌పర్ట్స్ మాట. అయితే వాలంటీర్లు మాత్రం ఐదేళ్లు ప్రజలకు సేవలందించి మంచి పేరు తెచ్చుకున్నామని, కూటమి ప్రభుత్వం తమను మోసం చేసిందని ప్రచారం చేస్తున్నారు.కూటమి గెలిస్తే వాలంటీర్ల వేతనాలను రూ.10 వేలు చేస్తామని చెప్పారని, విద్యార్హతకు తగినట్లు ఇతర ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేస్తున్నారు. అధికారంలోకి వచ్చాక మాట మార్చి వాలంటీర్లు విధుల్లోనే లేరని తప్పించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమను మోసగించిన ప్రభుత్వానికి ఎమ్మెల్సీ ఎన్నికలను అస్త్రంగా వాడుకుని నిరసన తెలియజేస్తామంటున్నారు.ఒక్కో ఎమ్మెల్సీ స్థానంలో దాదాపు 3 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే ఒక్కోచోట దాదాపు లక్షన్నర ఓటర్లను చేర్పించారు. ఈ పరిస్థితుల్లో కూటమి పార్టీల అభ్యర్థుల విజయంపై నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే అనూహ్యంగా వాలంటీర్లు రంగంలోకి దిగడం, వారికి ఓటర్లతో నేరుగా సంబంధాలు ఉండటంతో ఎంతటి ప్రభావం చూపుతారనే చర్చ జరుగుతోంది. వాలంటీర్లు విజయం సాధించే అవకాశాలు లేకపోయినా వారికి దక్కే ఓట్లు ప్రభుత్వ వ్యతిరేకతను తెలియజేసే చాన్స్ ఉందంటున్నారు. దీంతో పట్టభద్రుల ఎమ్మెల్సీ పోరు ఉత్కంఠ రేపుతోంది. గ్రాడ్యుయేట్ పోల్స్‌లో వాలంటీర్ల ప్రభావం ఎంతుంటుందో చూడాలి మరి

# భవన నిర్మాణాలపై కొత్త మార్గదర్శకాలు

విజయవాడ, ఫిబ్రవరి 5, భవన నిర్మాణ అనుమతులపై ఏపీ ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. రాష్ట్రంలోని అన్ని పట్టణ ప్రాంతాల్లో స్థానిక సంస్థలు సెల్ఫ్ సర్టిఫికేషన్ స్కీమ్ కింద భవన నిర్మాణాలకు అనుమతులు ఇచ్చేలా మార్గదర్శకాలు ఇచ్చింది. ఒక్క సీఆర్‌డీఏ మినహా రాష్ట్రంలోని అన్ని చోట్లా భవన నిర్మాణ అనుమతుల జారీ అధికారాన్ని అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల నుంచి పట్టణ స్థానిక సంస్థలకు బదిలీ చేస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది.300 చ.మీటర్లు లోపు నిర్మాణాలకు స్వయంగా యజమానులే ప్లాన్ ను ధ్రువీకరించి దరఖాస్తు చేసేలా చట్టంలో సవరణలు చేశారు. ఇంజినీర్లు, ఆర్కిటెక్టులు, టౌన్‌ప్లానర్లు సైతం దరఖాస్తు చేసేందుకు అవకాశం కల్పించింది. దీంతో పాటు లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్‌లు కూడా ఇంటి ప్లాన్‌ను ధ్రువీకరించి అప్లోడ్ చేసేందుకు అవకాశం కల్పించింది. అయితే కేవలం నివాస భవనాలకు మాత్రమే ఈ వెసులుబాటు కల్పించినట్లు ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు పోర్టల్‌లో ప్లాన్ అప్లోడ్ నిబంధనలను సులభతరం చేసింది.రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగాన్ని ప్రోత్సహించేందుకు భవన నిర్మాణ అనుమతులను మరింత సరళతరం చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా భవన నిర్మాణ అనుమతులకు సెల్ఫ్ సర్టిఫికేషన్ ప్రక్రియను ప్రవేశపెట్టనున్నట్లు ప్రకటించింది. అయితే ఆన్‌లైన్ బిల్డింగ్ పర్మిషన్ సిస్టంలో ఎలాంటి ఉల్లంఘనలు జరిగినా భవన యజమానులపై కఠిన చర్యలు ఉంటాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు పురపాలక శాఖ సీఎస్ సురేశ్ కుమార్ మార్గదర్శకాలు జారీ చేశారు

# పడకేసిన పర్యాటకం

కాకినాడ, ఫిబ్రవరి 5,  కాకినాడ బీచ్ ఒకప్పుడు డచ్ వారి వర్తక స్థావరం. ఇక్కడ పురాతనమైన లైట్ హౌస్, చారిత్రాత్మక కట్టడాలు ఉన్నాయి. ఇక్కడి బీచ్ విశాలమైన ఇసుక తిన్నెలు, స్వచ్ఛమైన నీరు, ఆహ్లాదకరమైన సూర్యాస్తమయాలకు ప్రసిద్ధి చెందింది. కానీ.. కనీస సౌకర్యాల లేమితో పర్యాటకులు ఇబ్బందులు పడుతున్నారు.కాకినాడ తీరం అందాలను ఆస్వాదించడానికి చాలామంది పర్యాటకులు వస్తుంటారు. కేవలం ఏపీ నుంచే కాదు.. తెలంగాణ నుంచి కూడా ఎక్కువ మంది వస్తారు. ముఖ్యంగా అక్టోబర్ నుంచి మార్చి వరకు టూరిస్టుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. అయితే.. రద్దీకి తగ్గట్టు సౌకర్యాలు లేకపోవడంతో పర్యాటకులు ఇబ్బందులు పడుతున్నారు.కాకినాడ తీరంలోని ఎన్టీఆర్ బీచ్ వద్ద పర్యాటకం పడకేసింది. ఎలాంటి అభివృద్ధికి నోచుకోవడం లేదు. గతంలో ఏర్పాటైన బీచ్ పార్క్‌లో మౌలిక వసతుల కొరత వేధిస్తోంది. సందర్శకులకు ఆహ్లాదం, వినోదం పంచేందుకు ఏర్పాటు చేసిన పార్కులో లేజర్ షోలు అటకెక్కాయి. ఏళ్ల తరబడి సరైన నిర్వహణ లేకపోవడంతో.. ఈ దుస్థితి దాపురించింది.బీచ్‌కు వచ్చేవారు బస చేయడం కోసం సమీపంలోనే హరిత రిసార్ట్స్ నిర్మించారు. కానీ వాటి పనులు పూర్తి కాకపోవడంతో.. పర్యాటకులు బస చేసేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఇటు యుద్ధ విమానాల ప్రదర్శనశాల పనులు పూర్తైనా.. ప్రారంభించలేదు. సముద్ర స్నానాలు ఆచరించేవారికి కనీస వసతులు లేకపోవడం ఇబ్బందికరంగా మారింది.బీచ్‌కు వచ్చే పర్యాటకులు సముద్రంలో స్నానం చేస్తారు. ఆ తర్వాత వారు కనీసం బట్టలు మార్చుకునే సౌకర్యం కూడా లేదు. దీంతో తడిబట్టలతో ఇళ్లకు వెళ్తున్నారు. లోకల్ వారైతే ఎలాగోలా వెళ్తారు. కానీ.. దూర ప్రాంతాల నుంచి వచ్చినవారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రైవేట్ హోటల్స్‌కు తడి బట్టలతోనే వెళ్తున్నారు. ఎన్టీఆర్ బీచ్ ఓపెన్ అయినప్పుడు బాగుందని, కానీ సరైన నిర్వహణ లేక ఇప్పుడు బాలేదని స్థానికులు చెబుతున్నారు. వివిధ రకాల కట్టడాల కోసం కేటాయించిన భూముల్లో ముళ్ల చెట్లు మొలుస్తున్నాయి. గతంలో ప్రభుత్వం తీసుకున్న ఏ నిర్ణయం ఇక్కడ అమలు కాలేదని లోకల్ వారు చెబుతున్నారు. దాదాపు ఏడేళ్లుగా ఎలాంటి పనులు జరగడం లేదని అంటున్నారు. ఎన్టీఆర్ బీచ్‌కు వెళ్లేందుకు టూరిస్టులు ప్రైవేట్ వాహనాలే ఆశ్రయిస్తున్నారు. ఇక్కడికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు. దీని ద్వారా ట్రాఫిక్ సమస్య తగ్గడంతో పాటు.. పర్యాటకులకు అనుకూలంగా ఉంటుందని చెబుతున్నారు. గత ప్రభుత్వం బీచ్‌ల అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందని.. ఈ సర్కారైనా పట్టించుకోవాలని కాకినాడ ప్రజలు కోరుతున్నారు.

## నిలువున ముంచిన వంకాయ పంట

కాకినాడ తూర్పు గోదావరి  జిల్లా నల్లజర్ల మండలం తెలికిచర్ల లో వంగ తోట రైతులు కన్నీరు పెడుతున్నారు.కిలో వంకాయ ధర 2 రూ లకి పడిపోవడం తో కొనే నాధుడు లేక వంగ తోటలను రైతులు నరికేస్తున్నారు. ఎకరా పంటకు ఇప్పటివరకు లక్షరూపాయలు నష్టం వాటిల్లిందని రైతన్నలు వాపోతున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని  కోరుతున్నారు.

# వైసీపీ నేతలు మౌనం వీడరా ఏమిటో

విజయవాడ, ఫిబ్రవరి 5, ఏపిలో వైసిపి ఓటమి తరువాత మాజీ మంత్రి జోగి రమేష్ మౌనవ్రతం పట్టారు. మూడు సార్లు వైసీపీ నుంచి పోటీ చేసి జోగి రమేష్ ఒక్కటంటే ఒక్కసారి గెలిచి.. జగన్ కేబినెట్లో బెర్త్ దక్కించుకున్నారు. 2014లో సొంత నియోజకవర్గం మైలవరం నుంచి పోటీ చేసిన ఆయన తన రాజకీయ ప్రత్యర్థి అయిన మాజీ మంత్రి దేవినేని ఉమా చేతిలో ఓటమి పాలయ్యారు. దాంతో ఇక మైలవరంలో జోగి రమేశ్ గెలుపు అసాధ్యమని భావించిన వైసీపీ అధ్యక్షుడు జగన్.. 2019 ఎన్నికల నాటికి ఆయన్ని పెడనకు షిఫ్ట్ చేశారు. 2009లో జోగి రమేశ్ కాంగ్రెస్ తరపున అదే పెడన నుంచి మొదటి సారి ఎమ్మెల్యేగా గెలిచారు. 2019లోనూ విజయం సాధించి మంత్రి పదవి దక్కించుకోగలిగారుఇక 2024 ఎన్నికల్లో అటు మొదటి సారి వైసీపీ నుంచి పోటీ చేసిన మైలవరం, రెండో సారి పోటీ చేసిన పెడన కాకుండా జగన్ ఆయన్ని పెనమలూరుకు షిఫ్ట్ చేశారు. అక్కడ ఓడిపోయిన జోగి రాజకీయ భవితవ్యం ఏంటనేది ఆయనకే అర్థం కాకుండా తయారైందంట. జగన్ ఆయనకు మూడు సార్లు మూడు చోట్ల నుంచి టికెట్ ఇచ్చినా ఒక్కసారే గెలిచిన ఆయన ఇప్పుడు పొలిటికల్‌గా క్రాస్‌రోడ్స్‌లో నిలబడ్డారు. ఓటమి తర్వాత వరుసగా చోటు చేసుకుంటున్న పరిణామాలతో జోగి అటు వైసీపీలో కొనసాగే పరిస్థితి లేక.. ఇటు కూటమి పార్టీల వైపు చూడలేక దిక్కులు చూడాల్సి వస్తుందంట.ఏపిలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జోగి రమేష్ తమ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రదర్శించిన దూకుడుకి మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. అగ్రిగోల్డ్ భూముల కొనుగోలు, అక్రమ రిజిస్ట్రేషన్ కేసులో జోగి కుటుంబంపై ఆరోపణలు రావడం, జోగి రమేష్ కుమారుడు రాజీవ్‌ని అరెస్టు చేయడం జోగి రాజకీయ భవిష్యత్తున ఒక్క కుదుపు కుదిపింది. ఒక వైపు కుమారుడి అరెస్టు., మరో వైపు జోగి రమేష్ ను విచారణ పేరుతో స్టేషన్ల రోజుల చుట్టూ తిప్పడం లాంటి పరిమాణాలు ఆయన్ను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయంట.జోగి రమేష్ పొలిటికల్‌గా సర్వైవ్ కాలేక ఇటు పార్టీలో యాక్టివ్ అవ్వలేక సతమతం అవుతుండటంతో .. ఆయన భవిష్యత్తులో అయినా రాజకీయంగా యాక్టివ్ అవ్వడం కష్టమే అన్న చర్చ వైసీపీ వర్గాల్లోనే పెద్ద ఎత్తున నడుస్తోందంట. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు సమయం సందర్భం లేకుండా అటు టీడీపీ, జానసేన పార్టీలని ,లోకేష్, పవన్ కళ్యాణ్‌లను టార్గెట్ చేసి తీవ్ర విమర్శలు గుప్పించారు జోగి రమేశ్. అంతేనా తన అనుచరగణంతో వెళ్లి ఏకంగా తాడేపల్లిలోని చంద్రబాబునాయుడు నివాసంపై దాడికి ప్రయత్నించారు. ఇక కోర్టు స్వాధీనంలో ఉన్న అగ్రిగోల్డ్ భూములను అక్రమంగా తన కొడుకు పేరట రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు.అప్పటి అరాచకాలకు సంబంధించి జోగి ఫ్యామిలీ విచారణలకు ఎదుర్కొంటూ కేసుల చట్రంలో ఇరుక్కుంది. ఏపిలో వైసిపి ఓటమి తరువాత రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారిపోయాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వైసీపీ అధ్యక్షుడు జగన్ కంటే జోగి రమేష్ పొలిటికల్‌గా మొదట టార్గెట్ అయ్యారు. అధికారంలో ఉన్నప్పుడు వైసీపీని పల్లెత్తు మాట అన్నా కూడా తీవ్ర స్థాయిలో విరుచుకుపడిన జోగి రమేశ్ ఇప్పుడు కేసుల భయంతో అనూహ్యంగా సైలెంట్ అవ్వడంతో భవిష్యత్తులో అయినా జోగి రమేష్ అజ్ఞాతాన్ని వీడతారా లేదా అనే చర్చ పెద్ద ఎత్తున నడుస్తోంది.రెండు నియోకవర్గాల మారి ఇప్పుడు సొంత నియోజకవర్గం అయిన మైలవరం వైసీపీ ఇన్చార్జ్ బాధ్యతలు కట్టబెట్టినా కూడా జోగి సైలెంట్ గానే ఉంటున్నారు. ఒక దశలో పార్టీ మారతారని ప్రచారం జరిగినా ఆయన ఖండించలేదు. అసలు మైలవరం సెగ్మెంట్లో బయట కనిపించడమే మానేశారు. జరిగింది ఏదో జరిగింది కేసులు అందరిపై నమోదు చేశారు. అలా అని సైలెంట్ గా ఉంటే ఎలా అనే చర్చ వైసీపీలో నడుస్తుంది. కేసులు పెట్టిన తరువాత బయట అడుగు పెడితే మరిన్ని ఇబ్బందులు తెచ్చి పెట్టుకోవడం ఎందుకనే భావనలో ఉన్నారట జోగి. పార్టీ తరఫున మీడియా సమావేశం పెట్టమని అడిగినా నిరాకరిస్తున్నారంట.చంద్రబాబు ఇంటిపై దాడి కేసు తన వరకు వచ్చి తన మెడకు చుట్టుకోవడం, ఆ వివాదాన్ని టీడీపీ సెంటిమెంట్‌గా తీసుకోవడంతో.. అరెస్ట్ భయంతో పార్టీ పిలుపు ఇచ్చిన కార్యక్రమాలకు, పార్టీ సమావేశాలకు సైతం దూరంగానే ఉంటున్నారట. అస్సలే ఓడామన్న బాధ , రెండో వైపు చుట్టుముట్టిన కేసులు ఆయన్ను పొలిటికల్గా ఆందోళనకు గురి చేస్తున్నాయట. అసలే ఇబ్బందుల్లో ఉంటే ఇప్పుడు ఎందుకు బయటకు రావడం అనుకుంటున్నారంట జోగి రమేష్. దాంతో మైలవరంనియోజకవర్గంలో జోగి కనిపించక, నడిపించే నాయకుడు లేక పార్టీ పరిస్థితి ఏంటన్న ఆందోళన క్యాడెర్లో వ్యక్తం అవుతుంది. మొత్తానికి వైసీపీలో ఫైర్ బ్రాండ్‌గా వెలుగొందిన జోగి మౌనం ఆ పార్టీ వారికే మింగుడు పడటం లేదంట

## ఎమ్మార్పీఎస్ కు మద్దుతు పలికిన కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** ఎస్సీ వర్గీకరణ అమలుకై లక్ష డబ్బులు, వేల గొంతులు పేరిట మందకృష్ణ మాదిగ నిర్వహించనున్న కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ తరపున కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మద్దతు తెలిపారు. బుధవారం  మూసాపేట్ వై జంక్షన్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి వారికి సంఘీభావం తెలిపారు. ఎల్బీ స్టేడియంలో రేపు నిర్వహించబోయే కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదమ్ములకు పంచాయతీలు పెడుతుందని విమర్శించారు. కొంతమంది ఎమ్మెల్యేలు సంఘీభావం తెలుపుతుంటే మరి కొంత మంది ఎమ్మెల్యేలు వాటిని వ్యతిరేకిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బిఆర్ఎస్ హయాంలో తాము మద్దతు తెలుపుతూ లేఖను సైతం ఢిల్లీకి రాశామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

# జగన్ కోసం మళ్లీ పీకే టీమ్...

కడప, ఫిబ్రవరి 5, ఐప్యాక్.. దేశంలో పేరున్న పొలిటికల్ కన్సల్టెన్సీ టీమ్. గతంలో ఐప్యాక్ చాలా పార్టీలకు, చాలా రాష్ట్రాల్లో పని చేసింది. 2019, 2024 ఎన్నికల్లో వైసీపీ తరఫున జగన్ కోసం ఏపీలో గ్రౌండ్ వర్క్ చేసింది. ఆ ప్రాసెస్‌లో 2019లో వైసీపీ ఘనవిజయం సాధించింది. కానీ..2024లో మాత్రం ఘోరంగా ఓడిపోయింది. వైసీపీ గెలిచినప్పుడు క్రెడిట్ ఐప్యాక్‌కు ఎంత వచ్చిందో తెలియదు కానీ..మొన్నటి ఎన్నికల్లో వైసీపీ ఓడిపోనప్పుడు మాత్రం ఫ్యాన్ పార్టీ నేతలు, జగన్ అభిమానులు అంతా ఐప్యాక్ టార్గెట్‌గా విమర్శలు చేశారు.ఐప్యాక్ కారణంగానే వైసీపీ ఘోరంగా ఓడిపోయిందని మండిపడ్డారు. 2024 ఎన్నికల్లో వైసీపీ ఘోర ఓటమికి ఎన్ని కారణాలు ఉన్నా..ఎక్కువ వేళ్లు మాత్రం పొలిటికల్ కన్సల్టెన్సీ ఐప్యాక్ వైపే చూపించాయి. కొందరు వైసీపీ నేతలు అయితే మీడియా ముందే ఐప్యాక్‌పై విమర్శలు చేశారు. ఐప్యాక్‌ను తీసుకొచ్చి తమ నెత్తిమీద పెట్టారంటూ బహిరంగంగానే ఆగ్రహం వ్యక్తం చేశారుఐప్యాక్ టీమ్ సలహాలు, సూచనల ఆధారంగానే ముందుకెళ్లాలని..ఐప్యాక్ సర్వేలో పాజిటివ్ రిపోర్ట్ రాకపోతే టికెట్ ఇవ్వబోమన్న జగన్ మాటలు కొందరు లీడర్లకు ఏ మాత్రం నచ్చలేదు. టికెట్ల మార్పునకు కూడా ఐప్యాక్ టీమే కారణమని ఇప్పటికి రగిలిపోతున్నారు నేతలు. ఈ నేపథ్యంలో జగన్ కోసం ఐప్యాక్ మళ్లీ పనిచేయబోతోందనే వార్త హాట్ టాపిక్‌గా మారింది.త ఏడాది మే నెలలో ఎన్నికలు అయిపోయాయి. జూన్ నెలలో ఫలితాలు వచ్చాయి. వైసీపీ ఓడిపోయిన తర్వాత ఐప్యాక్ టీమ్ సైలెంట్ అయ్యింది. కానీ లేటెస్ట్‌గా పొలిటికల్ సర్కిల్స్‌లో ఓ వార్త చక్కర్లు కొడుతోంది. ఐప్యాక్ టీమ్ మళ్లీ జగన్ కోసం ఏపీలో పని చేయబోతోందని వైసీపీ నేతలు చెబుతున్నారు.అయితే ఎన్నికల ఫలితాల తర్వాత ఓ మాజీ మంత్రి మీడియా ముందుకు వచ్చి..తమ పార్టీ ఓటమికి ఐప్యాక్ టీమ్ కారణమని ఆరోపించారు. ఆయనే కాదు.. చాలామంది నేతలు ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ సిచ్యువేషన్‌లో ఐప్యాక్ మళ్లీ రీఎంట్రీ ఇవ్వబోతుందన్న టాక్..అటు వైసీపీలోనే కాదు..ఇటు ఏపీ రాజకీయాల్లో కూడా చర్చనీయాంశంగా మారిందట.ఈ నెలాఖరు లేదా..మార్చి ఫస్ట్ వీక్ నుంచి ఐప్యాక్ వైసీపీ కోసం మళ్లీ ఫుల్ ఫ్లెడ్జ్‌గా యాక్టివిటీ మొదలు పెట్టనుందట. అయితే ఎన్నికల ముందు పనిచేసిన మాదిరిగా కాకుండా.. కేవలం కూటమి ప్రభుత్వం వైఫల్యాలను మాత్రమే గుర్తించి.. దాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేలా ఐప్యాక్ పనిచేయొచ్చని అంటున్నారు. గతంలో లాగా నియోజకవర్గానికి నలుగురైదుగురు టీమ్‌ను పెట్టి కాకుండా..ఉమ్మడి జిల్లాకు ఇద్దరు ప్రతినిధుల చొప్పున నియమించి..వారి ద్వారా యాక్టివిటీ నడిపించేలా ప్లాన్ సిద్ధం చేస్తున్నారట.ఈ సారి వైసీపీకి పనిచేయబోయే ఐప్యాక్ టీమ్‌కు శశి రాజ్ ఇంచార్జ్‌గా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కొంత గ్రౌండ్ వర్క్ స్టార్ట్ చేసిందట ఐప్యాక్ టీమ్. ఢిల్లీ ఎన్నికలు అయిపోగానే పూర్తిస్థాయిలో పని మొదలు పెట్టనున్నారట.అయితే మెజార్టీ వైసీపీ నేతలు ఐప్యాక్ టీమ్‌ను వ్యతిరేకిస్తు న్నప్పటిక ..జగన్ మాత్రం ఐప్యాక్ సేవలను వాడుకుని మళ్లీ అధికారంలోకి రావాలనే ఆలోచనతో ఉన్నారట. 2019, 2024 ఎన్నికలప్పుడు ఐప్యాక్ డిజైన్ చేసిన క్యాంపెయిన్లు జగన్‌కు నచ్చినట్లు కొందరు వైసీపీ నేతలు చెబుతున్నారు. ముఖ్యంగా.. జనం కోసం జగన్..జగన్ కోసం జనం లాంటి స్లోగన్స్..జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్, జగనన్న సురక్ష, జగనన్న ఆరోగ్య సురక్ష..వై ఏపీ నీడ్స్ జగన్, సిద్ధం, మేమంతా సిద్ధం వంటి క్యాంపెయిన్లు డిజైన్ చేయడంలో ఐప్యాక్ కీలక పాత్ర పోషించినట్టు వైసీపీ నేతలు చెబుతున్నారుకూటమి సర్కార్ ఇచ్చిన హామీల అమలు ఆలస్యమవుతుండటంతో పాటు, గ్రౌండ్ లెవల్‌లో కూటమి నేతల మధ్య ఉన్న గ్యాప్‌ను క్యాచ్ చేసుకోవాలని ప్లాన్ చేస్తున్నారట. పార్టీని వీడిన, దూరంగా ఉంటున్న నేతల నియోజక వర్గాల్లో ఎవరిని ఇంచార్జ్‌లుగా నియమిస్తే బాగుంటుందో కూడా ఐప్యాక్ టీమ్ ద్వారా ఫీడ్ బ్యాక్ తీసుకోనున్నారట. వైసీపీ ఇంకా డ్యామేజ్ కాకుండా..కూటమి మీద వ్యతిరేకత క్రియేట్ చేసేలా ఐప్యాక్ టీమ్‌ను మళ్లీ రంగంలోకి దింపి క్షేత్రస్థాయిలో పరిస్థితులను తెలుసుకోవాలని జగన్ భావిస్తున్నారట.అదే సమయంలో..కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై క్యాంపెయిన్లు రన్ చేయాలంటే పొలిటికల్ కన్సల్టెన్సీ సపోర్ట్ కావాలని జగన్ ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. 2024లో ఎన్నికల పోలింగ్ ముగిశాక..వైసీపీ ఓడిపోతుందని అన్ని సర్వేలు చెప్పినా..పబ్లిక్ మూడ్ అలాగే కనిపించినా.. విజయవాడలోని ఐప్యాక్ ఆఫీస్‌కు వెళ్లి టీమ్‌తో ముచ్చటించారు జగన్.వైసీపీనే తిరిగి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అంతేకాదు 2014లో గెలుపునకు ఐప్యాక్ ఉపయోగపడలేదన్న టాక్‌ను కూడా కొట్టిపారేశారు జగన్. అంటే ఐప్యాక్ టీమ్ మీద జగన్ ఎంత నమ్మకం పెట్టుకున్నారో అర్థం చేసుకో వచ్చు. అయితే కొంతమంది వైసీపీ నేతలు మాత్రం ఐప్యాక్ నుంచి బయటపడకపోతే కష్టమని తేల్చి చెప్తున్నారు. జగన్ నమ్మకమే తిరిగి నిలబెడుతుందా.? లేక ఐప్యాక్‌ను వ్యతిరేకిస్తున్న నేతల మాటే నిజం కాబోతుందా అనేది వేచి చూడాలి మరి.

# వ్యవస్థలలో పెరుగుతున్న లేకితనం

లంచం ఇవ్వండయ్యా.. దాని వల్ల కాని పని అంటూ మన దేశంలో ఉండదు..” అతడు సినిమాలో సిబిఐ అధికారి ఆంజనేయ ప్రసాద్ తన సిబ్బందికి చేసే సూచన. ఆ సినిమాలో బ్యాంకులో పని కోసం సిబిఐ అధికారులు లంచాలు ఇస్తారు. అది చూసేందుకు విచిత్రంగా ఉన్నప్పటికీ.. ఇప్పుడు జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే.. అది అంత విచిత్రంగా కనిపించదు. ఉదయాన్నే పేపర్ తిరిగేస్తుండగా.. నాక్ రేటింగ్ కోసం కేఎల్ యూనివర్సిటీ అడ్డదారులు తొక్కింది.. నాక్ అధికారులకు లంచాలు ఇవ్వచూపింది.. ఈ విషయం సిబిఐ అధికారులతో తెలియడంతో వారు రంగంలోకి దిగారు” ఇదీ ఆ వార్త సారాంశం. రేటింగ్ కోసం నాక్ అధికారులకు లంచాలు ఇవ్వచూపడం ఉత్తరాది రాష్ట్రాలలో యూనివర్సిటీలు చేస్తుంటాయి. దక్షిణాది రాష్ట్రాలలో తెలుగు రాష్ట్రాలు ఇందులో పోటీ పడుతున్నాయి. ఈ యూనివర్సిటీలు నిర్వహించే వారికి రాజకీయ నేపథ్యం ఉండడం.. రాజకీయాలలో వారు ప్రత్యక్ష సంబంధాన్ని కొనసాగించడంతో వారి ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతోంది.. ప్రభుత్వ భూములను ఆక్రమించడం.. చివరికి చెరువులను సైతం వదిలి పెట్టకపోవడం.. అడ్డగోలుగా భవనాలు నిర్మించి విద్యా వ్యాపారం చేయడం.. ప్రభుత్వాలు కూడా వీరికి సహకరించడంతో.. వ్యవస్థ వీరిని ఏమీ చేయలేకపోతోంది. కేఎల్ యూనివర్సిటీలో జరిగిన ఉదంతం వెలుగులోకి వచ్చింది మాత్రమే.. రాని సంఘటనలు చాలానే ఉన్నాయి. సరైన ప్రమాణాలు పాటించకుండానే యూనివర్సిటీలు నిర్వహిస్తున్న వీరు.. నాక్ అధికారులను మచ్చిక చేసుకోవడానికి ఎన్నో మోసాలు చేస్తున్నారు..గుంటూరు జిల్లా తాడేపల్లి వడ్డేశ్వరంలో కేఎల్ ఈ ఎఫ్ యూనివర్సిటీ కొనసాగుతోంది. దీనికి రేటింగ్ కోసం నాక్ అధికారులకు ముడుపులు ఇచ్చారట. నాక్ పరిశీలన బృందానికి బంగారు నాణాలు, నగదు, మొబైల్ ఫోన్లు, లాప్ టాప్ లు లంచం గా ఇచ్చారట. ఈ విషయం సిబిఐ అధికారులకు తెలియడంతో దేశవ్యాప్తంగా 20చోట్ల సోదాలు నిర్వహించింది. గుంటూరులో సిబిఐ అధికారులు మెరుపు దాడికి దిగారు. కోనేరు లక్ష్మయ్య యూనివర్సిటీలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. నాక్ రేటింగ్ ఇచ్చే విషయంలో లక్షలాది రూపాయల ముడుపులు చేతులు మారాయి అన్న ఆరోపణలపై ఈ తనిఖీలు కొనసాగాయి. దేశవ్యాప్తంగా విద్యాసంస్థల్లో ఏకకాలంలో ఈ తనిఖీలు కొనసాగినట్లు తెలుస్తోంది. సాధారణంగా విద్యాసంస్థలకు నాక్ గుర్తింపు ఇస్తారు. కొన్ని ప్రైవేటు కాలేజీలకు నాక్ మెరుగైన రేటింగ్స్ ఇచ్చేందుకు భారీగా ముడుపులు తీసుకున్నారన్న ఆరోపణల నేపథ్యంలోనే కేఎల్ యూనివర్సిటీలో సిబిఐ అధికారుల బృందం విస్తృత తనిఖీలు చేపట్టింది. అయితే ఈ ఆరోపణలు నిజమని తేలడంతో వైస్ ఛాన్సలర్ జీవి సారధి వర్మను అరెస్టు చేశారు. అయితే ముడుపులు తీసుకున్న వారిలో నాక్ టీం సభ్యులు ఉండడం ఆందోళన కలిగిస్తోంది.ఒక్క గుంటూరు కాదు.. దేశవ్యాప్తంగా విద్యాసంస్థల్లో ఏకకాలంలో సీబీఐ బృందాలు తనిఖీలు చేపట్టాయి. ఇందుకోసం 15 బృందాలు రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. గుంటూరు వడ్డేశ్వరంలో ఉంది కేఎల్ యూనివర్సిటీ. ఏ++నాక్ అక్రిడేటింగ్ రేటింగ్ కోసం కేఎల్ యూనివర్సిటీ భారీగా నగదు ముట్ట చెప్పినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ఫిర్యాదులు అందడం.. విచారణలో సాక్షాలు దొరకడంతో రెడ్ హ్యాండెడ్ గా వైస్ ఛాన్స్ లర్ ను అరెస్ట్ చేశారు.నాక్ రేటింగ్ గుట్టు రట్టు చేశారు. అయితే వీసీ తో పాటు మరో పదిమందిని సైతం అరెస్టు చేయడం విశేషం. యూనివర్సిటీకి అనుకూలంగా రేటింగ్ ఇవ్వాలని భారీగా ముడుపులు చెల్లించినట్లు సాక్షాలతో సహా తేలింది. ఏకంగా నాక్ టీంకు లంచం ఇచ్చినట్లు సిబిఐ అధికారులు వెల్లడించారు.గుంటూరు, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, సంబల్పూర్, భోపాల్, బిలాస్పూర్ వంటి 20చోట్ల ఏకకాలంలో 15 సీబీఐ బృందాలు దాడులు చేసినట్లు తెలుస్తోంది. అక్రిడేటింగ్ వెయిటింగ్ కోసం ఇచ్చిన నగదు, బంగారం, లాప్టాప్ లు, సెల్ఫోన్లను సిబిఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దాదాపు 37 లక్షల రూపాయల నగదు, విలువైన సెల్ఫోన్లు వంటివి పట్టుబడ్డాయి.నాక్ అక్రిడేటింగ్ రేటింగ్ నకు సంబంధించి దేశవ్యాప్తంగా భారీగా అవకతవకలు జరిగాయని ఆరోపణలు ఉన్నాయి. దీనిపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో సిబిఐ స్పందించింది. దేశవ్యాప్తంగా విద్యాసంస్థల కదలికలపై నిఘా పెట్టింది. అటు అక్రిడేటింగ్ ఇచ్చే నాక్ టీం పై సైతం ప్రత్యేక ఫోకస్ పెట్టింది. ఈ తరుణంలోనే దేశవ్యాప్తంగా జరిపిన తనిఖీల్లో.. భారీగా ముడుపులు అందించేందుకు విద్యాసంస్థలు సిద్ధపడినట్లు తేలింది. మొత్తానికైతే గుంటూరులో సిబిఐ దాడులు సంచలనం కలిగించాయి.ఈ సోదాలలో 37 లక్షల నగదు, 6 లాప్ టాప్ లు, ఒక ఐఫోన్ స్వాధీనం చేసుకున్నారట. కే ఎల్ ఈ ఎఫ్ యూనివర్సిటీ చెందిన జెపి సారధి వర్మ, కోనేరు రాజా, రామకృష్ణ, నాక్ పరిశీలన కమిటీ చైర్మన్ సమరేంద్రనాథ్, పలువురిని సిబిఐ అధికారులు అరెస్ట్ చేశారు.. ఇలాంటి తప్పుడు రేటింగ్స్ తెచ్చుకొని.. లేనిపోని ప్రచారం చేసి.. విద్యార్థుల దగ్గర కేఎల్ యూనివర్సిటీ లక్షలలో ఫీజులు వసూలు చేస్తోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కోట్ల రూపాయల విద్యా వ్యాపారం కావడంతో..నాక్ అధికారులకు లంచాలు ఇవ్వచూపిందని.. సిబిఐ తన అభియోగ పత్రంలో పేర్కొంది. గతంలో ఈ యూనివర్సిటీ పై చాలావరకు ఫిర్యాదులు వచ్చాయి. అయినప్పటికీ యాజమాన్యం వాటిని అత్యంత సమర్థవంతంగా తొక్కి పెట్టింది. మరి ఇప్పుడు సిబిఐ కేసు నమోదు చేసిన నేపథ్యంలో ఏం జరుగుతుందనేది చర్చనీయాంశంగా మారింది.

# మున్సిపాల్టీల్లో పట్టించుకోని కేడర్

తిరుపతి, ఫిబ్రవరి 5, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మాటలను నేతలు విశ్వసించడం లేదన్నది స్పష్టంగా అర్థమవుతుంది. ఎందుకంటే రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు జగన్ మాటలను అసలు లీడర్లు లెక్క చేయడం లేదని చెబుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో జరిగిన డిప్యూటీ మేయర్లు, వైస్ ఛైర్మన్ల ఎన్నికల తీరు చూస్తే అర్థం కావడం లేదూ.. ఎందుకంటే జగన్ పార్టీ నేతలను పూర్తిగా వదిలేసినట్లే కనపడుతుందన్న కామెంట్స్ సోషల్ మీడియాలో జోరుగా వినిపిస్తున్నాయి. నిన్న జరిగిన ఏ ఎన్నికలోనూ వైసీపీ తన పట్టును నిలుపుకోలేకపోయింది. దీనికి కారణం ఎవరు? కార్పొరేటర్లు, వార్డు సభ్యులు పార్టీని వదిలి వెళ్లిపోతున్నా స్థానిక నాయకత్వం కూడా పట్టించుకోవడం లేదన్న విమర్శలు క్యాడర్ నుంచి వినిపిస్తున్నాయి. తిరుపతి కార్పొరేషన్ మినహా అన్నిచోట్ల వైసీపీ నేతలు చేతులు ఎత్తేశారు. నిబంధనలివే జిల్లాల నేతలతో సమావేశాలు... ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత వైసీపీ అధినేత వైఎస్ జగన్ దాదాపు అన్ని జిల్లాల నేతలో తాడేపల్లి కార్యాలయంలో సమావేశమయ్యారు. ముఖ్యంగా స్థానిక సంస్థల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న తమ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు చేజారిపోకుండా ఉండేందుకు ఈ సమావేశాలను జగన్ ఏర్పాటు చేశారు. కడప జిల్లా పరిషత్ దగ్గర నుంచి నెల్లూరు, తిరుపతి, ప్రకాశం, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, ఉభయ గోదావరి, ఉత్తరాంధ్ర పార్టీ నేతలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సమావేశాలకు మున్సిపల్ ఛైర్మన్ల నుంచి ప్రజాప్రతినిధులందరూ హాజరయ్యారు. జిల్లాల్లో ముఖ్య నేతలు కూడా ఈ సమావేశానికి వచ్చి జగన్ ముందు జీ హుజూర్ అన్నారు.. అయితే జగన్ చెప్పిన మాటలు ఏంటంటే.. మళ్లీ మన ప్రభుత్వం వస్తుందని, ఇప్పుడు పార్టీకి అండగా ఉన్నవారికి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. అంటే పార్టీలో కొనసాగాలని, ఎలాంటి ప్రలోభాలకు లోను కావద్దంటూ పరోక్షంగా నేతలకు చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమవుతుందని, నాలుగేళ్ల తర్వాత కానీ, 2027లో జమిలీ ఎన్నికలు జరిగినా గెలుప తమదేనని పదే పదే చెబుతున్నారు. ప్రజలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో మరోసారి మన ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని, అసంతృప్తి అధికార పార్టీపై పెరిగిందని, అందుకే ఎవరూ పార్టీని వీడివెళ్లవద్దంటూ జగన్ పదే పదే చెప్పుకుంటూ నేతలకు నచ్చ చెప్పే ప్రయత్నం చేశారు కానీ వైఎస్ జగన్ జిల్లా నేతల సమావేశంలో చేసిన హితబోధ వారి చెవికి ఎక్కినట్లు కనిపించలేదు. నేతలు పూర్తిగా చేతులెత్తేసినట్లే కనిపిస్తుంది. అధికార పార్టీ నుంచి సహజంగా ప్రలోభాలు వస్తాయి. కానీ అదే రీతిలో స్థానిక నేతలు కార్పొరేటర్లను కానీ, వార్డు సభ్యులకు గానీ ఆర్థికంగా ఏదో రకమైన హామీ ఇవ్వగలిగితే అన్ని స్థానాలను ఇలా కోల్పోయేవాళ్లం కామని క్యాడర్ అంటుంది. గత ఐదేళ్లలో ఆర్థికంగా సంపాదించుకున్న వారు కూడా ఇప్పుడు పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ఖర్చు చేయడానికి ముందుకు రాకపోవడంతోనే అన్నిచోట్ల జరిగిన ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులు ఓడిపోయారంటున్నారు. అంటే జగన్ చెప్పిన మాటలు నేతలు చెవికెక్కలేదనడానికి ఈ ఎన్నికల ఫలితాలు ఉదాహరణలుగా కనిపించడం లేదా? అని వైసీపీ క్యాడర్ నుంచి సోషల్ మీడియాలో ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

# వ్యూహాత్మక తప్పిదాలు... వైసీపీకి అస్త్రాలు

అనంతపురం, ఫిబ్రవరి 5,ఏపీ ప్రభుత్వం వ్యూహాత్మక తప్పిదాలకు పాల్పడుతోందా? విపక్షం వైసిపికి అస్త్రం అందిస్తోందా? ఆ పార్టీకి చేతినిండా పని చెబుతోందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. కూటమి ప్రభుత్వం చర్యలు పుణ్యమా అని.. వైసిపి రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చింది. ప్రజల మధ్యకు వచ్చి పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైంది. ఒక విధంగా చెప్పాలంటే వైసీపీకి కూటమి ప్రభుత్వం జేజేతులా అస్త్రాలు ఇస్తోంది. దీనిని సద్వినియోగం చేసుకుంటే మాత్రం వైసీపీకి ఎంతో ప్రయోజనం. ప్రజల్లో తిరిగి బలం పుంజుకునే అరుదైన అవకాశం. అందుకే ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి కీలక నిర్ణయాలు దిశగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం.కూటమి అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు అవుతోంది. ప్రారంభంలో సజావుగా పాలన నడిచినట్లు కనిపించినా.. పాలనలో లోటుపాట్లు వెలుగు చూడడం ప్రారంభించాయి. సంకీర్ణ ప్రభుత్వం అనాలోచితంగా తీసుకుంటున్న నిర్ణయాలు, చర్యలు కారణంగా ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయి. తిరుమల లడ్డు కల్తీ వ్యవహారం నుంచి నేటి తిరుపతి డిప్యూటీ మేయర్ ఎన్నిక వరకు వ్యూహాత్మక తప్పిదాలు కనిపిస్తున్నాయి. ఇవి కచ్చితంగా ప్రజల్లోకి బలంగా వెళ్తాయని.. ప్రతికూలత చూపుతాయని కూటమి నేతలు సైతం ఆందోళన చెందుతున్నారు.

ముఖ్యంగా తిరుపతి వేదికగా జరిగిన పరిణామాలు కూటమి ప్రభుత్వ పాలనపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా తిరుమల లడ్డు కల్తీ వ్యవహారం ప్రారంభంలో కూటమి ప్రభుత్వం పై సానుకూలత చూపినా.. తరువాత మాత్రం కూటమిపైనే విమర్శలు వచ్చేలా చేసింది. అటు వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి టోకెన్ల జారీలో తొక్కిసలాట జరిగింది. ఆరుగురు భక్తులు చనిపోయారు. తిరుమల చరిత్రలోనే అత్యంత విషాద ఘటన ఇది. ఈ విషయంలో తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు వైఫల్యం చెందింది. ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చింది. టీటీడీలో సమన్వయ లోపం బయటపడింది.ఇప్పుడు తాజాగా తిరుపతి కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఉప ఎన్నికల్లో టిడిపి కూటమి ప్రవర్తన సైతం విమర్శలకు కారణమవుతోంది. వైసిపి కార్పొరేటర్లను బలవంతంగా తీసుకెళ్లడానికి కూడా ప్రయత్నం చేయడం ఆందోళన కలిగిస్తోంది. ఇందుకు సంబంధించి వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మరోవైపు వైసీపీ ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యాన్ని టిడిపి కిడ్నాప్ చేసిందని ఆ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. అర్ధరాత్రి ఇంట్లో ఉన్న ఆయనను కిడ్నాప్ చేశారని వైసీపీ నేతలు చెప్తున్నారు. కేవలం తిరుపతి డిప్యూటీ మేయర్ పదవిని కైవసం చేసుకునేందుకే ఈ దుశ్చర్యకు దిగారని ఆరోపిస్తున్నారు. మొత్తానికైతే తప్పుల మీద తప్పులు చేస్తూ అనవసరంగా వైసీపీకి ఛాన్స్ ఇస్తున్నట్లు కూటమి నేతలే అంతర్గతంగా చర్చించుకుంటున్నారు. ముమ్మందు ఇలానే కొనసాగితే మాత్రం వైసీపీ నెత్తిన పాలు పోసినట్టే.

# తన గానామృతంతో యావత్ భారతీయ సినీరంగాన్నే ఉర్రూతలూగించిన గాయని భారతరత్న లతా మంగేష్కర్

**-నేడు ఆమె వర్ధంతి**

**-30 వేల పాటలు పాడిన ఏకైక గాయనిగా గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు**

**-భారత ప్రభుత్వం నుండి అన్ని అత్యుత్తమ పురస్కారాలు అందుకున్న అరుదైన గాయకురాలు**



ఆమె పాడితే చాలు కళాభిమానుల గుండెలు పరవళ్లు తొక్కుతాయి... ఆమె గానామృతం యావత్ భారతీయ సినీరంగాన్నే ఉర్రూతలూగించింది. భారతీయ సినిమా చరిత్రలో ఆమె పాడిన ప్రతీ పాటదీ ఒక ప్రత్యేకత. ఆమె జీవితం ఎందరో భావి గాయక, గాయనీమణులకు ఆదర్శం. ఆమె పేరే “లతా మంగేష్కర్”. భారతకోకిలగా, గాన సరస్వతిగా అభిమానులు ముద్దుగా పిలుచుకొనే ఆ మేటి గాయని అందర్నీ వదిలి 2022 ఫిబ్రవరి 6 న 92 వయస్సు లో దివికేగింది.

1929 సెప్టెంబరు 28 తేదీన సుప్రసిద్ధ సంగీతకారుడు దీనానాథ్ మంగేష్కర్‌కు పెద్ద కుమార్తెగా జన్మించిన లతా మంగేష్కర్ అయిదవ ఏటనే సంగీతంపై మక్కువను పెంచుకున్నారు. కె.ఎల్ సైగల్ పాటలకుఆమె వీరాభిమాని. పదమూడేళ్ల వయసులో తండ్రి చనిపోయాక.. కుటుంబ పోషణ తన మీద పడడంతో లతా మంగేష్కర్ సినీ రంగంలోకి నటిగా, గాయనిగా ప్రవేశించాల్సి వచ్చింది.

1942లో పహ్లీ మంగళ్ గౌర్ అనే చిత్రంలో నటించి, పాటలు కూడా పాడారు. గులాం హైదర్ అనే సంగీత దర్శకుడు లతను తన కన్నబిడ్డగా భావించి, ప్రోత్సహం ఇవ్వడంతో ఆమె మంచి నేపథ్యగాయకురాలిగా పేరు తెచ్చుకుంది. తొలుత జీవన్ యాత్ర, మందిర్ లాంటి సినిమాల్లో పాటలుపాడినా, ఆ తర్వాత అల్బేలా, ఛత్రపతి శివాజీ, అనార్కలి వంటి హిట్ చిత్రాలు లత పాటలను ఎందరో అభిమానులకు చేరవేశాయి.

లతా నేపథ్య గాయకురాలిగా కొనసాగుతున్న కాలంలో ఖుర్షీద్, నూర్జహాన్ గాయనిలుగా వెలుగుందుతున్నారు. దేశ విభజన సమయంలో వీరు పాకిస్థాన్ వెళ్లడం.. నేపథ్య సంగీతానికి ప్రాధాన్యత పెరగడం లతా మంగేష్కర్కు కలిసొచ్చింది. తర్వాత మంచి నేపథ్య గాయనిగా పేరు తెచ్చుకున్నారు. సినీ ప్రయాణం ప్రారంభంలోనే లతా.. ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారు. ఓ మరాఠీ చిత్రం కోసం ఆమె పాడిన తొలి పాటను తొలగించారు. ఆ తర్వాత ‘మజ్‌బూర్’లోని ‘దిల్ మేరా తోడా’ పాట పాడారు. ఇది విన్న వారంతా ఆమెను విమర్శించారు. దీనిని సవాలుగా తీసుకున్న ఈమె.. ఉర్దూలో సంగీత శిక్షణ తీసుకున్నారు.అనంతరం ‘మహల్’ సినిమాలోని ఆయేగా ఆయేగా పాటతో లతాజీ దశ తిరిగింది. వెనుదిరిగి చూసుకోవాల్సిన అవసరం లేకుండా చేసింది.

భారత ప్రభుత్వం నుండి అన్ని అత్యుత్తమ పురస్కారాలు అందుకున్న అరుదైన గాయకురాలు లతా మంగేష్కర్. ప్రముఖ శాస్త్రీయ గాయకురాలు ఎం.ఎస్. సుబ్బలక్ష్మి తరువాత ఇటువంటి ఘనత సాధించిన విశిష్ట వ్యక్తి ఈమె ఒక్కరే కావటం గమనార్హం.ఈమె 1948 నుండి 1978 వరకు 30,000 పాటలు పాడిన ఏకైక గాయనిగా లత గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో పేరు సంపాదించారు .

అలాగే గానకోకిల అనే బిరుదును సొంతం చేసుకున్నారు. ఈమె తెలుగులో సంతానం (నిదురపోరా తమ్ముడా, సుసర్ల దక్షిణామూర్తి), ఆఖరి పోరాటం (తెల్లచీరకు, ఇళయ రాజా) మొదలైన పాటలు పాడారు .టైం మేగజైన్ కవర్ పేజీ స్టోరీగా లతామంగేష్కర్ గురించి వ్యాసాన్ని ప్రచురించి ఆమెను “భారతీయ నేపథ్యగాయకుల రాణి” గా పేర్కొనడం విశేషం.లతాజీ నోట వినిపించని అందమైన రాగం లేదు. ఆమె పాటతో పరవశించని భారతీయ గీతాభిమాని లేడు. భజనలైనా, భక్తి సంకీర్తనలైనా, దేశభక్తి గీతమైనా, ప్రేమ గానమైనా, విషాద రాగమైనా, వియోగ భరిత ఆలాపన అయినా.. లతాజీ పాడిందే పాట. ఆమె నోట వినిపించిందే పాట. అందుకే ఆమె ఇంటి ముంగిట వద్దకే అనేక అవార్డులు నడుచుకుంటూ వచ్చాయి. 1969లో పద్మభూషణ్, 1999లో పద్మవిభూషణ్, 2001లో భారతరత్న పురస్కారాలతో భారత ప్రభుత్వం ఆమెను సత్కరించింది. ఎన్‌టీఆర్, ఏఎన్నార్, మహారాష్ట్ర భూషణ్ అవార్డులను దక్కించుకున్నారు. రాజ్యసభ సభ్యత్వం ఇచ్చి కేంద్రం సన్మానించింది.భారత ప్రభుత్వం నుండి అన్ని అత్యుత్తమ పురస్కారాలు అందుకున్న అరుదైన గాయకురాలు. ప్రముఖ శాస్త్రీయ గాయకురాలు ఎం.ఎస్. సుబ్బలక్ష్మి తరువాత ఇటువంటి ఘనత సాధించిన విశిష్ట వ్యక్తి ఈమె ఒక్కరే కావటం గమనార్హం.తన గళంతో ఎన్నో అద్భుతాలు సృష్టించి, కోట్లాది మంది అభిమానులను సంపాదించకున్న లతా మంగేష్కర్.. కె.ఎల్ సైగల్ పాటలకు వీరాభిమాని. 1962లో లతా మంగేష్కర్‌పై స్లో పాయిజన్‌ను ప్రయోగించారు. దీనివల్ల ఆమె దాదాపు 3 నెలల పాటు మంచం పట్టారు. ఆ విష ప్రయోగం చేసిందెవరో ఇప్పటికీ తేలలేదు. 2022 ఫిబ్రవరి 6న ముంబై బ్రీచ్ క్యాండీ ఆస్పత్రిలో లతా మంగేష్కర్ కరోనా అనంతర ఆరోగ్య సమస్యలకు చికిత్స పొందుతూ కన్నుమూసారు. చనిపోయేనాటికి ఆమె వయస్సు 92 సంవత్సరాలు.ఆమె జ్ఞాపకార్థం కేంద్ర ప్రభుత్వం రెండు రోజులు 2022 ఫిబ్రవరి 6, 7 తేదీలు సంతాప దినాలను ప్రకటించింది.

# అవినీతిని బయటపెట్టినందుకు ఐపీఎస్ పై హత్యాయత్నం

చెన్నై, ఫిబ్రవరి 5, (న్యూస్ పల్స్) ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగ నియామకాల్లో జరిగిన అక్రమాలను వెలుగులోకి తీసుకొచ్చిన సీనియర్ మహిళా ఐపీఎస్ అధికారిణిపై హత్యాయత్నం సంచలనంగా మారింది. తనను హతమార్చేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తూ ఆమె డీజీపీకి రాసిన లేఖ వెలుగులోకి రావడంతో తీవ్ర కలకలం సృష్టిస్తోంది. తమిళనాడు జరిగిన ఈ ఘటనపై రాజకీయ దుమారం రేగుతోంది. డీజీపీ శంకర్ జివాల్‌కు అడిషినల్ డీజీపీ కల్పనా నాయక్ రాసిన లేఖ ప్రస్తుతం వైరల్ అవుతోంది. గతేడాది జులై 29న చెన్నై నగరంలోని తన కార్యాలయం మంటల్లో కాలిబూడిదయ్యిందని, ఇది ప్రమాదవశాత్తూ జరిగింది కాదని ఆ లేఖలో ఏడీజీపీ పేర్కొన్నారు.తనను లక్ష్యంగా చేసుకుని జరిగిన హత్యాయత్నంగా అనుమానిస్తున్నట్లు ఆమె ఆరోపించారు. పోలీసు శాఖలో ఎస్ఐలు, కానిస్టేబుళ్లు, జైలువార్డెన్లు, ఫైర్ సిబ్బంది ఉద్యోగాల భర్తీలో జరిగిన అవకతవకలను బయటపెట్టిన కొద్ది రోజులకే ఈ ఘటన జరిగిందని సీనియర్ ఐపీఎస్ అధికారిణి లేఖలో తెలిపారు. కోర్టు ఉత్తర్వులను అధిగమించి ఎంపిక ప్రక్రియను అడ్డుకుని.. దానివల్ల జరగబోయే అప్రతిష్ట నుంచి రాష్ట్ర ప్రభుత్వాన్ని కాపాడానని చెప్పారు. అదే తన ప్రాణాలకు ముప్పు తెచ్చిపెట్టిందని కల్పనా నాయక్ ఆందోళన వ్యక్తం చేశారు. ఘటన జరిగిన రోజున కొద్ది నిమిషాలకు ముందు కార్యాలయానికి తాను వెళ్లుంటే ప్రాణాలు పోగొట్టుకునేదాన్ని అని చెప్పారు. ఉద్యోగాల ఎంపిక తన ఆమోదం లేకుండానే జరిగినట్లు ఆమె ఆరోపించారు.ఓ సీనియర్ పోలీసు అధికారి ప్రాణాలకే భద్రత లేనప్పుడు, సాధారణ పోలీసుల పరిస్థితి ఏంటి? అని నాయక్ ప్రశ్నించారు. ప్రమాదం జరిగిన 15 రోజుల తర్వాత ఆగస్టు 15న తాను డీజీపీకి లేఖ రాశానని, దాని ప్రతులను హోంశాఖ కార్యదర్శి, చెన్నై పోలీస్ కమిషనర్‌కు కూడా పంపినట్లు చెప్పారు. తనను లక్ష్యంగా చేసుకుని జరిగిన హత్యాయత్నంపై విచారణ జరపాలంటూ ఆరునెలల కిందటే ఆదేశించినప్పటికీ నివేదిక ఇంకా బయటపెట్టలేదన్నారు.అటు, ఏడీజీపీ కల్పనా నాయక్ ఆరోపణలపై డీజీపీ వివరణ ఇచ్చారు. ఆమె ఆఫీసులో చోటుచేసుకున్న అగ్ని ప్రమాదం వెనుక ఎలాంటి కుట్రలు లేవన్నారు. ఆ సంఘటన ప్రమాదంగానే భావిస్తున్నామని డీజీపీ శంకర్ జివాల్ తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే డీజీపీ ఆఫీసులో ఆమె ఫిర్యాదు చేశారని, దీనిపై ఎగ్మూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారని వివరించారు. ఫోరెన్సిక్, అగ్నిమాపకశాఖ నిపుణులు, విద్యుత్ శాఖ అధికారుల ఘటనా స్థలిలో ఆధారాలు సేకరించినట్లు పేర్కొన్నారు.అటు, ఏడీజీపీ లేఖపై మాజీ సీఎం, ప్రతిపక్షనేత ఎడిప్పాడి పళనిసామి స్పందిస్తూ.. ఉద్యోగ నియమాకాల్లో అవినీతిని బట్టబయలు చేసిన ఓ సీనియర్ ఐపీఎస్ అధికారిణిపై హత్యాయత్నం జరగడం(గ్భ్రాంతికి గురిచేసిందని అన్నారు. దీనిపై ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఏం చర్యలు తీసుకుంటారని ప్రశ్నించారు. దీనిపై మద్రాసు హైకోర్టు న్యాయమూర్తితో జ్యుడీషియల్ విచారణ జరిపించాలని పీఎంకే అధినేత ఎస్ రాందాస్ డిమాండ్ చేశారు.

# అక్రమవలసదారులను పంపించేయండి

గౌహాతి, ఫిబ్రవరి 5, (న్యూస్ పల్స్) అస్సాం రాష్ట్ర ప్రభుత్వంపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ముఖ్యంగా రాష్ట్రంలోకి అక్రమంగా చొరబడ్డ వారిని వారి స్వస్థలాలకు పంపించి వేయకుండా చాలా కాలంగా నిర్బంధించడం పట్ల ఫైర్ అయింది. వారందరినీ తిరిగి పంపించేందు కోసం శుభ ముహూర్తం కోసం వేచి చూస్తున్నారా అంటూ వ్యంగ్యాస్త్రాలు విసిరింది. వెంటనే వారందరినీ వారి స్వస్థలాలకు పంపించి వేయమంటూ ఆదేశాలు జారీ చేసింది. అందుకోసం రెండు వారాల సమయం కూడా కేటాయించింది. అస్సాం సహా మరికొన్ని రాష్ట్రాల్లోకి విదేశాల నుంచి అనేక మంది వలసగా వస్తున్నారు. ఇటీవల కాలంలో అక్రమ చొరబాట్లు ఎక్కువ కాగా.. అస్సాం సర్కారు చర్యలు చేపట్టింది. ఈక్రమంలోనే మొత్తం 270 మంది అక్రమ వలసదారులను అరెస్ట్ చేసింది. ఆపై వారిని నిర్బంధ కేంద్రాల్లో బంధించింది. అయితే గతేడాది డిసెంబర్ 9వ తేదీన ఇందులో అనేక మందిని వారి స్వస్థలాలకు పంపించి వేసింది. కానీ 63 మందిని మాత్రం అలాగే ఉంచింది. ఇప్పటికీ వీరంతా నిర్బంధ కేంద్రాల్లోనే ఉంటున్నారు. దీనిపై ఇప్పటికే సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు అయిందిఅక్రమంగా అస్సాం రాష్ట్రంలోకి ప్రవేశిస్తున్న వారిని దేశాలకు పంపాలంటూ వచ్చిన పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం నేడు విచారణ చేపట్టింది. ఈక్రమంలోనే సుప్రీం కోర్టు అస్సాం రాష్ట్ర సర్కారుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎవరైనా దేశంలోకి అక్రమంగా ప్రవేశించారని తెలిసిన వెంటనే వారిని తిరిగి వారి స్వస్థలాలకు పంపించి వేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించింది. అలాగే నిర్బంధంలో ఉన్న విదేశీయులను వారి దేశాలకు పంపమని చెబితే.. వారు చిరునామా తెలియదని చెప్పి.. తరలింపు ప్రక్రియ ప్రారంభించడానికి నిరాకరిస్తున్నారంటూ మండి పడింది.చిరునామాలు తెలియవనే కారణంతో వారిని జీవితాంతం నిర్బంధ కేంద్రాల్లోనే ఉంచలేము కదా అంటూ అస్సాం సర్కారుకు తెలిపింది. వారికి వారి చిరునామాలు తెలిసిన తెలియకపోయినా.. అవి మనం పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం లేదని న్యాయస్థానం తేల్చి చెప్పింది. చొరబాటు దార్లను పంపడం కోసం మీరేమీ ముహూర్తం చూడడం లేదు కదా అంటూ ప్రశ్నించింది. అలాగే నిర్బంధ కేంద్రాల్లో ఉంచిన 63 మంది విదేశీయులను రెండు వారాల్లోగా పంపించి వేయాలంటూ జస్టిస్ అభయ్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం తెలిపింది.

# ప్యారానగర్ లో అర్ధరాత్రి హైడ్రామా





**సంగారెడ్డిప్రజాబలం ప్రతినిధి:** జిల్లా ప్యారానగర్ లో నూతనంగా నిర్మిస్తున్న డంపుయార్డు విషయంపై గుమ్మడిదల మండలానికి చెందిన కాంగ్రెస్, బిఆర్ఎస్ ఇరుపార్టీల నాయకులని పోలీసులు అర్ధరాత్రి అరెస్ట్ చేసారు. జీహెచ్ఎంసి కి చెందిన వందల టిప్పర్లతో ప్యారానగర్ లో అర్ధరాత్రి డంపూయార్డు నిర్మాణపనులను అధికార యంత్రాంగం చకచకా నడిపించింది. పోలీసులు ఎలాంటి అల్లర్లు కాకుండా ముందస్తు అరెస్టులు చేసి,భారీగా బందోబస్తూ ఏర్పాటు చేసారు. ఒకవైపు అరెస్టులు, మరోవైపు డంపూయార్డు పనులతో అర్ధరాత్రి ప్యారానగర్,నల్లవల్లి గ్రామప్రజలు ఉలిక్కిపడ్డారు. మొదటి నుండి డంపూయార్డు నిర్మాణానికి వ్యతిరేకంగా స్థా నినాదాలు చేస్తున్నారు. ప్యారానగర్ లో డంపూయార్డు నిర్మానాలు చేపట్టవద్దంటూ గతంలోనే ధర్నాలు,రాస్తో రోకోలు చేస్తూ,అటూ అధికారులకు,ఇటూ రాజకీయ నాయకులకు కలిసి గుమ్మడిదల మండలానికి సంబందించిన ఇరుపార్టీల నాయకులు,ప్రజలు వినతి పత్రాలు ఇచ్చారు. గతప్రభుత్వం డంపూయార్డు నిర్మాణాలకు అన్ని అనుమతులు ఇవ్వడంతో,ఈ ప్రభుత్వం అమలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది.

# కొత్తగూడెం ఎయిర్ పోర్టుకు లైన్ క్లియర్

**ఖమ్మంప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 5,** దేశవ్యాప్తంగా 120 కొత్త విమానాశ్రయాలను ఏర్పాటు చేయబోతున్నట్టు.. తాజా బడ్జెట్‌లో కేంద్రం స్పష్టం చేసింది. దీంతో కొత్తగూడెంలో ఎయిర్‌పోర్టు నిర్మాణంపై ఆశలు బలపడుతున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలోనే దీని నిర్మాణానికి అడుగులు పడే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఇటు తెలంగాణ ప్రభుత్వం కూడా దీనిపై దృష్టి పెట్టింది. దీనికి సంబంధించిన ముఖ్యమైన అంశాలు ఇలా ఉన్నాయి.ఎయిర్‌పోర్టు స్థల పరిశీలనకు తెలంగాణ ప్రభుత్వం రూ.38లక్షలు మంజూరు చేసింది. ఇటీవలే టెక్నో ఎకనామిక్ ఫీజిబిలిటీ సర్వే పూర్తయ్యింది..కొత్తగూడెం జిల్లా కేంద్రానికి సమీపంలోని రామవరం- గరీబ్‌పేట గ్రామాల మధ్య ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం భూమిని కేటాయించింది. చుంచుపల్లి, కొత్తగూడెం, సుజాతనగర్ మండలాల్లో ఈ ప్రాంతం విస్తరించి ఉంది.ప్రభుత్వం ప్రతిపాదించిన స్థలాన్ని ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు ఇటీవల పరిశీలించారు. కేంద్ర బృందం పర్యటనతో ఈ ప్రాంత వాసుల్లో ఆశలు చిగురిస్తున్నాయి.గతంలో కూడా ఈ ప్రాంతంలోని లక్ష్మీదేవిపల్లి మండలం పునుకుడుచెలక, పాల్వంచ మండలం గుడిపాడు- బంగారుజాల మధ్య ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు పలుమార్లు సర్వే చేశారు. కానీ కేంద్రం నుంచి సానుకూల స్పందన రాలేదు.ఎయిర్‌పోర్టు నిర్మాణం కోసం ప్రభుత్వం 954 ఎకరాలు కేటాయించింది. దీంట్లో కేవలం 200 ఎకరాలు మాత్రమే ప్రజల నుంచి తీసుకోవాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు. మిగతాది ప్రభుత్వ భూమే అని వివరిస్తున్నారు.ఈ ప్రాంతంలో ఎయిర్‌పోర్టు నిర్మాణానికి అవరోధాలు లేవు. ముఖ్యంగా చెరువులు, కుంటలు, గుట్టలు వంటివి లేకపోవటం కలిసొచ్చే అంశం అని జిల్లా అధికారులు చెబుతున్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్రస్తుతం ప్రతిపాదించిన ప్రాంతం నాలుగు రాష్ట్రాలు తెలంగాణ, ఏపీ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో ఉంది. కొత్తగూడెం, పాల్వంచ, మణుగూరు, సారపాక తదితర పారిశ్రామిక ప్రాంతాలకు ఎయిర్‌పోర్టు నిర్మాణంతో రాకపోకలు పెరుగుతాయని అధికారులు భావిస్తున్నారు.సుజాతనగర్ మండలంలో 197, కొత్తగూడెంలో 750,

# 58: 42 వాటానే... తేల్చి చెప్పిన కేంద్రం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5, (న్యూస్ పల్స్) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు విడిపోయి దశాబ్ద కాలం దాటింది. అయినా సరే రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఆస్తులు, అప్పుల పంపకాల ప్రక్రియ ఇంకా పూర్తికాలేదు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014లోని షెడ్యూల్ 9, 10లో ఉన్న సంస్థల విభజన విషయంలోనే రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఎడతెగని పేచీ నెలకొంది. రాష్ట్రాలు, విభజన వ్యవహారాలపై నోడల్ ఏజెన్సీగా వ్యవహరించే కేంద్ర హోంశాఖ ఈ అంశంపై పలుమార్లు అనేక సమావేశాలు నిర్వహించినా ఫలితం లేకపోయింది.కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ అధ్యక్షతన హైలెవెల్ సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరీ కే. విజయానంద్, తెలంగాణ చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి సహా రెండు రాష్ట్రాల నుంచి ఉన్నతాధికారులు ఈ భేటీలో పాల్గొన్నారు. సుదీర్ఘంగా సాగిన ఈ సమావేశంలో ఆస్తులు, అప్పుల పంపకాల విషయంలో పట్టువిడుపు ధోరణి ప్రదర్శించాలని రెండు తెలుగు రాష్ట్రాలకు కేంద్రం హితవు పలికింది. మొండిగా వ్యవహరిస్తే ఫలితం లేదని, కోర్టుకు వెళ్లినా జాప్యం తప్ప మరేమీ ఉండదని సుతిమెత్తగా మొట్టికాయలు వేసింది. తదుపరి సమావేశం నాటికి షెడ్యూల్ 9, 10లో పొందుపరిచిన సంస్థల విభజన విషయంలో లీగల్ ఒపీనియన్‌తో రావాలని, వాటి పంపకాలకు సిద్ధంగా ఉండాలని సూచించింది. సమన్వయం, ఏకాభిప్రాయం, పట్టువిడుపు ధోరణితోనే అపరిష్కృత అంశాలకు పరిష్కారం వెతకాలని కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ సూచించారు.రాష్ట్రాల విభజన అన్నాక ఉమ్మడి ఆస్తులు, అప్పులను కూడా పంచుకోవాల్సి ఉంటుందన్న విషయం అందరికీ తెలిసిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను ప్రస్తుత ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలుగా విభజించే క్రమంలో ఆస్తులు, అప్పులు, ఉద్యోగుల విభజన వంటి అంశాల్లో జనాభా దామాషా నిష్పత్తిని అనుసరించారు. అంటే రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న జనాభా ప్రకారం 58:42 నిష్పత్తిలో.. అంటే 58 శాతం వాటా ఆంధ్రప్రదేశ్‌కు, 42 శాతం వాటా తెలంగాణకు దక్కేలా ప్రతిపాదనలు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలోని ప్రభుత్వ విభాగాలు, ప్రభుత్వ రంగ సంస్థలు, ఉద్యోగులు, రాష్ట్రంలో ఉన్న ఉమ్మడి ఆస్తులు, రాష్ట్రం వెలుపల ఉన్న ఉమ్మడి ఆస్తులు, విద్యా సంస్థలు, ఉమ్మడి రుణాలు వంటి అనేకాంశాలను ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014లో పొందుపరిచి, వాటిని ఎలా విభజించుకోవాలో సూచించారు. ఈ ప్రకారం ఇప్పటికే అనేక ప్రభుత్వ విభాగాలు, వాటిలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులు, ఉమ్మడి నిధులు వంటివన్నీ విభజించుకుని పదేళ్లుగా ఎవరికి వారు పరిపాలన చేసుకుంటున్నారు.అయితే విభజన చట్టంలోని షెడ్యూల్ 9, 10లో పొందుపరిచిన ప్రభుత్వ సంస్థలు, కార్పొరేషన్ల విభజన విషయంలోనే రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కుదరడం లేదు. ఈ రెండు షెడ్యూళ్లలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆగ్రో ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ వేర్ హౌజింగ్ కార్పొరేషన్ వంటి పదుల కొద్ది సంస్థలు ఉన్నాయి. వీటిలో చాలా సంస్థల విభజన పూర్తయినప్పటికీ.. రెండు షెడ్యూళ్లలో పొందుపరిచిన సుమారు 20 సంస్థల విభజన విషయంలోనే పేచీ నెలకొంది. వివాదాస్పదంగా ఉన్న సంస్థల్లో మర్రి చెన్నారెడ్డి హ్యూమన్ రిసోర్సెస్ ఇన్‌స్టిట్యూట్, తెలుగు అకాడమీ, ఆంధ్రప్రదేశ్ పోలీస్ అకాడమీ వంటి సంస్థలు ఉన్నాయి. వీటి పరిష్కారం కోసం షీలా బెడె నేతృత్వంలో కేంద్రం ఒక కమిటీని ఏర్పాటు చేసి విస్తృత సంప్రదింపుల తర్వాత కొన్ని సిఫార్సులు కూడా చేసింది. అయినా సరే.. రెండు రాష్ట్రాలు తమ వైఖరి విషయంలో మొండిపట్టుతో ఉన్నాయి.చాలా సంస్థలు హైదరాబాద్ కేంద్రంగా ఉండడంతో వాటికి సంబంధించిన స్థిరాస్తులు సైతం తెలంగాణ భూభాగంలోనే ఉన్నాయి. వీటితో పాటు ఎక్స్‌టర్నల్ ఎయిడెడ్ ప్రాజెక్ట్, కార్పొరేషన్లను విభజించే క్రమంలోనే పేచీ ఏర్పడుతోంది. ఆస్తుల్లో ఎక్కువ వాటా, అప్పుల విషయానికి వచ్చేసరికి తమకు సంబంధం లేదు అన్నట్టుగా రెండు రాష్ట్రాలు ప్రవర్తిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ వైఖరిపైనే కేంద్ర హోంశాఖ అసహనంగా ఉంది. అందుకే హైలెవెల్ మీటింగ్‌లో పట్టువిడుపులు, ఇచ్చిపుచ్చుకొనే ధోరణి ప్రదర్శించాలని హితవు పలికింది.

# 13న బిగ్ మీటింగ్...

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5, అమెరికా నూతన అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, ప్రధాని మోదీ బిగ్ మీటింగ్‌కు రంగం సిద్ధం అవుతోంది. ఫిబ్రవరి 12 నుంచి 14వరకు అమెరికాలో మోదీ పర్యటించనున్నట్లు తెలుస్తోంది. వైట్‌హౌస్‌లో 13వ తేదీన ట్రంప్‌తో మోదీ భేటీ అవుతారు. అక్రమ వలసదారులు, వీసాలు, సుంకాలపై మోదీ, ట్రంప్ మధ్య చర్చలు జరిగే అవకాశం ఉంది. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత, ఫస్ట్ టైమ్ ఆయనతో మన ప్రధాని మోదీ సమావేశంఅమెరికా నూతన అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, ప్రధాని మోదీ బిగ్ మీటింగ్‌కు రంగం సిద్ధం అవుతోంది. ఫిబ్రవరి 12 నుంచి 14వరకు అమెరికాలో మోదీ పర్యటించనున్నట్లు తెలుస్తోంది. వైట్‌హౌస్‌లో 13వ తేదీన ట్రంప్‌తో మోదీ భేటీ అవుతారు. అక్రమ వలసదారులు, వీసాలు, సుంకాలపై మోదీ, ట్రంప్ మధ్య చర్చలు జరిగే అవకాశం ఉంది. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత, ఫస్ట్ టైమ్ ఆయనతో మన ప్రధాని మోదీ సమావేశం అవుతున్నారు.అమెరికాకు రెండోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్‌కి ప్రధాని మోదీ ఫోన్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రెండు దేశాల సంబంధాలపై ఇద్దరు నేతలు మాట్లాడుకున్నారు. రెండు దేశాల మధ్య పరస్పర ప్రయోజనకరమైన.. విశ్వాసపూరిత భాగస్వామ్యానికి- భారత్ కట్టుబడి ఉందని ట్రంప్‌కు తెలిపారు మోదీ. భారత్-అమెరికా ప్రజల సంక్షేమానికి, ప్రపంచ శాంతి సౌభాగ్యాల కోసం కలసి పనిచేద్దామని ట్రంప్‌కు వివరించారు మోదీ.మోదీ, ట్రంప్ చర్చలపై వైట్‌హౌస్ అధికారిక ప్రకటన చేసింది. మోదీని అమెరికా పర్యటనకు ఆహ్వానించడంపై ఈ ఫోన్‌కాల్‌లో చర్చ జరిగిందని తెలిపింది. అలాగే రెండుదేశల మధ్య పరస్పర సహకారం పెంపొందించుకోవడంపై ట్రంప్, మోదీ మధ్య చర్చ జరిగిందని అమెరికా అధ్యక్ష కార్యాలయం ఆ ప్రకటనలో వివరించింది. దీంతోపాటు అమెరికా తయారుచేసిన ఆయుధాల కొనుగోళ్లను పెంచాల్సిన అవసరాన్ని భారత్‌కు విజ్ఞప్తి చేసినట్లు వైట్‌హౌస్ తెలిపింది. పారదర్శకమైన ద్వైపాక్షిక వాణిజ్య బంధాన్ని పెంచాలని కూడా మోదీని ట్రంప్ కోరారు. మరోవైపు రెండుదేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యంపై చర్చ జరిగింది. ఈ ఏడాది తొలిసారి భారత్‌లో క్వాడ్ సదస్సు నిర్వహణపై మోదీ, ట్రంప్ ఈ ఫోన్‌కాల్‌లో చర్చించారని వైట్‌హౌస్ వివరించింది.అయితే ఇప్పటికే అక్రమ వలసదారులపై అమెరికా కొరడా ఝుళిపించింది. అక్రమ వలసలపై మోదీ, సరైన నిర్ణయం తీసుకుంటారని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఈ మొత్తం పరిణామాల నేపథ్యంలో ట్రంప్- మోదీ బిగ్ మీటింగ్‌లో ఏం జరుగుతుందన్నది ఆసక్తిగా మారింది.

## వైరా మండలం లో మిగిలిన ధాన్యం కొనుగోలు చేయాలి

### రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు ఆదేశించినా కొనుగోలు లేదు

### రైతులు నిరసన



వైరా మండలం లో విప్పలమడక, సిరిపురం గ్రామాలలో మిగిలిన ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు నిరసన వ్యక్తం చేశారు.

చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అని మంత్రులు ప్రకటించిన అధికారులు కొనుగోలు చేయడం లేదని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. మంగళవారం వైరా మండలం విప్పల మడక గ్రామం లో ధాన్యం రాశులు వద్ద రైతులు నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం రాసులు జనవరి 31 వరకు కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది చివరి తేదీ గడువు కంటే నాలుగు రోజుల ముందుగానే కొనుగోలు నిలుపుదల చేశారు అని అన్నారు. వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో వరి నాట్లు అలస్యం కావడం వల్ల వరి కోతలు జనవరి రెండవ వారం లోకూడా జరిగాయి అని అన్నారు. మిగిలిన ధాన్యం కొనుగోలు సమస్య పై జిల్లా కలెక్టర్, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ దృష్టి కి రైతులు తీసుకువచ్చారు అని ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా అధికారులను రెవెన్యూ మంత్రి అందేశించిన ధాన్యం కొనుగోలు జరగడం లేదని అన్నారు ,మరో వారం రోజులు ధాన్యం కొనుగోలు గడువు ఇచ్చినట్లయితే కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఆరబెట్టిన ధాన్యం కొనుగోలు పూర్తి అవుతుంది అన్నారు, ఈ కార్యక్రమంలో విప్పలమడక మాజీ సర్పంచ్లు పారుపల్లి కృష్ణారావు, తుమ్మల జాన్ పాపయ్య, రైతు సంఘం మండల అధ్యక్షులు మేడా శరబంధి, ఎస్ కె జానిమియా, నీటి సంఘం మాజీ అధ్యక్షులు కొల్లా వెంకటేశ్వరరావు, రుద్రాక్షల వెంకటయ్య, దేవభక్తిని అర్జున్ రావు, భద్రయ్య, మురళి, సాంబశివరావు, రామారావు, పుల్లారావు, రైతులు పాల్గొన్నారు

# కంట్లో నలుసుగా మారిన తీన్మార్ మల్లన్న

**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 5,** కాంగ్రెస్ ఎమ్మెల్సీ, తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ స్వపక్షంలో విపక్షంలా మారాడు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అప?పటి సీఎం కేసీఆర్‌పై విమర్శలు చేయడం, నాటి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడం ద్వారా వెలుగులోఁరి వచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప మెజారిటీతో ఓడిపోయారు. తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం పలుమార్లు తీన్మార్ మల్లన్నను అరెస్టు చేయించింది. దీంతో ఆయన బీజేపీలో చేరారు. తర్వాత బయటకు వచ్చి 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీనియర్లను కాదని తీన్మార్ మల్లన్నకు టికెట్ ఇచ్చి గెలిపించింది. కానీ, ఇప్పుడు సొంత పార్టీపైనే విమర్శలు చేస్తూ నిత్యం వార్తల్లో నిలుస్తున్నారు. రెండు రోజుల క్రితం వరంగల్‌లో నిర్వహించిన బీసీల సభకు హాజరై రెడ్డి సమాజికవర్గంపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఇక తాజాగా కుల గణన నివేదికను తప్పు పట్టారు. లైవ్‌లోనే కులగణన పత్రాలను తగులబెట్టారు. అంతే కాకుండా బీసి కులగణన సర్వే రిపోర్ట్ ని ఉచ్చ పోసి తగల పెట్టాలంటూ హాట్ కామెంట్స్ చేశారు. ఇది రెండ్లు ఆడుతున్న డ్రామా అంటు మండిపడ్డారు. దీనికి సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. కాంగ్రెస్ ఓబీసీ సెల్ ఆధ్వర్యంలో కుల గణనపై ఒకవైపు సంబరాలు జరుగుతున్నాయి. తీన్మార్ మల్లన్న మాత్రం సర్వేకు వ్యతిరేకంగా మాట్లాడారు. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కులగణనపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న?తాజాగా కులగణనపై తీవ్ర వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి.ఓ యూట్యూబ్ చానెల్‌లో లైవ్‌లో కుల గణన నివేదికపై మాట్లాడని మల?లన్న చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి. కుల గణన పూర్తిగా బోగస్ అని మండిపడ్డారు. అది జానారెడ్డి సర్వే అని హాట్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ చేసిన సర్వే వంద శాతం కరెక్ట్ అని తెలిపారు. కాంగ్రెస్ కులగణన రిపోర్టును ఉచ్చపోసి తగలబెట్టాలని దారుణంగా వా?యక్యానించారు. ఉచ్చపోస్తే కాలదు కాబట్టి వట్టిగా తగలబెడుతున్నానని లైవ్‌లోనే కాల్చారు. తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలలెవరూ స్పందించలేదు. అంతా మౌనం వహిస్తున్నారు.



నాలుక మడత...

జర్నలిస్టుగా.. యూ ట్యూబ్ ఛానల్ ఓనర్ గా తీన్మార్ మల్లన్న తెలుగు రాష్ట్రాల్లో ఓ సంచలనం.. స్వతంత్రంగా ఎమ్మెల్సీగా పోటు చేసి.. నాటి అధికార భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ అభ్యర్థి రాజేశ్వర్ రెడ్డికి చుక్కలు చూపించాడు. ఆ తర్వాత తన ప్రయోజనాలకు అనుగుణంగా భారతీయ జనతా పార్టీలో చేరాడు. కొంతకాలానికి అందులో నుంచి బయటికి వచ్చాడు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరాడు.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించాడు. ఎమ్మెల్సీగా ఎన్నికైనప్పటికీ తీన్మార్ మల్లన్న ఏనాడు కూడా కాంగ్రెస్ పార్టీ వాయిస్ వినిపించలేదు. తన సొంత యూట్యూబ్ ఛానల్ లో తన వాయిస్ మాత్రమే వినిపించాడు. అవసరమైతే అధికార కాంగ్రెస్ పార్టీని విమర్శించడానికి కూడా వెనుకాడడం లేదు.. ఆమధ్య కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేయడంతో.. సొంత పార్టీ నాయకులే తీన్మార్ మల్లన్న పై విరుచుకుపడ్డారు. అయినప్పటికీ తీన్మార్ మల్లన్న తన తీరు మార్చుకోలేదు. పైగా ఇటీవల నిర్వహించిన బీసీ సభలో ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఓ సామాజిక వర్గంపై కూడా తీవ్రంగా మండిపడ్డారు.. ప్రస్తుతం కొనసాగుతున్న రేవంత్ రెడ్డి చివరి రెడ్డి ముఖ్యమంత్రి అని జోస్యం చెప్పారు. 2028 లో ఖచ్చితంగా బీసీ వ్యక్తి ముఖ్యమంత్రి అవుతారని.. తీన్మార్ మల్లన్న స్పష్టం చేశాడు. ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రకంపనలు సృష్టించాయి. ముఖ్యంగా ఓ సామాజిక వర్గాన్ని టార్గెట్ చేస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు సంచలనం కలిగించాయి..కెసిఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు.. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మల్లన్న తీవ్రస్థాయిలో విమర్శలు చేసేవాడు. అయితే అనూహ్యంగా ప్రస్తుత ప్రభుత్వం చేసిన సమగ్ర సర్వేను మల్లన్న విమర్శించాడు. ఆ సర్వే జరిగిన తీరు సహేతుకంగా లేదని మండిపడ్డాడు. అయితే కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఎన్నికైన తొలి రోజుల్లో సమగ్ర సర్వేను నిర్వహించారు. ఆ సర్వే ఎలాంటి ఫలితాలు ఇచ్చిందో తెలియదు కాని.. ఆ సర్వేను నూటికి నూరు శాతం కరెక్ట్ అని తీన్మార్ మల్లన్న వ్యాఖ్యానించారు. అయితే మంగళవారం నాటి మండలి సమావేశంలో తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ.. నాటి కెసిఆర్ ప్రభుత్వ హయాంలో చేసిన సర్వేలో పందుల లెక్క ఎంత ఉందో చెప్పారు గానీ.. బీసీల లెక్క ఎంత ఉందో చెప్పలేదని నాలుక మడత పెట్టారు. కేవలం రోజు వ్యవధిలోనే మల్లన్న మాట మార్చడంతో సోషల్ మీడియాలో భారత రాష్ట్ర సమితి అనుకూల నెటిజన్లు ఓ ఆట ఆడుకుంటున్నారు. మల్లన్న తీరుపై మండిపడుతున్నారు. సోమవారం ఒక మాట.. మంగళవారం మరొక మాట.. ఇలా నాలుక మడత ఎందుకు పెడుతున్నావని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ నాయకుడికి మాటమీద నిలబడే సత్తా ఉండాలని.. కానీ తీన్మార్ మల్లన్న విద్యాధికుడైనప్పటికీ ఇలా వ్యవహరించడం సరికాదని దుయపడుతున్నారు. మరి దీనిపై తీన్మార్ మల్లన్న ఏ విధంగా స్పందిస్తారో చూడాల్సి ఉంది. అన్నట్టు తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా తప్పు పట్టడం విశేషం.

ఇక తెలంగాణ ప్రభుత్వం మంగళవారం అసెంబ్లీలో సమగ్ర సర్వేకు సంబంధించి వివరాలను ప్రకటించింది. ఈ జాబితాలో కులాల ఆధారంగా రిజర్వేషన్లు కల్పించాలని తీర్మానం చేసింది. దానిని పార్లమెంటుకు పంపించింది. దీనిపై శాసనసభలో చర్చ జరిగింది.ఈ చర్చలో తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలను మాజీ మంత్రి కేటీఆర్ ప్రముఖంగా ప్రస్తావించారు. ప్రభుత్వం నిర్వహించిన సర్వే మొత్తం డొల్ల అని.. సాక్షాత్తు వాళ్ళ పార్టీ ఎమ్మెల్సీ నే దీనిపై తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు. బీసీ జనాభా తగ్గిందని.. సర్వే చేసిన విధానం బాగోలేదని కేటీఆర్ అన్నారు.. అయితే దీనికి కౌంటర్ ఇవ్వలేక అధికార పార్టీ మల్ల గుల్లాలు పడింది.. ఇదే క్రమంలో తీన్మార్ మల్లన్న ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కారణమయ్యాడని.. సోషల్ మీడియాలో నాటి భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం చేసిన తప్పులను ఎండగట్టాడని.. ఇప్పుడు అదే తీన్మార్ మల్లన్న ప్రభుత్వానికి కంటగింపుగా మారాడని.. కాంగ్రెస్ పార్టీకి ఇబ్బందికర పరిస్థితులను తీసుకొస్తున్నాడని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది.. మరి దీనిపై తీన్మార్ మల్లన్న ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సి ఉంది. అన్నట్టు తీన్మార్ మల్లన్న బీసీ సభ తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఫోటోలను భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా విభాగం తెగ ప్రచారం చేస్తోంది. అయితే అవి పాత ఫోటోలు అని తీన్మార్ మల్లన్న టీం కౌంటర్ ఇస్తోంది.. మొత్తానికి ఇరు వర్గాల మధ్య ఆరోపణలు ప్రతీ ఆరోపణలతో సోషల్ మీడియా రచ్చ రచ్చ అవుతోంది.

# 10 స్థానాలకు ఉపఎన్నికలు... తప్పవా

హైదరాబాద్, ఫిబ్రవరి 5, తెలంగాణలో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచిన ఎమ్మెల్యేలు పది మంది తర్వాత పరిణామాలతో అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరినీ అనర్హులుగా ప్రకటించాలని బీఆర్ఎస్ నేతలు పోరాటం చేస్తున్నారు. అసెంబ్లీ స్పీకర్‌కు ముందుగా ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యేలు.. తర్వాత హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు స్పీకర్ త్వరగా నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. అయినా ఎలాంటి చర్యలు లేకపోవడంతో కేటీఆర్‌తోపాటు పలువురు సుప్రీ కోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం కీలక ఆదేశాలు జారీ చేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు నోటీసులు ఇవ్వాలని అసెంబ్లీ సెక్రెటరీని ఆదేశించింది. ఈ సందర్భంగా ఘాటు వ్యాఖ్యలు కూడా చేసింది. అనర్హతపై ఎప్పుడు నిర్ణయం తీసుకుంటారు.. ఎంతకాలం పడుతుందని ప్రశ్నించింది.సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు అసెంబ్లీ సెక్రెటరీ బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన పది మంది ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేశారు. పార్టీ ఫిరాయింపులపై లిఖిత పూర్వక సమాధానం ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే నోటీసుల్లో ఎప్పట ఇవరకు వివరణ ఇవ్వాలో పేర్కొనలేదని సమాచారం. మరోవైపు నోటీసులు అందుకున్న పది మంది ఎమ్మెల్యేలు తమకు గడువు కావాలని కోరినట్లు సమాచారం.ఇదిలా ఉండగా సుప్రీ కోర్టు తదుపరి విచారణను ఫిబ్రవరి 10వ తేదీకి వాయిదా వేసింది. ఈలోగా వివరణ ఇవ్వాలని నోటీసులు జారీ అయ్యాయి. నోటీసులు జారీ అయిన వారిలో దానం నాగేందర్, తెల్లాం వెంకట్రావు, కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, అరికెపూడి గాంధీ, కాలె యాదయ్య, గూడెం మహిపాల్‌రెడ్డి, సంజయ్‌కుమార్, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఉన్నారు.

నియోజకవర్గాల డెవలప్మెంట్ కోసం అంటూ పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరారు. ఒక పార్టీలో గెలిచిన ఎమ్మెల్యేలు ముఖ్యంగా ప్రతిపక్ష పార్టీల నుంచి అధికార పక్షంలోకి దూకడం సర్వసాధారణంగా జరిగే పరిణామే. ఈ కారణంగా ప్రభుత్వాలు పడిపోయి కొత్త ప్రభుత్వాలు వచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. లోక్ సభ ఎన్నికలకు ముందే బీఆర్ఎస్ నుంచి ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, గద్వాల్ ఎమ్మెల్యే క్రిష్ణ మోహన్ రెడ్డి, రాజేందర్ నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, శేరి లింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ కాంగ్రెస్ లో చేరారు. వీరు కాకుండా శాసన మండలి సభ్యులు (ఎమ్మెల్సీలు) భానుప్రసాద్, బస్వరాజు సారయ్య, దండె విఠల్, ఎంఎస్ ప్రభాకర్, యెగ్గె మల్లేషం, బొగ్గారపు దయానంద్ కూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.

పార్టీ ఫిరాయింపుల చట్టం ఏం చెబుతోంది?

ఒక రాజకీయ పార్టీ నుంచి ఎన్నికల్లో గెలిచాక, వివిధ కారణాలను సాకుగా చూపెట్టి మరో రాజకీయ పార్టీలో దూకడాన్ని అడ్డుకునేందుకు పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం తీసుకొచ్చారు. 1985లో రాజీవ్ గాంధీ ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలోనే 52వ రాజ్యాంగ సవరణ ద్వారా 10వ షెడ్యూలును చేర్చారు. అందులో 101, 102, 190, 191 ఆర్టికల్స్ లో పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం గురించి వివరంగా పేర్కొన్నారు. ఒక రాజకీయ పార్టీ బి ఫారంపై (పార్టీ ఎన్నికల గుర్తు) గెలిచి, మరో పార్టీలో చేరి, విప్ ను ధిక్కరించిన సందర్భాల్లో స్పీకర్ అనర్హత వేటు వేయొచ్చు. అయితే, దీనిని నుంచి బయట పడేందుకు మెజారిటీ రాజకీయ పార్టీలు తమ పార్టీలో చేరిన వారిని తమ ఖాతాలో వేసుకోకుండా వారి మద్దతును మాత్రం కూడగడుతుంటాయి. అంతే కాకుండా ఒక పార్టీకి చెందిన మొత్తం సభ్యుల్లో 2/3 వంతు సభ్యులు పార్టీ మారితే, దానిని విలీనంగా పరిగణిస్తారు. ఇలాంటి సందర్భాల్లో ఫిరాయింపుల నిరోధక చట్టం వర్తించదు.

నాటి టీఆర్ఎస్ చేసింది అదే

2014 ఎన్నికల్లో స్వల్ప మెజారిటీతో అధికారంలోకి వచ్చిన అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం టీడీపీ శాసనసభా పక్షాన్ని తమ పార్టీలో విలీనం చేసుకోవడం ద్వారా ఆ పార్టీకి చెందిన పదకొండు మంది ఎమ్మెల్యేల సంఖ్యను తమ ఖాతాలో వేసుకుంది. శాసనమండలిలోనూ ఇదే జరిగింది. టీడీపీకి చెందిన ఎమ్మెల్సీలు అప్పటి టీఆర్ఎస్ లో విలీనం అయ్యారు. 2018 శాసన సభ ఎన్నికల్లో రెండో సారి అధికారం చేపట్టిన బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పదిమంది ఎమ్మెల్యేలను పార్టీలోకి తీసుకుంది. రెండింట మూడొంతుల మంది ఎమ్మెల్యేలు ఇలా పార్టీ మారడంతో కాంగ్రెస్ శాసన సభాపక్షం, బీఆర్ఎస్ శాసన సభాపక్షంలో విలీనం జరిగినట్లు ప్రకటించారు. దీంతో ఫిరాయింపుల చట్టం వర్తించలేదు.పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ టీడీపీ, కాంగ్రెస్ ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకుని బలం పెంచుకున్నట్టే.., కాంగ్రెస్ సైతం అదే బాటలో ఉంది. బీఆర్ఎస్ కు చెందిన ఎమ్మెల్యేలను పార్టీలోకి తీసుకుంటోంది. కానీ, బీఆర్ఎస్ శాసన సభాపక్షాన్ని విలీనం చేసుకునేంత సంఖ్యలో ఎమ్మెల్యేలు ఇంకా కాంగ్రెస్ లోకి రాలేదు. బీఆర్ఎస్ నాయకత్వం ప్రధానంగా దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావులను టార్గెట్ చేసి స్పీకర్ కు ఫిర్యాదు చేసింది. వాస్తవానికి తమ పార్టీ ఎన్నికల గుర్తుపై గెలిచిన సభ్యుడు ఇతర పార్టీలోకి వెళ్లడాన్ని నిరిస్తూ ఫిర్యాదు చేస్తే, సదరు సభ్యుడిపై అనర్హత వేటు వేసే నిర్ణయాధికారం సభాపతి (స్పీకర్)కి ఉంటుంది.ఇప్పటికే ఈ ముగ్గురు ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ శాసన సభాపక్ష తరపున స్పీకర్ కు ఫిర్యాదు చేసినా ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడాన్ని సవాలు చేస్తూ బీఆర్ఎస్ హై కోర్టును ఆశ్రయించింది. పార్టీ మారిన సభ్యులపై చర్యలు తీసుకోవడంలో ఆలస్యం చేసినా, చర్యలు తీసుకోవడంలో విఫలమైనా కోర్టుల్లో సవాల్ చేసే వెసులుబాటును పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కల్పించింది. దీని ఆధారంగానే బీఆర్ఎస్ హై కోర్టును ఆశ్రయించగా, నాలుగు వారాల్లోగా నిర్ణయాన్ని ప్రకటించాలని, ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను స్పీకర్ ముందు ఉంచాలని శాసన సభా కార్యదర్శిని హైకోర్టు ఆదేశించింది.

## కొత్త కార్డులతో పెరిగిన బియ్యం కోట...

**కరీంనగర్‌ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 5,** తెలంగాణలో కొత్త రేషన్ కార్డులకు బియ్యం పంపిణీకి రంగం సిద్ధమైంది. గత నెలలో రాష్ట్ర వ్యాప్తంగా మండలానికి ఒక గ్రామం చొప్పున ఎంపిక చేసి గ్రామ సభల ద్వారా లబ్దిదారులకు కొత్త కార్డులు ఇచ్చారు. కార్డులను పొందిన వారందరికీ బియ్యం పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశించడంతో అందుకు అవసరమైన కోటాను ఆయా జిల్లాలకు కేటాయించింది.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని 63 మండలాలు, 14 పురపాలికలు, రెండు నగర పాలక సంస్థలు గ్రామ, వార్డు సభలు నిర్వహించి జాబితాలో ఉన్నవారి పేర్లను చదివి వినిపించారు. ఆ తర్వాత గతనెల 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా సంక్షేమ పథకాలను ప్రారంభించే లక్ష్యంతో మండలానికో గ్రామాన్ని ఎంపిక చేసి అర్హులుగా గుర్తించారు. ఉమ్మడి జిల్లాలోని 1,608 మందికి రేషన్ కార్డులు అందజేశారు. కొత్త కార్డుల్లో 9,663 యూనిట్లు (లబ్ధిదారులు) నమోదవగా ఈ నెల నుంచి వారికి బియ్యం పంపిణీ చేయనున్నారు.కొత్త కార్డుల్లోని లబ్దిదారులకు పంపిణీ చేసేందుకు ఉమ్మడి జిల్లాకు ఈ నెలలో 54.751 మెట్రిక్ టన్నుల బియ్యం కోటా పెరిగింది. మరోవైపు గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా అర్హులైన మిగతా లబ్దిదారులను గుర్తించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. కొత్త రేషన్ కార్డుల కోసం నాలుగు జిల్లాల్లో కలిపి 1,01,103 దరఖాస్తులు వచ్చాయి. అర్హులను గుర్తించే ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తి చేసి వచ్చే నెల నుంచి వారికి కూడా బియ్యం పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.కరీంనగర్ సివిల్ సప్లై అధికారి నర్సింగరావు మాట్లాడుతూ గత నెలలో మండలాని ఒక గ్రామంలో పంపిణీ చేసిన రేషన్ కార్డుల్లోని లబ్దిదారులకు ఈ నెల నుంచే బియ్యం పంపిణీ జరుగుతుందని చెప్పారు. వచ్చే నెలకు కార్డులు, లబ్దిదారుల సంఖ్య మరింత పెరుగుతుందన్నారు. రేషన్ కార్డుల జారీ, సభ్యుల పేర్లు చేర్చడం, అనర్హుల పేర్లు తొలగించడం నిరంతర ప్రక్రియ అని, అర్హులందరికి రేషన్ కార్డులు వస్తాయని చెప్పారు. పాత రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు చేర్చేందుకు మీ-సేవ కేంద్రాల్లో వేలాది మంది దరఖాస్తులు చేసుకున్నప్పటికి ఇంకా తమ లాగిన్లోకి రాలేదని, ఈ ప్రక్రియ ప్రారంభమైన వెంటనే నూతన సభ్యుల

## అనకాపల్లి జిల్లాలో విష వాయువు లీక్




అనకాపల్లి జిల్లాలో విష వాయువులు లీక్ కావడం మరోసారి కలకలం రేపింది. నక్కపల్లి హెటిరో డ్రగ్స్ కంపెనీలో విష వాయువు లీక్ అయింది. యూనిట్ 9లోని విషవాయువు లీకై సుమారు 12 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. బాధితులను ఆస్పత్రికి తరలించారు. ఘటన సమయంలో 20 మంది సిబ్బంది ఉన్నట్లు తెలుస్తోంది.

## చల్లటి బీరులో చెత్త,,,

**కరీంనగర్ ప్రజాబలం ప్రతినిధి:ఫిబ్రవరి 5,** కూల్ కూల్ బీరు అందుకున్నాడు. ఫ్రెండ్స్ తో కూర్చున్నాడు. సినిమా స్టైల్ లో బీరు సీసా ఓపెన్ చేశాడు. ఇంకేముంది అతని నాలుక రపరపమంది. ఒక చుక్క గొంతులో వేసుకున్నాడు. ఏదో టేస్ట్ తేడాగా ఉండడంతో, మళ్లీ సీసాలో చూశాడు, ఇంకేముంది పరుగుపరుగున వైన్స్ షాప్ వద్దకు చేరుకున్నాడు. పాపం అంతలోనే ఏం జరిగిందని అనుకుంటున్నారా.. అయితే ఈ కథనం చదవాల్సిందే.ఓ యువకుడు ఆశగా బీరు సీసా కొనుగోలు చేసి చివరకు ఖంగుతిని, ఏకంగా ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేసేవరకు వెళ్లాడు. అంతలా ఆ బీరు ప్రియుడికి కోపం రావడానికి పెద్ద కారణమే ఉంది. అయితే సదరు వైన్స్ షాపు యజమాని ఇచ్చిన సమాధానంతో ఆగ్రహం వ్యక్తం చేసిన యువకుడు ఫిర్యాదు వరకు వెళ్లాడు. ఎట్టకేలకు అధికారులు కూడ ఆ బీరులోని కాస్త సేకరించి శాంపిల్స్ కు పంపించేందుకు సిద్దమవుతున్నారుపెద్దపల్లి జిల్లా రంగం పల్లి లోని శ్రీ వెంకటేశ్వర వైన్స్ లో శ్రీనివాస్ అనే యువకుడు బీరు కొనుగోలు చేశాడు. స్నేహితులతో కలిసి తాగేందుకు సిద్ధమయ్యాడు. అంతలోనే బీరు లో ఉన్న చెత్తను గమనించి షాక్ కు గురయ్యాడు. అప్పటికే కొంత బీరు తాగిన యువకుడు స్థానిక వైన్స్ షాపు నిర్వాహకులను నిలదీశాడు.తమకు సంబంధం లేదని యాజమాని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారట. దీంతో శ్రీనివాస్, ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేశాడు. షాంపిల్ సేకరించి ల్యాబ్ పంపుతామని ఎక్సైజ్ అధికారులు తెలిపినట్లు సమాచారం. జిల్లాలో తరుచూ ఇలాంటి ఘటనలే చోటు చేసుకుంటుండగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని మద్యం ప్రియులు డిమాండ్ చేస్తున్నారు.ఒకటి కాదు రెండు కాదు ఇటీవల ఇలాంటి ఫిర్యాదులు కోకొల్లలు వస్తున్నాయని బీరు ప్రియులు ఆరోపిస్తున్నారు. మరి తయారీలో తేడా జరుగుతోందా? లేక మరెక్కడైనా తప్పు జరుగుతుందా అన్నది ఎక్సైజ్ శాఖ అధికారులు తేల్చాల్సి ఉంది. రానున్నది ఎండాకాలం. బీర్లకు గిరాకీ ఎక్కువ. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం కూడ, నాణ్యతా ప్రమాణాలు పాటించని బీర్ల యాజమానులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ వినిపిస్తోంది. ఇప్పటికైనా బీరు త్రాగే వారు తస్మాత్

## ఫ్రస్టేషన్ లో మావోయిస్టులు
## ఇన్ ఫార్మర్లను చంపేస్తున్న నేతలు

**వరంగల్, ఫిబ్రవరి 5ప్రజాబలం ప్రతినిధి:**గత కొన్ని నెలలుగా తగులుతున్న ఎదురు దెబ్బలకు మావోయిస్టులు పూర్తిగా ఆత్మరక్షణలో పడిపోయారు. ఒక విధంగా చెప్పాలంటే ఏం చేయాలో అర్థంకాని స్థితి లోకి వెళ్లిపోయారు. ఆ ఫ్రస్టేషన్ గత కొన్ని నెలలుగా సామాన్యులపై తీర్చుకుంటున్నారు. మావోయిస్టుల ఇన్‌ఫర్మేషన్ పోలీసులకు అందిస్తున్నారని అనుమానిస్తున్నారు. అందుకే అనుమానం ఉన్న వారందర్నీ కాల్చి చంపుతున్నారు. తాజాగా మావోయిస్టులు మరోసారి ఇన్‌ఫార్మర్ నెపంతో ఇద్దరు గిరిజనులను హతమార్చారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలోని టార్రెమ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ దుర్ఘటన జరిగింది. తమ వారిని చంపేందుకు వీళ్లు సహకరిస్తున్నారని మావోయిస్టులు ఈ హత్యలకు తెగపడ్డారు. తలాబ్ పారా బుడ్డి ప్రాంతంలో నివాసముండే కరమ్ రాజు (32), మద్వి మున్నా (27) అనే ఇద్దరు గిరిజనులను హత్య చేశారు. వీళ్లే తమ పార్టీకి చెందిన నేతలు ఉండే ప్రాంతాల సమాచారాన్ని పోలీసులకు అందిస్తున్నారనే నెపంతో ఈ దురాఘతానికి పాల్పడ్డారు. మద్వి మున్నా, కరమ్ రాజు ఇళ్లలోకి అర్ధరాత్రి చొరబడి మావోయిస్టులు పదునైన ఆయుధ్ధాలతో అతి కిరతకంగా గొంతు కోసి హత్య చేశారు. కుటుంబం సభ్యుల ముందే మావోయిస్టులు ఈ దారుణానికి పాల్పడ్డారు. తమ వారికి ఏ పాపం తెలియదు వదిలి పెట్టాలని వేడుకున్నా విడిచిపెట్టలేదు. వారు కాళ్లావేళ్ల పడినా కనికరించలేదు. హత్యలు చేసిన తర్వాత మావోయిస్టులు స్పాట్‌లో లేఖలు విడిచి పెట్టి వెళ్లారు. ఈ ఘటనతో బీజాపూర్ ఏజెన్సీ ప్రాంతం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. గిరిజనుల హత్యను పోలీసులు కూడా ధృవీకరించారు. ఘటనపై టార్రెమ్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. 2రోజుల వ్యవధిలోనే మావోయిస్టులు పోలీస్ ఇన్ ఫార్మర్ నెపంతో ముగ్గురిని హత్య చేశారు. ఆదివారం తెల్లవారు జామున మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా బహదూర్ ఘాట్ తాలుకలో మాజీ ఎంపిటీసీ మాడవ్వి (45) ని ఇలానే దారుణంగా హత్య చేశారు మావోయిస్టులు. పోలీస్ ఇన్ ఫార్మర్‌గా మారి దళాల సమాచారాన్ని పోలీస్‌కు అందిస్తున్నారని నెపంతో మాడవ్వి చితకబాది హత్య చేశారు. వరుస ఘటనలతో ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర దండకారణ్యంలో గిరిజన గూడేలు భయంతో వనికి పోతున్నాయి.వరుస ఎన్ కౌంటర్లలో మావోయిస్టులు


## రింగ్ రోడ్డుపై ఘోరం...మహిళ మృతి

తిరుపతి జిల్లా నాయుడుపేటవద్ద నాయుడుపేట నుండి తిరుపతికి ఇటీవల కొత్తగా నిర్మించిన.. రింగ్ రోడ్డుపై.. బుధవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. నాయుడుపేట రాజగోపాల్ పురానికి చెందిన.. ఓ కుటుంబం.. తిరుపతికి వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో.. నాయుడుపేట రింగ్ రోడ్డుపై ఆగి ఉన్న లారీని వీరు ప్రయాణిస్తున్న కారు వెనుక నుంచి ఢీకొనడంతో.. అందులో ప్రయాణిస్తున్న సొల్లేటి ప్రవీణ అనే మహిళ.. ఘటన స్థలంలోని మృతి చెందింది..మరికొంతమంది స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు.. మృతదేహాన్ని నాయుడుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు..

# సినిమా



## నెట్టింటిని హీటెక్కిస్తోన్న హీరోయిన్..



ప్రస్తుతం ఆమె పాన్ ఇండియా హీరోయిన్. హిందీలో వరుస సినిమాలతో స్టార్ డమ్ సొంతం చేసుకున్న ఈ బ్యూటీ సౌత్ ఇండస్ట్రీలో సత్తా చాటుతుంది. తెలుగులో ఫస్ట్ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. దీంతో టాలీవుడ్ లో వరుస ఆఫర్స్ అందుకుంటూ ఫుల్ బిజీగా ఉంది. తాజాగా క్రేజీ ఫోటోలతో నెట్టింటిని హీటెక్కిస్తోంది. ప్రస్తుతం పాన్ ఇండియా హీరోయిన్లలో ఆమె ఒకరు. నటిగా తొలి చిత్రంతోనే సూపర్ హిట్ అందుకుంది. విభిన్నమైన కథలు.. వైవిధ్యమైన పాత్రలతో బాలీవుడ్ ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. హిందీ, తెలుగులో వరుస సినిమాలతో బిజీగా ఉంది. తాజాగా ఆమె షేర్ చేసిన ఫోటోస్ నెట్టింట తెగ వైరలవుతున్నాయి. పైన ఫోటోను చూశారు కదా.. ఇంతకీ ఆమె ఎవరంటే.. ఆ బ్యూటీ మరెవరో కాదు.. హీరోయిన్ జాన్వీ కపూర్. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ పరం సుందరి అనే రొమాంటిక్ కామెడీ చిత్రంలో నటిస్తుంది. ఇందులో బీటౌన్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా హీరోగా నటిస్తున్నాడు. కొన్ని రోజులుగా ఈ మూవీ షూటింగ్ వేగంగా జరుగుతుంది. ఈ క్రమంలోనే తాజాగా జాన్వీ షేర్ చేసిన ఫోటో చూసి నెటిజన్స్ షాకవుతున్నారు. అందులో జాన్వీ ఎర్రగా కందిపోయి.. బొబ్బలొచ్చినట్లుగా కనిపిస్తుంది. ఇన్ స్టాలో జాన్వీ షేర్ చేసిన మిర్రర్ సెల్ఫీ ఈ సంగతిని బయటపెట్టింది. అందులో జాన్వీ సంథింగ్ స్పెషల్ గా కనిపిస్తుంది.. బర్న్స్ అంటూ క్యాప్షన్ రాసింది. దీంతో జాన్వీ ఫోటోస్ పై నెటిజన్స్ విభిన్నంగా రియాక్ట్ అవుతున్నారు.

## స్టార్ హీరోయిన్ పవిత్ర స్నానం..



ప్రపంచంలో అతి పెద్ద ఆధ్యాత్మిక వేడుకగా గుర్తింపు పొందిన ప్రయాగ్ రాజ్ మహా కుంభమేళా అప్రతిహతంగా కొనసాగుతోంది. దేశ విదేశాల నుంచి కోట్లాది మంది భక్తులు, సెలబ్రిటీలు ఈ వేడుక కోసం తరలిస్తున్నారు. త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించి పునీతులవుతున్నారు. ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్ మహా కుంభమేళాకు భక్తులు పోటెత్తుతున్నారు. సామాన్యులతో పాటు సినీ, క్రీడా, రాజకీయ ప్రముఖులు ఇక్కడకు వస్తున్నారు. త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. ముఖ్యంగా సినీ పరిశ్రమకు చెందిన నటీ నటులు పెద్ద ఎత్తున కుంభ మేళాను దర్శించుకుంటున్నారు. అనంతరం అక్కడి అనుభవాలను సోషల్ మీడియ వేదికగా అందరితో పంచుకుంటున్నారు. తాజాగా టాలీవుడ్ క్రేజీ హీరోయిన్ సంయుక్త మేనన్ మహా కుంభమేళాను దర్శించుకుంది. త్రివేణి సంగమంలో పవిత్ర స్నానం చేసింది. అనంతరం ఇందుకు సంబంధించి ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. 'జీవితంలో విశాలతను మనం కళ్లారా చూసినప్పుడు దానికి మించింది మరోకటి లేదు అనిపిస్తుంది. అనంతమైన స్ఫూర్తి కోసం నా సంస్కృతిని నేను ఎంతో ఆదరిస్తాను. మహా కుంభ మేళాలో భాగంగా గంగా నదిలో పవిత్రమైన స్నానం చేస్తున్నప్పుడు నా మనసు మరింత తేలికపడింది' అని తన ఫొటోలకు క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో తెగ వైరలవుతున్నాయి. మలయాళ సినీ పరిశ్రమకు చెందిన సంయుక్త మేనన్ పవన్ కల్యాణ్ నటించిన భీమ్లా నాయక్ సినిమాతో తెలుగు వారికి పరిచయమైంది.

## పుష్ప 2 యాక్షన్ సీక్వెన్స్‌కు ఫిదా అవుతోన్న ఇంటర్నేషనల్ ఫ్యాన్స్



పుష్ప 2' సినిమా సందడి ఇంకా తగ్గలేదు. ఈ సినిమాతో మరోసారి ప్రపంచ వ్యాప్తంగా అల్లు అర్జున్ పేరు మార్మోగిపోతోంది. థియేటర్లలో హిట్ అయిన 'పుష్ప 2' సినిమా ఇప్పుడు ఓటీటీలో కూడా ప్రకంపనలు సృష్టిస్తోంది. వివిధ దేశాల ప్రేక్షకులు ఈ సినిమాను చూసి తమ అభిప్రాయాలు పంచుకుంటున్నారు. 'పుష్ప 2' సినిమా గత ఏడాది డిసెంబర్ 5న విడుదలైంది. ప్రపంచవ్యాప్తంగా రూ.1800 కోట్లకు పైగా వసూలు చేసింది. తద్వారా దంగల్ తర్వాత అత్యధిక కలెక్షన్లు రాబట్టిన రెండో భారతీయ సినిమాగా రికార్డుల కెక్కింది. థియేటర్లలో రికార్డుల మోత మోగించిన 'పుష్ప 2' సినిమా ఇప్పుడు ఓటీటీలోనూ దుమ్ము దులుపుతోంది. ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకుంది. జనవరి 30 నుంచి పుష్ప 2 సినిమాను స్ట్రీమింగ్ కు తీసుకొచ్చింది. ఓటీటీలోకి వచ్చిన తర్వాత భారతదేశంలోనే కాకుండా విదేశీ ప్రేక్షకులు కూడా ఈ సినిమాను ఆదరిస్తున్నారు. దీంతో 'పుష్ప 2' సినిమా నెట్‌ఫ్లిక్స్ గ్లోబల్ టాప్ 10 ట్రెండింగ్‌లో నిలిచింది. ప్రేక్షకులు థియేటర్లలో చూడని కొన్ని క్లిప్‌లతో 'పుష్ప 2' రీలోడెడ్ వెర్షన్ ఓటీటీలో విడుదలైంది. ఆ అదనపు 23 నిమిషాల సీన్లను చూసేందుకు ఇప్పుడు చాలా మంది ఆసక్తి చూపిస్తున్నారు. ఈ క్రమంలోనే ఓటీటీలో పుష్ప 2 కు రికార్డు వ్యూస్ వస్తున్నాయి. వివిధ దేశాల ప్రేక్షకులు నెట్‌ఫ్లిక్స్‌లో ఈ సినిమాను చూస్తూ తమ అభిప్రాయాలను సోషల్ మీడియా వేదికగా తెలియజేస్తున్నారు. పుష్ప 2 సినిమాలో అల్లు అర్జున్ నటనకు అభిమానులు ఫిదా అవుతున్నారు. ముఖ్యంగా ఈ చిత్రంలోని క్లైమాక్స్ ఫైట్ సీక్వెన్స్ అడియన్స్‌కు గూస్‌బంప్స్ తెప్పిస్తోంది. అల్లు ?అర్జున్ గాల్లోకి ఎగిరే ఫైట్ సన్నివేశాలు ఆడియన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి.

## వణుకుపుట్టించే హారర్ వెబ్ సిరీస్..



సాధారణంగా హారర్ సినిమాలు ఆద్యంతం వణుకుపుట్టిస్తాయి. అయినప్పటికీ మిస్టరీ సస్పెన్స్ థ్రిల్లర్ మూవీస్ చూసేందుకు జనాలు ఆసక్తి చూపిస్తుంటారు. ఒకప్పుడు హాలీవుడ్ హారర్ సినిమాలకు విపరీతమైన క్రేజ్ ఉండేది. కానీ ఇప్పుడు తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషలలోనూ హారర్ జానర్ సినిమాలను రూపొందిస్తున్నారు. ఒక గ్రామంలో ఒకే తరహా హత్యలు జరగడం.. వాటి వెనుక అదృశ్య శక్తి ఉందని ఆ గ్రామస్తులు నమ్మడం.. చివరకు వరుస హత్యల వెనక ఓ వ్యక్తి ఉంటాడు. ఇలాంటి కథలు ఇప్పటికే ఇండస్ట్రీలో చాలా వచ్చాయి. కానీ ప్రతి సినిమా, వెబ్ సిరీస్ విభిన్నమైన కంటెంట్.. ఊహించని ట్విస్టులతో ఆద్యంతం ఆసక్తి కలిగిస్తుంటుంది. మరికొన్ని సినిమాలు వణుకుపుట్టించే సీన్స్ తో భయపెడుతుంటాయి. అలాంటివాటిలో ఈ సినిమా ఒకటి. తమిళంలో ఈ చిత్రాన్ని ఎక్కువ మంది చూశారట. ఇంతకీ ఆ వెబ్ సిరీస్ పేరెంటో తెలుసా.. ? ఇన్?స్పెక్టర్ రిషి. టాలీవుడ్ హీరో నవీన్ చంద్ర ప్రధాన పాత్రలో నటించిన హారర్ క్రైమ్ థ్రిల్లర్ వెబ్ సిరీస్ ఇది. తెలుగుతోపాటు తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషలలో ఈ సినిమాను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఇందులో సునయన, కన్నా రవి, మాలిని జీవరత్నం, కుమారవేల్, మిషా ఘోషాల్ కీలకపాత్రలు పోషించారు. గతేడాది అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటీటీలో విడుదలైన ఈ సీరిస్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ముఖ్యంగా తమిళంలో మాత్రం అత్యధికంగా చూసిన వెబ్ సిరీస్ ఇదే. ఐఎండీబీలో 7.2 రేటింగ్ సాధించిన ఈ హారర్ వెబ్ సిరీస్.. అటు తెలుగులోనూ స్ట్రీమింగ్ అవుతుంది. నిజానికి ఇది క్రైమ్ థ్రిల్లర్ స్టోరీ. కానీ ఈ వెబ్ సిరీస్ కు హారర్ సైతం జత చేశారు. ప్రతి క్షణం ఈ సిరీస్ గ్రిప్పింగ్ గా ఉంటూ ఆసక్తిని కలిగిస్తుంది. జానర్లు ఎక్కువగా ఉన్నా.. ఆద్యంతం ఆసక్తిని కలిగిస్తుంది. ఈ చిత్రాన్ని డైరెక్టర్ నందిని ఎస్జే తెరకెక్కించారు.

## హీరోయిన్ త్రిష సంచలన కామెంట్స్..



టాలీవుడ్ హీరోయిన్ త్రిష ఇప్పుడు సెకండ్ ఇన్నింగ్స్ లో దూసుకుపోతుంది. తెలుగు, తమిళం, మలయాళం భాషలలో బ్యాక్ టూ బ్యాక్ హిట్స్ అందుకుంటూ ఫుల్ బిజీగా ఉంది. 41 ఏళ్ల వయసులోనూ కుర్ర హీరోయిన్లను సైతం టెన్షన్ పెట్టిస్తోంది త్రిష. తాజాగా ఓ స్టార్ హీరో గురించి ఆమె చేసిన కామెంట్స్ నెట్టింట వైరలవుతున్నాయి. తెలుగు హీరోయిన్ త్రిష ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. దాదాపు రెండు దశాబ్దాలుగా సినీరంగంలో చక్రం తిప్పుతుంది ఈ అమ్మడు. తెలుగు, తమిళంలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి తనకంటూ సెపరేట్ ఫ్యాన్ బేస్ క్రియేట్ చేసుకుంది. కొన్నాళ్లపాటు ఇండస్ట్రీలో సైలెంట్ అయిన త్రిష.. ఇప్పుడు సెకండ్ ఇన్నింగ్స్ లో దూసుకుపోతుంది. ప్రస్తుతం చేతినిండా సినిమాలతో ఫుల్ బిజీగా ఉంది ఈ అమ్మడు. తెలుగు, తమిళంలో వరుస సినిమాల్లో నటిస్తుంది. ఇప్పుడు త్రిష నటించిన రెండు చిత్రాలు విడుదలకు సిద్ధంగా ఉన్నాయి. మరోవైపు తెలుగులోనూ మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న విశ్వంభర చిత్రంలో నటిస్తుంది. ఇదిలా ఉంటే.. కొన్నిరోజులుగా త్రిష పేరు వార్తలలో మారుమోగుతున్న సంగతి తెలిసిందే. రెండు దశాబ్దాల సినీప్రయాణంలో సినిమాల కంటే ఎక్కువగా వ్యక్తిగత విషయాలతోనే వార్తలలో నిలుస్తుంటుంది త్రిష. స్టార్ హీరోలతో ఆమె ప్రేమాయణం అంటూ ఎన్నోసార్లు రూమర్స్ వినిపించాయి. ఇక కొద్ది రోజులుగా కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ దళపతితో ఆమె పేరు వినిపిస్తుంది. వీరిద్దరూ డేటింగ్ అని.. తర్వరలోనే త్రిష రాజకీయాల్లోకి ఎంట్రీ ఇస్తున్నారని టాక్ నడిచింది. సినిమాలను వదిలేసి పూర్తిగా రాజకీయాల్లో చేరిపోతున్నారంటూ వస్తున్న ప్రచారాన్ని ఆమె తల్లి ఖండించారు.

## సీనియర్ నటి పుష్పలత కన్నుమూత..



టాలీవుడ్ సీనియర్ నటి పుష్పలత (87) చెన్నైలో కన్నుమూశారు. టీ.నగర్ లోని తిరుమల పిళ్లై రోడ్డులో నివాసం ఉంటున్న ఆమె వృద్ధాప్యం కారణంగా మంగళవారం సాయంత్రం తుదిశ్వాస విడిచినట్లు కుటుంబసభ్యులు వెల్లడించారు. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషలలో దాదాపు 100కు పైగా చిత్రాల్లో నటించారు పుష్పలత. తెలుగు చలనచిత్ర పరిశ్రమలో విషాదం చోటు చేసుకుంది. సీనియర్ నటుడు ఏవీఎం రాజన్ సతీమణి.. ఒకప్పటి నటి పుష్పలత కన్నుమూశారు. ప్రస్తుతం ఆమె వయసు 87 సంవత్సరాలు. చెన్నైలోని టీ.నగర్, తిరుమల పిళ్లై రోడ్డులోని నివాసంలో ఉంటున్న ఆమె వృద్ధాప్యం కారణంగా శ్వాసపీల్చడంలో సమస్యలు తలెత్తడంతో నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు కుటుంబసభ్యులు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం ఆమె తుదిశ్వాస విడిచినట్లు కుటుంబసభ్యులు వెల్లడించారు. 1958లో విడుదలైన సెంగోట్టై సింగం అనే సినిమా ద్వారా వెండితెరకు పరిచయమయ్యారు పుష్పలత. ఆ తర్వాత 1961లో కొంగునాట్టు తంగం అనే సినిమాలో కథానాయికగా కనిపించారు. నానుమ్ ఒరు పెణ్ అనే సినిమాలో నటుడు ఏవీఎం రాజన్ కు జోడిగా నటించారు. అదే సమయంలో వీరిద్దరు స్నేహితులుగా మారారు. ఆ తర్వాత ఆయననే ప్రేమించి పెళ్లి చేసుకున్నారు పుష్పలత. వీరికి ఇద్దరు సంతానం. తెలుగులో అనేక చిత్రాల్లో నటించారు పుష్పలత. పెద్దకొడుకు, మేము మనుషులమే, అన్నదమ్ముల అనుబంధం, యుగపురుషుడు, రాజపుత్ర రహస్యం, శ్రీరామ పట్టాభిషేకం, కొండవీటి సింహం వంటి చిత్రాల్లో నటించారు. ఏవీఎం సంస్థ నిర్మించిన రాము సినిమాలో ఎన్టీఆర్ సరసన నటించారు పుష్పలత. తెలుగులోనే కాకుండా తమిళం, కన్నడ, హిందీ భాషలలోనూ నటించారు పుష్పలత.



# క్రీడలు



## అతను లేకపోతే ట్రోఫీపై ఆశలు వదులుకోవాల్సిందే!



జస్ప్రీత్ బుమ్రా ఫిట్‌నెస్ అనిశ్చితి కారణంగా, భారత్ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 గెలిచే అవకాశాలు 30-35% తగ్గాయని రవిశాస్త్రి, రికీ పాంటింగ్ అభిప్రాయపడ్డారు. బుమ్రా 2024లో అద్భుత ప్రదర్శన ఇచ్చినా, గాయం కారణంగా ఆటకు దూరమయ్యాడు, దీంతో భారత బౌలింగ్ దళం దెబ్బతింటుందని విశ్లేషకులు పేర్కొన్నారు. మహ్మద్ షమీ తిరిగి జట్టులోకి రావడం సానుకూల సంకేతమని, అయితే బుమ్రా లేకుంటే యువ బౌలర్లు ఒత్తిడిని ఎలా ఎదుర్కొంటారో అనుమానంగా ఉందని క్రికెట్ నిపుణులు చెబుతున్నారు. భారత్ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో విజేతగా నిలిచే అవకాశాలు తగ్గిపోయాయా? మాజీ క్రికెటర్లు రవిశాస్త్రి, రికీ పాంటింగ్ అభిప్రాయాలను బట్టి చూస్తే, జస్ప్రీత్ బుమ్రా ఫిట్‌నెస్ అనిశ్చితి భారత జట్టు విజయ అవకాశాలను 30-35% వరకు తగ్గించవచ్చని తెలుస్తోంది. భారత క్రికెట్ జట్టు కీలక పేసర్ బుమ్రా, 2024లో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చి, ఐసిసి పురుషుల క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ తో పాటూ టెస్ట్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును కూడా గెలుచుకున్నాడు. టి20 వరల్డ్ కప్ గెలిచిన భారత జట్టులో అతను కీలక పాత్ర పోషించాడు. అయితే, జనవరిలో ఆస్ట్రేలియాతో జరిగిన సిడ్నీ టెస్ట్‌లో వెన్నునొప్పి కారణంగా ఆటకు దూరమయ్యాడు.భారత మాజీ కోచ్ రవిశాస్త్రి తన తాజా వ్యాఖ్యల్లో, బుమ్రాను త్వరగా జట్టులోకి తీసుకోవడం పెద్ద ప్రమాదమని హెచ్చరించాడు. అతను పూర్తిగా ఫిట్ కాకుండా ఒక్క టోర్నమెంట్ కోసం అతనిని బరిలోకి దింపితే దీర్ఘకాలిక సమస్యలు ఎదురవుతాయని అన్నారు. “బుమ్రా లేకుండా భారత్ ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచే అవకాశాలు 30-35% తగ్గుతాయి. అతను ఉంటే డెత్ ఓవర్లలో అదనపు బలాన్ని అందించగలడు” అని శాస్త్రి అన్నారు. ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. బుమ్రా గాయానికి కారణం అతని పనిభారం పెరగడమే కావొచ్చని, ముఖ్యంగా షమీ అందుబాటులో లేకపోవడంతో ఆ బాధ్యత మరింత పెరిగిందని ఆయన తెలిపారు. అయితే, షమీ పునరాగమనం భారతదేశానికి సానుకూల సంకేతమని పాంటింగ్ అభిప్రాయపడ్డాడు. ఇంగ్లాండ్‌తో జరగబోయే వన్డే సిరీస్‌లో షమీ ఫిట్‌నెస్, ఓవర్ల సామర్థ్యాన్ని పరీక్షిస్తారు. అతను పూర్తిగా ఫిట్‌గా ఉంటే, ఛాంపియన్స్ ట్రోఫీలో భారత పేస్ దళానికి అతను కీలక బలంగా మారుతాడు. బుమ్రా అందుబాటులో లేకుంటే, షమీ స్పెల్‌లు భారత విజయానికి ఎంతగానో ఉపయోగపడతాయని పాంటింగ్ పేర్కొన్నాడు. భారత జట్టు ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో తమ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ప్రయాణాన్ని ప్రారంభించనుంది. టోర్నమెంట్ ప్రారంభంలోనే పేస్ బౌలింగ్‌కు అనుకూల పరిస్థితులు ఉండే అవకాశం ఉండటంతో, బుమ్రా, షమీలతో కూడిన బలమైన పేస్ దళం భారత్‌కు విజయావకాశాలను మెరుగుపరచగలదు.

భారత జట్టు విజయావకాశాలు బుమ్రా ఫిట్‌నెస్‌పై ఎంతగా ఆధారపడి ఉన్నాయో గత టోర్నమెంట్లలో స్పష్టమైంది. 2023 ప్రపంచకప్ ఫైనల్‌లో భారత బౌలింగ్ దళం ప్రత్యర్థి ఆస్ట్రేలియాపై ఒత్తిడి తెచ్చినప్పటికీ, తుది విజయాన్ని అందుకోవడంలో విఫలమైంది. అప్పుడు కూడా బుమ్రా ప్రధాన బౌలర్‌గా రాణించినప్పటికీ, అతనికి సరైన మద్దతు లభించలేదు. ఇప్పుడు కూడా, ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో బుమ్రా లేకుంటే, భారత బౌలింగ్ దళానికి సమర్థవంతమైన ప్రత్యామ్నాయాలు అవసరం. మహ్మద్ సిరాజ్, అర్షదీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ వంటి యువ బౌలర్లు ఉన్నప్పటికీ, బుమ్రా అందించే అనుభవం, నియంత్రణ, ప్రెజర్ హ్యాండ్లింగ్‌కు వారు దూరంగానే ఉన్నారు. ఇదే సమయంలో, బుమ్రా తిరిగి రావడంపై అతని శారీరక, మానసిక స్థితి కూడా కీలకమైన అంశం. గాయాల నుంచి కోలుకున్న తర్వాత ఒక ఆటగాడు పూర్తి స్థాయిలో రాణించడం అంత సులభం కాదు. దీనిపై రవిశాస్త్రి కూడా తన ఆందోళన వ్యక్తం చేశాడు. బుమ్రా గాయం అనంతరం పునరాగమనం చేసినా, అతని పేస్, యార్కర్లు, వరుసగా ఎక్కువ ఓవర్లు వేసే సామర్థ్యం ఎలా ఉంటుందనే ప్రశ్న ఎదురవుతుంది. భారత జట్టు మేనేజ్‌మెంట్ అతనిని బలవంతంగా ఆడించకుండా, అతని పూర్తి ఫిట్‌నెస్ నిర్ధారించిన తర్వాతే జట్టులోకి తీసుకోవడం మంచిదని విశ్లేషకులు సూచిస్తున్నారు.

## సెటైర్లు వేస్తున్న మిస్టర్ సైలెన్సర్!



2025 ఛాంపియన్స్ ట్రోఫీ సమీపిస్తుండగా, పాట్ కమ్మిన్స్ తన వ్యాఖ్యలతో సంచలనం రేపాడు, ముఖ్యంగా విరాట్ కోహ్లీని టార్గెట్ చేస్తూ చేసిన సెటైర్లు వైరల్ అయ్యాయి. శుభ్‌మాన్ గిల్ ఇంగ్లాండ్ వన్డే సిరీస్‌పై మాట్లాడుతూ, ఈ సిరీస్‌ను ఛాంపియన్స్ ట్రోఫీకి ప్రిపరేషన్‌గా కాకుండా, ప్రతీ మ్యాచ్‌ను గెలవడమే ముఖ్యమని పేర్కొన్నాడు. కోహ్లీ తనదైన శైలిలో బ్యాట్‌తో సమాధానం ఇస్తాడా లేదా అనే ఆసక్తి క్రికెట్ అభిమానుల్లో పెరుగుతోంది, ఇది ఛాంపియన్స్ ట్రోఫీ ముందు మరింత ఉత్కంఠను తీసుకొస్తోంది. 2025 ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభానికి ఇంకా రెండు వారాలే ఉండగా, టోర్నమెంట్‌కు సంబంధించి ఆసక్తికరమైన పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. వన్డే ప్రపంచ కప్ డిఫెండింగ్ ఛాంపియన్‌గా ఉన్న ఆస్ట్రేలియా, టీ20 ప్రపంచ కప్ గెలిచిన భారత్ ఈ మెగా టోర్నీలో ప్రధాన ఫేవరెట్‌లుగా నిలుస్తున్నాయి. భారత జట్టు దుబాయ్‌లో తమ మ్యాచ్‌లు ఆడనుండగా, మిగతా మ్యాచ్‌లు పాకిస్తాన్‌లో జరుగుతాయి. అయితే, క్రికెట్ ప్రపంచంలో ఎప్పుడూ ఏమి జరగవచ్చో ఊహించలేం, ముఖ్యంగా ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, పాకిస్తాన్ వంటి బలమైన జట్లు పోటీలో ఉన్నప్పుడు ఫలితాలు తారుమారు అవుతూవుంటాయి. పియన్స్ ట్రోఫీ ప్రోమోషన్‌లో భాగంగా, ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమ్మిన్స్ ఒక టీవీ వాణిజ్య ప్రకటనలో ప్రత్యర్థి జట్లకు సవాలు విసిరాడు. ఈ ప్రకటనలో, అతను కెమెరా ముందు స్లెడ్జింగ్ ప్రాక్టీస్ చేస్తున్నట్లు కనిపించాడు. బెన్ స్టోక్స్, ఆలీ పోప్, విరాట్ కోహ్లీ, క్వింటన్ డికాక్‌లకు ఉద్దేశించి సెటైరికల్ కామెంట్స్ చేశాడు. విరాట్ కోహ్లీపై వ్యాఖ్యానిస్తూ, “హే కోహ్లీ, నువ్వు ఇంత నెమ్మదిగా బ్యాటింగ్ చేయడం నేను ఎప్పుడూ చూడలేదు” అంటూ అతని ఆటపై సరదాగా వ్యంగ్యంగా వ్యాఖ్యానించాడు. ఇది అభిమానుల్లో ఆసక్తిని పెంచింది, ప్రత్యేకించి కోహ్లీ తన ఆడతీరును క్రిటిక్ చేసే వారిపై ఎలా స్పందిస్తాడనే ప్రశ్న అందరికీ కలిగింది.

ఇక, ఇంగ్లాండ్ వన్డే సిరీస్ గురించి భారత వైస్ కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ మాట్లాడుతూ, రాబోయే ఇంగ్లాండ్ వన్డే సిరీస్‌పై దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డాడు. అతని ప్రకారం, ఈ సిరీస్‌ను ఛాంపియన్స్ ట్రోఫీ ప్రిపరేషన్‌గా చూడకుండా, ప్రతీ మ్యాచ్‌లో గెలవడమే ముఖ్యమని స్పష్టం చేశాడు. “మేము మంచి జట్టుతో ఆడుతున్నాము. ఈ మూడు వన్డేలు మాకు చాలా ముఖ్యమైనవి. మేము దీనిని ఛాంపియన్స్ ట్రోఫీ ప్రాక్టీస్‌గా తీసుకోవడం లేదు. ప్రతి సిరీస్ ప్రాముఖ్యతను కలిగి ఉంటుంది కాబట్టి మేము ఈ సిరీస్‌ను గెలవాలని లక్ష్యంగా పెట్టుకున్నాము” అని గిల్ విలేకరులతో అన్నారు. భారత జట్టు మూడు వన్డే మ్యాచ్‌ల సిరీస్‌లో ఇంగ్లాండ్‌తో తలపడనుంది. ఈ సిరీస్ కోసం జస్ప్రీత్ బుమ్రా స్థానంలో హర్షిత్ రాణా జట్టులోకి వచ్చాడు. తొలి మ్యాచ్ గురువారం నాగ్‌పూర్‌లో, రెండో మ్యాచ్ ఆదివారం కటక్‌లో, చివరి మ్యాచ్ ఫిబ్రవరి 12న అహ్మదాబాద్‌లో జరగనుంది.

## పంత్, రాహుల్! అదృష్టం వరించేది ఎవరినో!



2025 ఛాంపియన్స్ ట్రోఫీ కోసం భారత జట్టులో బ్యాటర్-కీపర్ ఎంపికపై రిషబ్ పంత్ మరియు కెఎల్ రాహుల్ మధ్య పోటీ మొదలైంది. రాహుల్ స్థిరత్వం మరియు క్రమబద్ధమైన ఆటను ప్రదర్శిస్తుండగా, పంత్ స్పిన్నర్లను శక్తివంతంగా తలపిస్తున్నాడు. మహ్మద్ షమీ తన అనుభవంతో పేస్ దళాన్ని నడిపించడానికి సిద్ధంగా ఉన్నాడు. ఈ సిరీస్ భారత జట్టులో కీలక ఎంపికలపై కీలక ఆధారాలను ఇస్తుంది, తద్వారా 2025 ఛాంపియన్స్ ట్రోఫీకి మరింత శక్తివంతమైన జట్టు సిద్ధమవుతుంది. 2025 ఛాంపియన్స్ ట్రోఫీకి భారత జట్టులో బ్యాటర్-కీపర్ స్థానంలో ఎవరిని ఎంపిక చేయాలనే ప్రశ్న ప్రస్తుతం చర్చకు వస్తోంది. రిషబ్ పంత్ లేదా కెఎల్ రాహుల్, ఈ ఇద్దరి ఆటగాళ్ల మధ్య ఎంపిక గమనించినప్పుడు, టీమ్ ఇండియా కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ రోహిత్ శర్మకు కఠినమైన నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. గురువారం నుండి ఇంగ్లాండ్‌తో జరిగే వన్డే సిరీస్ ఈ ఎంపికపై ఆసక్తికరమైన ఆధారాలను అందిస్తుంది. ఈ శిక్షణా సెషన్‌లో రాహుల్ తన బ్యాటింగ్ పరిమితులను పెంచే ప్రయత్నం చేస్తూ, వికెట్ కీపింగ్ కసరత్తులు కూడా నిర్వహించాడు. అతను అత్యంత ఖచ్చితత్వంతో వికెట్ కీపింగ్ చేయడానికి తన కసరత్తును పెంచుకుంటూ, భారత జట్టులో వికెట్ కీపర్‌గా తన స్థాయిని నిరూపించాడు. పంత్ బ్యాటింగ్‌పై దృష్టి పెట్టాడు. ఒంటి చేత్తో సిక్సర్లు, చీకింగ్ ర్యాంప్‌లు, తన ట్రేడ్‌మార్క్ ఫాలింగ్ స్లాగ్, రివర్స్ స్వీప్‌లను చేస్తూ స్పిన్నర్లను అశ్రద్ధగా తలపించాడు. రాహుల్ తమ దృష్టిలో క్రమబద్ధమైన ఆటను ప్రదర్శిస్తాడు, అతని స్థిరత్వం భారత టాప్ ఆర్డర్‌లో ఉపయోగకరమైనది. 2023 వన్డే ప్రపంచ కప్‌లో రాహుల్ బాగా రాణించాడు, 452 పరుగులు చేసినప్పటికీ, పంత్ అనౌన్స్ చేయని అనూహ్యత, శక్తి, పెద్ద స్కోర్లను సాధించగల సామర్థ్యం అతన్ని మరింత విలువైన ఎంపికగా మారుస్తుంది. ఇటీవల శ్రీలంకతో జరిగిన వన్డే సిరీస్‌లో, రాహుల్ 31, 0 పరుగులు చేశాడు, అయితే పంత్ మూడవ గేమ్‌లో 6 పరుగులు మాత్రమే చేయగలిగాడు. భారత జట్టు ఎంపికను కష్టతరంగా తీసుకోవడం, అందులో అయ్యర్‌కు నష్టం కలిగించే అవకాశం ఉంది.ఫాస్ట్ బౌలింగ్ విషయంలో మహ్మద్ షమీ తన అనుభవాన్ని చాటుకున్నాడు. సర్జరీ నుండి కోలుకున్న షమీ, పేస్ అటాక్‌లో భారత జట్టుకు నాయకత్వం వహించాలని భావించాడు. అతను దాదాపు గంటన్నర పాటు పూర్తి వంపులో బౌలింగ్ చేశాడు, ఈ మధ్యలో కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీతో కలిసి ఈ సవాలను ఆస్వాదించాడు. ఇక యువ బౌలర్లు హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్‌ల పనిభారం తక్కువగా ఉన్నప్పటికీ, కోహ్లీ-రోహిత్ వైట్ బాల్ తో అద్భుతమైన ప్రదర్శన చేశారు. 2023 వన్డే ప్రపంచ కప్‌లో రోహిత్ దాడి చేస్తూ తమ దూకుడును కొనసాగించాడు, కోహ్లీ అద్భుతమైన డ్రైవ్‌లతో తన క్లాసిక్ శైలిని చూపించాడు. ఈ సిరీస్ భారత జట్టులో కీలకమైన ఎంపికలపై ప్రాథమిక ఆధారాలను అందిస్తూనే, 2025 ఛాంపియన్స్ ట్రోఫీకి దారితీస్తుంది. రాహుల్, పంత్, షమీ, కోహ్లీ, రోహిత్ తదితర ఆటగాళ్ల ప్రదర్శన ఆత్మవిశ్వాసం పెంచుతుంది, మరింత కఠినమైన నిర్ణయాలను తీసుకోవడానికి వారికి అవకాశం ఇస్తుంది.

## కావ్య మాజీ ప్లేయర్ నయా రికార్డ్!

రషీద్ ఖాన్ 633 వికెట్లతో టీ20 క్రికెట్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు, డ్వేన్ బ్రావో రికార్డును అధిగమించాడు. వీ× కేప్ టౌన్ తరఫున టి20 లీగ్‌లో ఆడుతూ ఈ మైలురాయిని సాధించి, తన స్పిన్ మ్యాజిక్‌ను మరోసారి రుజువు చేసుకున్నాడు. 26 ఏళ్ల వయసులోనే ఈ ఘనతను సాధించిన రషీద్, సన్‌రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ టైటాన్స్ సహా అనేక జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. అతని గూగ్లీ, లెగ్ స్పిన్ బ్యాట్స్‌మెన్‌కు సవాల్‌గా మారి, టీ20 క్రికెట్‌లో స్పిన్నర్ల ప్రాముఖ్యతను మరోసారి చాటింది. ఆఫ్ఘనిస్తాన్ స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ టీ20 క్రికెట్‌లో మరో అరుదైన ఘనత సాధించాడు. టీ20ల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా తన పేరు చరిత్రలో లిఖించుకున్నాడు. ఇటీవల దక్షిణాఫ్రికాలో జరుగుతున్న టి20 లీగ్‌లో వీ× కేప్ టౌన్ తరఫున ఆడుతూ, పార్ల్ రాయల్స్‌పై జరిగిన మ్యాచ్‌లో రెండు వికెట్లు తీసి మొత్తం 633 వికెట్లు నమోదు చేశాడు. దీంతో వెస్టిండీస్ మాజీ క్రికెటర్ డ్వేన్ బ్రావో (631 వికెట్లు) రికార్డును అధిగమించాడు. కేవలం 26 ఏళ్ల వయసులోనే రషీద్ ఖాన్ ఈ ఘనత సాధించడం విశేషం. అతను 161 అంతర్జాతీయ టీ20 వికెట్లతో పాటు వివిధ దేశీయ, ఫ్రాంచైజీ లీగ్‌లలో 472 వికెట్లు పడగొట్టాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ టైటాన్స్, అడిలైడ్ స్ట్రైకర్స్, ససెక్స్ షార్క్స్, ట్రెంట్ రాకెట్స్ వంటి జట్లకు ప్రాతినిధ్యం వహించిన రషీద్ తన స్పిన్ మ్యాజిక్‌తో ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానులను అలరిస్తున్నాడు. తన ఈ అరుదైన రికార్డుపై రషీద్ మాట్లాడుతూ, “పది సంవత్సరాల క్రితం నేను ఇలాంటి ఘనత సాధిస్తానని ఊహించలేదు. టీ20ల్లో డ్వేన్ బ్రావో గ్రేట్ బౌలర్, అతని రికార్డును అధిగమించడం గర్వంగా ఉంది. భవిష్యత్తులో కూడా ఇలాగే అద్భుత ప్రదర్శనను కొనసాగిస్తాను” అని పేర్కొన్నాడు. రషీద్ ఖాన్ మొత్తం 461 టీ20 మ్యాచ్‌లు ఆడి 18.08 సగటుతో ఈ రికార్డును సాధించాడు. కాగా, బ్రావో 582 మ్యాచ్‌ల్లో 24.40 సగటుతో 631 వికెట్లు తీసి ఇప్పటివరకు అగ్రస్థానంలో ఉన్నాడు. రషీద్ తన మైలురాయి ప్రదర్శనతో %వీ×% కేప్ టౌన్ జట్టును ఫైనల్‌కు చేరే దిశగా నడిపించాడు. 199-4 స్కోరు చేసిన అనంతరం కేప్ టౌన్ బౌలింగ్‌తో 160 పరుగులకే పార్ల్ రాయల్స్‌ను ఆలౌట్ చేసి 39 పరుగుల తేడాతో విజయం సాధించింది. ప్రస్తుతం రషీద్ ఖాన్ ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ తరఫున ఆడుతున్నాడు. అంతకుముందు సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఆడుతూ, భారత క్రికెట్ అభిమానుల్లో ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్నాడు. అతని గూగ్లీ, లెగ్ స్పిన్ ప్రపంచవ్యాప్తంగా బౌలింగ్ విభాగంలో ఓ ప్రత్యేకమైన ముద్ర వేశాయి. టీ20 క్రికెట్‌లో ఇంకా ఎవరూ రషీద్ ఖాన్‌ను ఆపలేరనేది ఈ రికార్డు ద్వారా మరోసారి రుజువైంది. రషీద్ ఖాన్ మాత్రమే కాకుండా, అతని రికార్డు ప్రపంచ క్రికెట్‌లో లెగ్-స్పిన్నర్ల ప్రాధాన్యతను మరోసారి రుజువు చేసింది. టీ20 క్రికెట్‌లో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తన బౌలింగ్‌ను మెరుగుపరుచుకుంటూ, ప్రతి లీగ్‌లో తన ప్రభావాన్ని చూపిస్తున్నాడు. అతని వేగవంతమైన గూగ్లీ, అన్‌ప్రిడిక్టబుల్ లెగ్‌స్పిన్, అదనపు టర్న్ ఇచ్చే సామర్థ్యం చాలా మంది బ్యాట్స్‌మెన్‌కు ఎప్పుడూ సవాల్‌గా మారింది. రషీద్ తన కెరీర్‌లో ఇంకా ఎన్నో మైలురాళ్లు చేరుకునే అవకాశం ఉందని క్రికెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. యువ క్రికెటర్లకు ఆదర్శంగా నిలుస్తూ, రాబోయే సంవత్సరాల్లో మరిన్ని రికార్డులను తిరగరాయాలని అభిమానులు ఆశిస్తున్నారు.

## రోహిత్ శర్మ సంచలన నిర్ణయం!



టీ20 ప్రపంచకప్ గెలిచిన వెంటనే పొట్టి ఫార్మాట్ కు గుడ్ బై చెప్పేశాడు కెప్టెన్ రోహిత్ శర్మ. టెస్టు, వన్డే జట్లకు నాయకత్వం వహించే సామర్థ్యం తనలో ఇంకా ఉందంటూ అప్పట్లో వెల్లడించాడు హిట్ మ్యాన్. అయితే గత కొన్ని రోజులుగా కెప్టెన్ గానే కాకుండా ఆటగాడిగా కూడా ఘోరంగా విఫలమవుతున్నాడు రోహిత్ శర్మ. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భారత క్రికెట్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ పేలవమైన ఆటతీరుపై బీసీసీఐ అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. అయినప్పటికీ ఛాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టు ను నడిపించే బాధ్యతలను రోహిత్ శర్మకు అప్పగించింది. అయితే, ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత, రోహిత్ శర్మ తన భవిష్యత్తు ప్రణాళికలను బీసీసీఐకి చెప్పాల్సి ఉంటుంది. రోహిత్ శర్మ ఇప్పుడు తన కెరీర్ చివరి దశలో ఉన్నాడు. రోహిత్ 2025 ఏప్రిల్ నాటికి 38 ఏళ్లు నిండుతాయి. ఈ క్రమంలోనే హిట్ మ్యాన్ రిటైర్మెంట్ గురించి తరచుగా పుకార్లు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే బీసీసీఐ కాస్త కఠినంగా వ్యవహరించి రోహిత్ నుంచి సరైన సమాధానం కోరింది. ఒక నివేదిక ప్రకారం, టీం ఇండియా సెలెక్టర్లు 2027 ప్రపంచ కప్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రణాళిక వేయాలనుకుంటున్నారు. ఈక్రమంలో రోహిత్ శర్మ వైఖరి కూడా స్పష్టంగా ఉండాలి. ఛాంపియన్స్ ట్రోఫీ లాంటి పెద్ద టోర్నమెంట్ తర్వాత, టీం ఇండియాలో మార్పు దశ రావచ్చని భావిస్తున్నారు. రోహిత్ శర్మ భవిష్యత్తు కూడా ఛాంపియన్స్ ట్రోఫీపై నే ఆధారపడి ఉంటుంది. ఈ టోర్నమెంట్‌లో అతను అద్భుతంగా రాణించాలి. టోర్నమెంట్ ముగిసిన తర్వాత, రోహిత్ శర్మ తన భవిష్యత్తు ప్రణాళికను దీజజ×కి సమర్పించాల్సి ఉంటుంది. ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత రోహిత్ శర్మ రిటైర్ అవుతాడా లేదా ఆటను కొనసాగిస్తాడా? అన్నది పూర్తి క్లారిటీ రానుంది. ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత తన భవిష్యత్తు ప్రణాళికలేంటో రోహిత్ నిర్ణయించుకోవాలని బీసీసీఐ సూచించింది. ఎందుకంటే రాబోయే ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్(ఔజ), 2027 ాణ× ప్రపంచ కప్ కోసం జట్టు యాజమాన్యం కొన్ని ప్రణాళికలు రచిస్తోంది. ఈ క్రమంలోనే రోహిత్ నిర్ణయం కూడా కీలకం కానుంది. ఫిబ్రవరి 20 నుంచి ఛాంపియన్స్ ట్రోఫీలో టీం ఇండియా తన పోరాటాన్ని ప్రారంభించనుంది. దీనికి ముందు, ఫిబ్రవరి 6 నుంచి భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ప్రారంభమవుతుంది. ఈ వన్డే సిరీస్‌లో కూడా టీం ఇండియాకు రోహిత్ శర్మనే నాయకత్వం వహిస్తున్నాడు. ఈ సిరీస్‌లో రాణించడం ద్వారా తనపై వస్తోన్న విమర్శలకు రోహిత్ జవాబు చెప్పాలని అతని అభిమానులు గట్టిగా కోరుకుంటున్నారు.

# ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చిత్ర పటాలకు పాలాభిషేకం



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ జనవరి 05 :** టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్సీ పిలుపు మేరకు మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆదేశానుసారం.కుల సర్వేని నిన్న అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆమోదించిన సందర్భంగా బుధవారం రోజున మంచిర్యాల పట్టణంలోని లక్ష్మీ టాకీస్ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి టపాకాయలు కాల్చి,మిఠాయిలు పంపిణీ చేసిన సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ సందర్భంగా మాట్లాడుతూ...మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్సీ పిలుపు మేరకు మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆదేశానుసారం,కుల సర్వేని నిన్న అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆమోదించిన సందర్భంగా బుధవారం రోజున మంచిర్యాల పట్టణంలోని లక్ష్మీ టాకీస్ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి టపాకాయలు కాల్చి,మిఠాయిలు పంపిణీ చేసిన సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తో కలిసి ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు,మహిళా నాయకురాలు,యువజన కాంగ్రెస్ నాయకులు,విద్యార్థి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# వైన్ షాప్ రెన్యువల్ కావాలంటే పెద్ద మేడంకు ముడుపులు ముట్టల్సిందేనా??



**జమ్మికుంట ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి 5** జమ్మికుంట ఇల్లందకుంట వీణవంక, మండల కేంద్రాల్లో ఉన్నటువంటి వైన్ షాప్ లను రెన్యువల్ చేయాలంటే పెద్ద మేడంకు ముడుపులు ముడితేనే రెన్యువల్ అవుతాయని పెద్ద మేడం హుకుం జారీ చేసినట్టు సమాచారం. వివరాల్లోకి వెళితే జమ్మికుంట ఎక్సైజ్ శాఖ పరిధిలో ఉన్నటువంటి 16 వైన్ షాప్ లలో లైసెన్స్ గడువు ఒక్క సంవత్సరం ముగిసినందున మళ్లీ వైన్ షాప్ లైసెన్స్ రెన్యువల్ కావాలంటే పెద్ద మేడంకు షాప్ కు సుమారు 60 వేల నుండి లక్ష రూపాయలు డిమాండ్ చేస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం.సంవత్సరం పేరు మీద లక్ష రూపాయలు ముడుపులు చెల్లించి నెలనెలకు మాముల రూపంలో ప్రతి వైన్ షాప్ నుండి సుమారుగా 10000 నుండి 20 వేల వరకు వసూలు చేస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు మళ్లీ లైసెన్స్ పేరుతో 60000 నుండి లక్ష రూపాయలు డిమాండ్ చేయడంతో షాప్ యజమానులు బెంబేలు ఎత్తుతున్నారు. వైన్ షాప్ నడిపిస్తున్నది ఎక్సైజ్ శాఖ కు ముడుపులు అందివ్వడానికే షాపులు నడిపిస్తున్నట్లుగా ఉందనే విధంగా అధికారులు వ్యవహరిస్తున్నారని స్థానిక వైన్ షాప్ యజమానులు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం జమ్మికుంట ఎక్సైజ్ శాఖ అధికారులు అనుసరిస్తున్న విధానాలపై దృష్టి సాధించి కఠిన చర్యలు తీసుకొని మద్యం అమ్మకాల్లో ఎలాంటి కల్తీలు లేకుండా బెల్ట్ షాపులను నియంత్రించే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు. కోరుకుంటున్నారు. ఈ విషయమై స్థానిక ఎక్సైజ్ సీఐ ని వివరణ కై ఆఫీసులో కలవడానికి వెళ్లగా అందుబాటులో లేదు. ఫోన్ చేయగా ఫోన్లోకి అందుబాటులోకి రాలేదు.



# బాక్స్ కల్వట్టుకు నిధులు మంజూరు చేయండి జిహెచ్ఎంసి కమిషనర్ ఇల్లంభర్తిని IAS నీ కోరిన విజయేందర్ రెడ్డి



**ఉప్పల్ ప్రజాబలం ప్రతినిధి:** రామంతపూర్ బాగాయత్ వెంకట సాయి నగర్ కాలనీ బీరప్ప దేవాలయం వెనకాల మూసినాలపై బాక్స్ కలవర్ట్ కు నిధులు మంజూరు చేయాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఇల్లంబర్తి %ూూూూ% ని కోరి వినతి పత్రం అందజేసినా ఏ.విజయేందర్ రెడ్డి. వెంకట సాయి నగర్ కాలనీ ప్రజలు వారి గమన స్థానాలకు చేరాలంటే ఒకటి కెసిఆర్ నగర్ కాలనీ నుంచి అయినా వెళ్లాలి లేదా సాయి కృష్ణ నగర్ కాలనీ నుంచి అయినా వెళ్లాలి అలాగే వివిధ కాలనీ నుంచి బీరప్ప దేవాలయానికి వచ్చే భక్తులకు కూడా తీవ్ర ఇబ్బంది కలుగుతుందని వర్షాకాలంలో హబ్సిగూడ నుంచి వరద నీరు అంతా కూడా మూసిలోకి వచ్చే అవకాశం ఉంది కాబట్టి వరద తీవ్రతను తట్టుకునే విధంగా బాక్స్ కల్వర్టు సాంక్షన్ చేస్తే ఆ నీరు అంతా కూడా మూసిలో కి వెళ్లే అవకాశం ఉందని లేకపోతే ఆ త్రీవత పెరిగితే లోతట్టు ప్రాంతం అయినటువంటి మా కాలనీలకు నీరు చేరే అవకాశం ఉందని జిహెచ్ఎంసి కమిషనర్ ఇల్లంబర్తి కు వివరించారు . జిహెచ్ఎంసి కమిషనర్ మాట్లాడుతూ కాలనీ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలవకుండా తగు చర్యలు చేపడతామని తప్పకుండా కల్వట్టుకు నిధులు మంజూరు చేస్తామని వారు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఆర్ గోవింద్, సిహెచ్ శ్రీనివాస్ గౌడ్, జి.అశోక్, నవీన్, ఐలేష్ యాదవ్,పరశురాం,తదితరులు పాల్గొన్నారు

# సామాజిక కార్యకర్త ముసుగులో భూ దందాలకు మద్దతు

**- 50 సంవత్సరాల రిజిస్ట్రేషన్ పేపర్లు ఉండగా ధరణిలో దొంగ పహాని పుట్టించి భూ కబ్జా చేయడానికి ప్రయత్నం**

**- భూ కబ్జాదారుడే దోరగా చలామణి**

**- సామాజిక కార్యకర్త ముసుగులో అనేక మోసాలు**



**హైదరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి 5** జమ్మికుంట పట్టణంలోని కోరపల్లి రోడ్డుకు అనుకుని ఉన్నటువంటి సర్వేనెంబర్ 464, 465,లో రిటైర్డ్ ఎంప్లాయ్ ఏనుగు జయపాల్ రెడ్డి తండ్రి భూపాల్ రెడ్డి వైయస్ 66 సంవత్సరాలు సొంత గ్రామం మగ్రివానిపల్లి మండలం ఇల్లందకుంట జిల్లా కరీంనగర్ ప్రస్తుత నివాసం కరీంనగర్ ఇతను 2000 సంవత్సరంలో పట్టేధార్ అయినటువంటి వద్దేపల్లి బుచ్చి రాజలింగం తండ్రి వెంగయ్య రిటైర్డ్ టీచర్ 1953 నుండి పట్టేదారిగా ఉన్నాడు ఇతను 1975లో యాంసానిచంద్రమౌళి, అయిత భద్రయ్య గార్లకు పట్టా చేయడం జరిగింది తదనంతరం 1800 గజాలు ఏనుగు జైపాల్ రెడ్డి ,ఏలేటి భూమిరెడ్డి మగ్రివానిపల్లి గార్లు కొనుగోలు చేయడం జరిగింది ఇందులో నుండి దాదాపుగా 1500 గజాల అమ్మడం జరిగింది అందులో 1000 గజాల వరకు ఇల్లులు కూడా కట్టుకోవడం జరిగింది అందులో జూపాక ఏసురత్నం, వనపతి రెడ్డి ,చంద్రగిరి పోచాలు, సత్య ప్రకాష్ ఐస్క్రీమ్ వాళ్లు, తర్వాత చివరిలో గుండెరాజు ఆటో డ్రైవర్ ,మూవీ లింగారెడ్డి, కొత్త పెల్లికి చెందిన ఓమ్ని రుమాన్ లు కొనుగోలు చేసినారు మొత్తం 1800 గాజాలో నాకు ఉన్నటువంటి 297 చదరపు గజములు స్థలం ఉన్నది మిగతాది మొత్తం అమ్మడం జరిగింది అందులో ఇల్లులు కట్టుకున్నారు అయితే 2004లో గుండె రాజు కు రైల్వే ట్రాక్ ప్రక్కన ఉన్న స్థలాన్ని అమ్మినటువంటి118 గజములు దగ్గర ఈ లొల్లి ప్రారంభం అయింది గుండె రాజును ఇల్లు కట్టనీయకుండా నాకు ఇందులోనుండి దారి ఉందని కట్టనీయకుండా మొట్టమొదలు కాటిపెల్లి రాజు అనేటువంటి అతను పోలీస్ స్టేషన్ పోయి మమ్మల్ని పిలిపించడం జరిగింది. అట్టి సమయంలో మాకు ఉన్నటువంటి దస్తావేజులు చూయించిన తరువాతవాటి సిఐ కూడా నీ దగ్గర ఉన్న పేపర్లను తీసుకురమ్మని తెలిపినారు. కానీ అతను తీసుకురాలేదు 2004 సంవత్సరంలో ఎంఆర్ఓ సంతకం ఫోర్జర్ చేసి ఒక పహాని పుట్టించి బుచ్చి రాజలింగం ఇతని తల్లికి అమ్మినట్టు ఒక దస్తావేజు పుట్టించి 2020 సంవత్సరం ధరణిలో 465 లో 5 గుంటలు 464లో 4 గుంటల భూమిని ఆన్లైన్లో వచ్చే విధంగా చేసుకోవడం జరిగింది దాదాపు 10 గుంటలు భూమి చేసుకున్నాడు కానీ అక్కడ ఐదు గుంటల భూమి కూడా లేదు రెండు గుంటల భూమి కూడా ఖాళీగా లేదు. మరి దాదాపు దీని యొక్క ఖరీదు మూడు కోట్ల రూపాయలు అవుతాయి మరి ఇతని గత చరిత్ర చూసినట్టయితే ఇతని సొంత ఊరు కనుకుల గిద్దె ఇతని మీద



హుజురాబాద్ లో పలు కేసులున్నాయి వీణవంకలో కూడా కేసు ఉంది ఇతను చేసే పని సుతారి పని మరి ఈ మూడు కోట్ల రూపాయల భూమి ఎలా కొన్నాడు అనేది ఒక క్వశ్చన్ మార్క్ అయితే ఈ వడ్డపల్లి బుచ్చిరాజు లింగం అనేటువంటి వ్యక్తి 1999లో తీర్థయాత్రలకు వెళ్లి ఈరోజు వరకు కూడా రాలేదు అతను లేదు ఆచూకీ లేదు మరి ఇంటి వాళ్ళకే దొరికనటువంటి వ్యక్తి 2004లో అమ్మినట్టు ఎట్లా రాయించుకున్నారు అలాగే అతను ఆ కాలంలోనే గవర్నమెంట్ టీచర్ కాబట్టి ఆయన ఇంగ్లీషులో సంతకం పెట్టేవాడుఆయన సర్వీస్ బుక్కు లో గాని అతను మాకు చేసినటువంటి రిజిస్ట్రేషన్ పేపర్లలో కూడా ఇంగ్లీష్ సంతకమే పెట్టాడు కానీ వీళ్ళు ఒక తెలుగు సంతకం పెట్టి సాదా బయానము అందులో తండ్రి పేరు తప్పుగా రాసింద్రు ఇవన్నీ పెట్టి కోర్టులో ఇతనిదే ఒరిజినల్ డాక్యుమెంట్ నాదే అని వారే నా భూమిని కబ్జా చేస్తున్నట్టు కోర్టు పోయి ఒక పిటిషన్ వేసినాడు మేము ఎమ్మార్వో దగ్గరికి పోతే ఎమ్మార్వో విచారణ జరిపి ఇది దొంగ డాక్యుమెంట్ అని నా యొక్క సంతకాన్ని ఫోర్జరీ చేసి ధరణికి వచ్చే విధంగా చేశాడని ఒక నివేదిక సమర్పించినాడు దీని ఆధారంగా ఇతనిపై పోలీస్ స్టేషన్లో కేసు కూడా నమోదు అయినది ఇప్పటికి కూడా కండిషన్ బెయిల్ పై ఉన్నాడు ఈ సమస్య ఇలా కొనసాగుతుండగా నిన్న మొన్నటి వరకు సామాజికవేత్త ముసుగులో తిరుగుతున్నటువంటి ఎండి సాబీర్ అలీ, అంబాల రాజు వీరు డబ్బులకు ఆశించి బయటికి తీస్తే ఎంతో కొంత లాభం జరుగుతుందని లాభార్జనతోనే ఈ సామాజిక వ్యక్తుల ముసుగులో వీళ్లను బయటికి తీసుకొచ్చి అట్టి భూమిలో నిరాహార దీక్ష చేయించి ఇటు ప్రభుత్వ అధికారులపై రెవెన్యూ అధికారులపై పోలీసు వ్యవస్థపై తప్పుడు ఆరోపణలు చేస్తూ వీరు సామాజిక వేత్త ముసుగులో చలామణి కావడానికి ఈ మార్గాన్ని ఎన్నుకోవడం జరిగింది ఇదంతా కూడా ప్రజలు చూస్తున్నారు ఇలాంటివారిలను ప్రజలు నమ్మొద్దని కటిపల్లి రాజు ఒక పెద్ద లోఫర్ ఇలాంటి వ్యక్తికి మీరు మద్దతిస్తూ పాత్రికేయులను తప్పుదోవ పట్టించేటువంటి ప్రయత్నం గత 15 రోజుల నుండి జరుగుతుంది. కనుక ప్రతి విషయాన్ని ప్రజలందరూ గమనిస్తున్నారు ప్రజలారా ఇలాంటివన్నీ నమ్మొద్దని కోరుకుంటున్నాం ఇంకా ధనవంతులను గానిఅందులో భూమిని వీళ్ళు ఒకటి వేసి నిరాహార దీక్ష చేయండి తర్వాత ప్రజాప్రతినిధులపై తప్పుడు ఆరోపణలు చేయించుకుంటూ నిన్న ఒక ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది వాస్తవానికి ఆ ప్రెస్ మీట్ పెట్టినటువంటి స్థలం కొత్త పెల్లికి చెందినటువంటి ఉమెన్ ఉమ్మేరుమాన్ ఇంకా వారు కూడా స్పందించి నిన్న పోలీస్ స్టేషన్లో బిజీయా చేయడం జరిగింది వీరిపై కాత్రపల్లి రాజు కాత్రపల్లి సంధ్యారాణి తాటిపల్లి లక్ష్మి అలాగే ఎండి షాబిన్ అలీ అంబాల రాజులపై నిన్న కేసు నమోదు కూడా చేయడం జరిగింది ప్రజలు గుర్తించాల్సిన విషయం ఏమిటంటే మేము 50 సంవత్సరాల నుండి దాదాపు 75 సంవత్సరాల నుండి ఇది పట్టా భూమి 75 సంవత్సరాల నుండి కబ్జాలనే ఉన్నాను ఈ 75 సంవత్సరాల కింద ఏదైతే యాంసాన్ని చంద్రమౌళి హైదరాబాద్ కొనుగోలు చేసినప్పుడు ఈ కాత్రేపల్లి రాజు అనేటువంటి వ్యక్తి పుట్టాలి ఊరే కాదు అతను కూడా ప్రజలు గుర్తించాలి ఇట్లాంటి సామాజికవేత్త ముసుగులో ఎవరైతే భూములు కొనుగోలుదారులపై బ్లాక్ మెయిలింగ్ వ్యవహారం చేస్తున్నటువంటి వీరుపై ప్రభుత్వం చట్టరితే చర్య తీసుకోవాలని ఇది ప్రజలకు తెలవడం కోసం ప్రజలు నిజాన్ని తెలుసుకోవడం కోసం ఇది మా యొక్క ప్రయత్నం తప్ప మాకు అన్ని హక్కులున్నాయి ఏదో మేము మా భూమి పోతుందని అది కాదు మేము తప్పు చేయలేదు మాకు 1975 నుండి అప్పులు ఖాళీగా ఉన్నాం ఏదో తప్పుడు కాగితం సృష్టించి ఓన్లీ ధర్మిలో ఆన్లైన్లో వచ్చినంత మాత్రాన కాదు కనుక ప్రభుత్వం గుర్తించాలి ఈ సామాజిక వేత్త ముసుగులో బ్లాక్ మెయిల్ చేస్తున్నటువంటి వారిపై చట్టరితే చర్య తీసుకోవాలని ప్రజలందరూ గుర్తించాలి ఇలాంటి వారు ఎక్కడన్నా వచ్చి ఇంకెవరినైనా ఇబ్బందులు పెడితే తక్షణమే పోలీస్ గాని కలెక్టర్ గారికి గాని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# నేడు ఏపీ మంత్రిమండలి సమావేశం

అమరావతి ఫిబ్రవరి 5 ఆంధ్రప్రదేశ్ మంత్రిమండలి గురువారం ఉదయం 11 గంటలకు సమావేశం కానుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఏపీకి సంబంధించి పలు అంశాలపై మంత్రిమండలిలో కీలక చర్చ జరగనుంది. ప్రధానంగా వైసీపీ హయాంలో ఫ్రీ హోల్డ్ చేయబడిన 22-ఏ భూముల వ్యవహారం చర్చకు వచ్చే అవకాశం కనిపిస్తోంది. విశాఖ పంచగ్రామాల సమస్యపైనా చర్చ జరగనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆ భూములకు సంబంధించి ఏపీ సర్కార్ పరిష్కారం చూపించింది. అయితే స్థానికులకు ప్రత్యామ్నాయంగా అదే విలువ కలిగిన భూముల కేటాయించాలని చంద్రబాబు సర్కార్ యోచిస్తోంది. దానిపై క్యాబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది.ఎస్ఐపీబీలో ఆమోదించిన రూ.44.776 కోట్ల విలువైన 15 ప్రాజెక్టులకు క్యాబినెట్ ఆమోదముద్ర పడే అవకాశం కనిపిస్తోంది. ఈ ప్రాజెక్టుల ద్వారా 19,580 మంది యువత ఉద్యోగ అవకాశాలు పొందనున్నారు. ఈ నెలాఖరులో జరగనున్న అసెంబ్లీ సమావేశాలపై క్యాబినెట్ మీటింగ్ అనంతరం సీఎం చంద్రబాబు మంత్రులతో చర్చించనున్నారు. ఏపీలో జరగనున్న రెండు గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నద్ధతపైనా చర్చ జరగనున్నట్లు తెలుస్తోంది. ఉన్నత విద్యామండలికి ప్రత్యేక కమిషనరేట్ ఏర్పాటుపైనా క్యాబినెట్‌లో మంత్రులు చర్చించే అవకాశం కనిపిస్తోంది. క్యాబినెట్ సమావేశాల్లో పలు అంశాలకు మంత్రిమండలి ఆమోదముద్ర పడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# ఏసీబీ వలలో ఫుడ్ సేఫ్టీ అధికారిణి

ఏలూరు నగరంలో ఏసీబీ అధికారుల దాడి జరిగింది. ఏలూరు ఫుడ్ సేఫ్టీ అధికారిణి కావ్య రెడ్డి ని ఏసీబీ అధికారులు వలపన్ని పట్టుకున్నారు. లంచంగా తీసుకున్న 15వేలు నగదు స్వాధీనం చేసుకున్నారు. ఆమెతో పాటు ఆఫీస్ సభర్డినేట్ పుల్లారావును కుడా అరెస్ట్ చేసారు

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చారిత్రాత్మకం

## కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కోట రాంబాబు

## మాదిగల దామాషా ప్రకారం 11 శాతం రిజర్వేషన్ లను అమలు జరపాలి




**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 5 (ప్రజాబలం)** ఖమ్మం మూడు దశాబ్దాల కాలంగా జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో సమన్యాయం సామాజిక న్యాయం ఉందని సుప్రీంకోర్టు తీర్పుకు అనుకూలంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణను అమలు చేయడం చారిత్రాత్మకమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కోటా రాంబాబు అన్నారు ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ కోటా రాంబాబు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ అనగారిన వర్గాలకు చెందిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీలోని 59 ఉపకులాలకు దామాషా ప్రకారం సమన్యాయం సామాజిక న్యాయంకోసం జరుగుతున్న పోరాటానికి మద్దతుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్ని అవాంతరాలు ఎదురైనప్పటికీ ఎస్సీ వర్గీకరణను అమలు చేయడం చారిత్రాత్మకమన్నారు ఏక్ సభ కమిషన్ జస్టిస్ షమీం అక్తర్ రిపోర్ట్ సబ్ కమిటీ సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి దామోదర రాజనర్సింహ పొన్నం ప్రభాకర్ సీతక్కా సహకారంతో ఎస్సీ వర్గీకరణను చేపట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు అదేవిధంగా వర్గీకరణ ఉద్యమంలో ఎంతోమంది అమరులయ్యారని జైలు పాలయ్యారని అయినప్పటికీ ఉద్యమాన్ని ముందుకు నడిపి వర్గీకరణ విజయాన్ని ముద్దాడిన మాన్యశ్రీ పద్మశ్రీ మందకృష్ణ మాదిగన్నకు శిరస్సు వంచి నమస్కారం తెలియజేస్తున్నానన్నారు ఎస్సీ వర్గీకరణలో మాదిగ, మాదిగ ఉపకులాలకు 9శాతం కాదు దామాషా ప్రకారం 11శాతం రిజర్వేషన్ ను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు . ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు వేల్పుల నరసింహారావు నాయకులు ఎర్రగుట్ట రమేష్ లంకా వెంకటేశ్వర్లు ఊదగాని రంజిత్ గుండ్ల రత్నబాబు కనకం ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మంలో ఘనంగా నాయి బ్రాహ్మణ సేవ సంఘం నగర ప్రమాణ స్వీకార మహోత్సవం



**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 4 (ప్రజాబలం)** ఖమ్మం నగరంలోని మేకల భిక్షమయ్య ఫంక్షన్ హాల్ లో నాయి బ్రాహ్మణ సంఘం నగర అధ్యక్షుడిగా యలమందల జగదీష్ మరియు ప్రధాన కార్యదర్శిగా గుండ్లపల్లి శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేశారు. జగదీశ్ చేత నాయి బ్రాహ్మణ రాష్ట్ర సంఘం ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం నగర కార్పొరేటర్లు పలువురు హాజరయ్యారు. పెద్ద ఎత్తున నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు, వారి కుటుంబ సభ్యుల మధ్య, ఎంతో ఆడంబరంగా నాయి బ్రాహ్మణ సంఘం నగర అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్ర కమిటీ సమక్షంలో నాయి బ్రాహ్మణుల సమస్యల కోసం ఓ టోల్ ఫ్రీ నెంబర్ ను ప్రారంభించారు. నేటి నుండి నాయి బ్రాహ్మణుల సమస్య తన సమస్య అని ఎవరికి ఏ సమస్య వచ్చిన అండగా ఉంటానని జగదీష్ హామీ ఇచ్చారు. తాను నగర అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత నాయి బ్రాహ్మణులకు ఐడి కార్డులు మంజూరు చేశామని అన్నారు పలువురు నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు నగర అధ్యక్షుడు యలమందల జగదీష్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు చావా నారాయణరావు 10వ డివిజన్ కార్పోరేటర్ శీలంశెట్టి వీరభద్రం 53వ డివిజన్ కార్పోరేటర్ యం లింగం నాయీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నాయీ బ్రాహ్మణ సంఘం ఐక్య వేదిక



గుంజపడుగు హరిప్రసాద్ నాయీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నాయీ బ్రాహ్మణ సంఘం మానాల కిషన్ నాయీ గరాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూములు నాగభూషణం నాయీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆలేటి సత్యనారాయణ నాయీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి నంధ్యాల నర్సింహారావు నాయీ ఖమ్మం జిల్లా కన్వీనర్ రావులపాటి శ్రీనివాస్ నాయీ ఖమ్మం జిల్లా నాయకులు శ్రీ నంధ్యాల రాము నాయీ గౌరవ అధ్యక్షులు ఖమ్మం నగర కమిటీ సూరభి సైదులు నాయీ గౌరవ అధ్యక్షులు ఖమ్మం నగర%శీ% తదితరులు పాల్గొన్నారు

# టీపీసీసీ అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపిన ఔటా ప్రతినిధులు



**ప్రజాబలం ప్రతినిధి ఉప్పల్ నియోజకవర్గం ఫిబ్రవరి 5:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీలలో పనిచేస్తున్న ప్రొఫెసర్ల పదవీ విరమణ వయోపరిమితిని 65 సంవత్సరాలకు పెంచడం పట్ల ఉస్మానియా యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ ను ఉస్మానియా యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ యూజిసి మార్గదర్శకాల ప్రకారం విశ్వవిద్యాలయ ఉపాధ్యాయుల పదవీ విరమణ వయస్సును 60 నుండి 65 సంవత్సరాలకు పెంచడం వల్ల చాలా కాలంగా పెండింగ్లో ఉన్న డిమాండ్ ను పరిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఔటా జనరల్ సెక్రటరీ ప్రొఫెసర్ బి. సురేందర్ రెడ్డి, ఓయూ ప్రొఫెసర్ ఎన్. కిషన్, ప్రొఫెసర్ హరిసింగ్ నాయక్, ప్రొఫెసర్ వెంకటలక్ష్మి, ప్రొఫెసర్ రాములు, ప్రొఫెసర్ ప్రదద్, డాక్టర్ వివేకవర్ధన్, డాక్టర్ ఖలీల్, ప్రొఫెసర్ నాగరాజు, డాక్టర్ రాఘవేంద్ర శర్మ, డాక్టర్ శ్రీను నాయక్, డాక్టర్ ఫణీంద్ర, డాక్టర్ వి. కిరణ్, డాక్టర్ రామేశ్వర్, డాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల ప్రభావం యువత భవిష్యత్తుకు అవరోధం

## జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 05** :యువత,విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని,మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్లో గల పాలిటెక్నిక్ కళాశాలలో జిల్లా మహిళ,శిశు,వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించి యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమానికి ఎక్సైజ్ ఎస్.ఐ.మనీషా రాథోడ్, నస్పూర్ ఎస్.ఐ. సుగుణాకర్,జిల్లా బాలల సంరక్షణ అధికారి ఆనంద్లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమశాఖ అధికారి మాట్లాడుతూ బాలబాలికలు,యువత డ్రగ్స్కు దూరంగా ఉండాలని, మాదక ద్రవ్యాలు తీసుకోవడం వలన భవిష్యత్తు నాశనం అవుతుందని తెలిపారు. యువత తాము ఉన్న పరిసరాలలో ఇతరలు ఎవరైనా మాదక ద్రవ్యాలు తీసుకున్నట్లయితే వెంటనే డ్రగ్స్ హెల్ప్లు నం.14446 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని, సామాజిక బాధ్యత తీసుకోవాలని తెలిపారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులతో డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో భాగంగా ప్రతిజ్ఞ చేయించి,యాంటీ డ్రగ్స్ సంబంధిత వీడియోలను స్క్రీన్ పై ప్రదర్శించి యాంటీ డ్రగ్స్ అంశంపై రూపొందించిన గోడప్రతులను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి ఫర్హానా, జిల్లా హెడ్ ఫర్ ఎంపవర్మెంట్ ఆఫ్ ఉమెన్ సమన్వయకర్త సౌజన్య,జెండర్ స్పెషలిస్ట్ విజయ, చైల్డ్ లైన్ సమన్వయకర్త ప్రేమ్కుమార్, సురేష్, సఖి కేంద్రం, పారామెడికల్ రమ,కళాశాల యంత్రాంగం,విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# హత్య కేసును చేదించిన పోలీసులు

# ఆస్తి తగదాలతోనే హత్య.....



**ఫిబ్రవరి 5 గజ్వేల్ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి :-**మెదక్ జిల్లా శివంపేట మండలం తిక్క దేవమ్మ గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని సామ్య తండా లో ఈనెల 1వ తేదీన జరిగిన మాలోత్ మదన్ లాల్ హత్య కేసును పోలీసులు చేదించారు. తూప్రాన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో బుధవారం డిఎస్పి వెంకటరెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. మృతుడు మదన్లాల్ అన్న కుమారుడు భరత్ ఫ్రెండ్ అనే యువకుడు తన స్నేహితుడైన మేకల నవీన్ అనే వ్యక్తితో కలిసి హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. భరత్ సేన్ కుటుంబానికి మృతుడి కుటుంబానికి భూమి తగాదాలు నెలకొందని గతంలో 2016 సంవత్సరంలో మృతుని అన్న తారా సింగ్ మృతిచెందగా దానికి కారణం మదన్లాల్ అని భావించిన నిందితుడు భరత్ సెన్ హత్య చేసేందుకు పథకం రచించి ఈ నెల ఒకటో తేదీన మాట్లాడుకుందామని వెళ్లి కత్తితో దాడి చేసి హత్య చేసినట్లు డి.ఎస్.పి తెలిపారు ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ తరలిస్తున్నట్లు కేసును చాకచక్యంగా చేదించిన తూప్రాన్ సిఐ మనోరాబాద్, శివంపేట్ ఎస్సై లను పోలీస్ సిబ్బందిని డి.ఎస్.పి అభినందించారు.

# మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఫిబ్రవరి 05** మందమరి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో మండల సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహిళా శక్తి క్యాంటీన్ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,డిఆర్డిఓ కిషన్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. మందమర్రి మండల సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ క్యాంటిన్ లో రుచికరమైన టిఫిన్ భోజనం లభిస్తుందని, జిల్లా కేంద్రంలో మొదలైన క్యాంటీన్ విజయవంతంగా నడుస్తుందని, మండల సమాఖ్యలో హైదరాబాదులో ట్రైనింగ్ తీసుకుని ఈ క్యాంటీన్ ఏర్పాటు చేశారని తెలిపారు. ఇక్కడ రుచి చూసి శుభ్రమైన ఆహార తినుబండారులు లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీవో రాజేశ్వర్ మండల సమైక్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# తమ సామాజిక వర్గాన్ని ఏ జాబితాలో చేర్చాలి

## -ప్రభుత్వానికి హోలియా దాసరి సంఘం డిమాండ్

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** తమ సామాజిక వర్గాన్ని ఎస్సీ-ఏ జాబితాలో చేర్చి తమకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి హోలియా దాసరి సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తంటం జాంగిర్, ఆరేళ్ల రమేష్ లు మాట్లాడారు. ఏళ్ల తరబడి సాగిన వర్గీకరణ పోరాటం అనంతరం ప్రభుత్వం ప్రకటించిన జాబితా ఉపకులాలకు తీవ్ర అన్యాయం చేసే విధంగా ఉందని అన్నారు. ఇప్పటికే దళిత రిజర్వేషన్లను ఉపయోగించుకొని అభివృద్ధి పథంలో నడుస్తున్న కులాల జాబితాలో ఆ ఫలాలు ఒక్క శాతం కూడా అందుకొని కులాలను చేర్చడం విస్మయాన్ని కలిగించిందని అన్నారు. ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా చివరకు విద్యాపరంగా కూడా అవకాశాలు అందుకొని తమ వర్గాలను సి జాబితాలో చేర్చడం ఏమిటని నిలదీశారు. ప్రభుత్వం ఉన్నత స్థాయి కమిటీని వేసి ఎస్సీ జాబితాలోని కులాల సామాజిక పరిస్థితులకు అనుగుణంగా జాబితాలో మార్పులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరిస్తే ఉపకులాలకు తీరని అన్యాయం జరుగుతుందని వాపోయారు. ప్రభుత్వం తమ విన్నపాలకు స్పందించకపోతే త్వరలోనే భవిష్యత్తు కార్య చరణ ప్రకటించి నిరసన కార్యక్రమాలు చేపడతామని చెప్పారు.

# ఆర్థిక సహాయం కోసం వృద్ధ దంపతులు ఎదురుచూపులు



ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఫిబ్రవరి 5 మంచిర్యాల జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల సింగరేణి ఏరియా హాస్పిటల్ దగ్గర నివాసం ఏర్పరచుకొని దీనమైన పరిస్థితిలో ఉన్నటువంటి అటుకపురం రాజం వయస్సు 60, భార్య రాజేశ్వరి వయస్సు 53, కొడుకు రాజశేఖర్ వయస్సు 25 లు జీవిస్తున్నారు.కాగా అటుకాపురం రాజం కూలి పని చేసి భార్య, కొడుకుని చూసుకుంటూ కాలం గడిపేవాడు అనుకోని ప్రమాదం జరగడం వలన రాజంకు వైద్యులు ఒక చేయి తొలగించడం జరిగింది.అప్పటినుండి కొడుకు కూలి పనికి వెళ్లి కుటుంబాన్ని పోషించేవాడు. అయితే కాలం కాటేయడంతో కొడుకు కూడా ప్రమాదవశాత్తు మరణించడం జరిగింది.ఆ కొడుకు మరణ వార్తతో శోక సముద్రంలో మునిగిపోయినటువంటి వృద్ధ దంపతులు ఆ బాధ నుండి కోలుకొని బ్రతుకు దెరువు నిమిత్తం రోడ్డు ప్రక్కన ఒక చిన్న కూరగాయల షాపు ఏర్పరచుకొని వచ్చిన డబ్బులతో వికలాంగుడైన భర్తను భార్య పోషిస్తూ జీవనం కొనసాగించేవారు.కష్టాల కడలిలో కొనసాగుతున్న వారి జీవితాలలో ఒకరోజు ఊహించని సంఘటన చోటుచేసుకుంది. కూరగాయలు అమ్మి కుటుంబాన్ని పోషించుకుంటున్న రాజేశ్వరికి గత సంవత్సరం పక్షవాతం రావడంతో ఆర్థికంగా,ఆరోగ్యపరంగా ఇబ్బందులు పడుతూ కనీసం ఆదుకునే నాధుడు లేక రోజుకు ఒక పూట తినే స్థితిలో లేక నరకయాతన అనుభవిస్తున్నారు.వాళ్ల పరిస్థితి చెప్పుకోలేని విధంగా ఎవరు లేని దిక్కుతోచని స్థితిలో ఉన్న దృష్ట్యా దయతో రాజకీయ నాయకులు కానీ ప్రభుత్వ అధికారులు కానీ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు కానీ వారికి చేయూత నివ్వాలని ఆదుకోవాలని ఆ వృద్ధ దంపతులు వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారు.ఫోన్ పే నెంబర్.9393941940

# కేకే ఓసిని సందర్శించిన రక్షణ అధికారులు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఫిబ్రవరి 5** మందమర్రి ఏరియా కే.కే.ఓ.సి.పి గనిని జి.ఎం సేఫ్టీ కార్పొరేట్ సి.హెచ్ శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ మొక్కను అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని మరియు నా రక్షణ నాదే బాధ్యత నుండి నా రక్షణ నా కుటుంబ బాధ్యతగా మనకు మనమే స్వతహాగా రక్షణ పొందాలని వారు అన్నారు. పని స్థలాలలో తొందరపాటుతనం చిన్న నిర్లక్ష్యంతోనే ప్రమాదాలు జరుగుతాయన్నారు. పని స్థలాలను నిశితంగా పరిశీలించిన అనంతరమే విధులు నిర్వహించడం మంచిది అన్నారు. సూపర్వైజర్లు ముందుగా పక్కాగా పని స్థలాలను పర్యవేక్షించాలన్నారు.



ప్రతి ఒక్కరు సంస్థ తమదనే భావనతో పని చేస్తే ప్రగతి ఫలాలు విరబూస్తాయని చెప్పారు.అదేవిధంగా సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలను ప్రతి ఒక్కరూ చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జిఎం రఘుకుమార్, కేకే ఓసిపి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.మల్లయ్య, ఏ.ఎస్.ఓ ఎం.రవీందర్, ఇంచార్జ్ కే.కే ఓ.సి.పి ప్రాజెక్ట్ ఇంజనీర్ సురేష్, ఇన్చార్జి మేనేజర్ శ్రీధర్ గౌడ్, సేఫ్టీ ఆఫీసర్ కుష్వా, పాల్గొన్నారు.

# టూరిస్ట్ సెంటర్ గా పాకాల...

**ఖమ్మంప్రజాబలం ప్రతినిధి:ఫిబ్రవరి 5,** చుట్టు దట్టమైన అడవి. మధ్యలో వెండి రంగులో మెరిసే సరస్సు. విభిన్న జాతుల పక్షుల కిలకిలరావాలు. ఇవీ పాకాల ప్రత్యేకతలు. ఎప్పుడో కాకతీయుల కాలంలో నిర్మించిన సరస్సు.. ఇప్పటికీ ఎంతోమంది రైతులకు సాగునీరు అందిస్తోంది. వేలాది ఎకరాలకు ప్రాణం పోస్తోంది. కానీ.. కొందరి స్వార్థం కారణంగా.. ఈ ప్రాంతానికి ఉన్న ప్రత్యేకతలు కనుమరుగు అవుతున్నాయి. ఈ నేపథ్యంలో.. కేంద్ర ప్రభుత్వ కీలక నిర్ణయం తీసుకుంది.పాకాల చుట్టూ ఉన్న ప్రాంతాలను కేంద్ర ప్రభుత్వం ఎకో సెన్సిటివ్ జోన్‌గా ప్రకటించింది. ఈ మేరకు ఇటీవలే నోటిఫికేషన్‌ను జారీ చేసింది. వరంగల్, ములుగు, మహబూబాబాద్ జిల్లాల పరిధిలో పాకాల అడవులు విస్తరించి ఉన్నాయి. ఈ అడవులను పరిరక్షించేందుకు.. కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ.. తెలంగాణ చీఫ్ సెక్రటరీ శాంతికుమారి ఆధ్వర్యంలో పర్యవేక్షణ కమిటీని నియమించిందిఈ కమిటీలో తెలంగాణ చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్, పర్యావరణ శాఖ కార్యదర్శి, అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, వ్యవసాయ శాఖ కార్యదర్శి, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఉంటారు. పర్యావరణ పరిరక్షణ కోసం పనిచేసే స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు, యూనివర్సిటీకి చెందిన జీవావరణ శాస్త్ర అధ్యాపకులు, జిల్లా కలెక్టర్, జీవ వైవిధ్య బోర్డు సభ్యులు, అటవీశాఖ డీఎఫ్ఓ, పర్యావరణ శాఖ డైరెక్టర్ కూడా ఈ కమిటీలో ఉంటారు.సెన్సిటివ్ ఎకో జోన్‌గా ప్రకటించడంతో.. అధికారుల పర్యవేక్షణ పెరుగుతుంది.క్వారీయింగ్‌లను బంద్ చేయిస్తారు. ఇక్కడి వాగుల్లో ఇసుకను తీసేందుకు అనుమతించరు. అడవిని అభివృద్ధి చేసేందుకు ఎకో టూరిజం సర్క్యూట్‌ను ఏర్పాటు చేస్తారు. కొత్తగా పరిశ్రమలు, డ్యామ్‌ల నిర్మాణానికి కూడా అనుమతి ఇవ్వరు. కొండలు, గుట్టల వద్ద రాళ్లు కొట్టడాన్ని అనుమతించరుపాకాల అటవీ ప్రాంతంలో చాలా గ్రామాలు, గూడెలు ఉన్నాయి. ఇప్పటికే వందలాది ఎకరాల్లో చెట్లను నరికేసి పంటలు సాగుచేస్తున్నారు. వీరికి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు సహకరించారనే ఆరోపణలు ఉన్నాయి. చెట్ల నరికివేత ఇప్పటికీ కొనసాగుతోందని అంటున్నారు. ఇక పాకాల అటవీ ప్రాంతంలో వాగులు ఉన్నాయి. గుట్టుచప్పుడు కాకుండా ఇసుకను తోడేస్తున్నారు. అలాగే జంతువుల వేట కూడా జరుగుతోందనే ఆరోపణలు ఉన్నాయి.పర్యాటకులను ఆకట్టుకునేందుకు రూ.56 లక్షలతో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నారు. బట్టర్ ఫ్లై గార్డెన్, బోటింగ్, నైట్ క్యాంపింగ్, ట్రెక్కింగ్, వన్యప్రాణులను వీక్షించేందుకు సఫారీని సిద్ధం చేస్తున్నామని అధికారులు చెబుతున్నారు.పాకాల సరస్సు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నుంచి 190 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. వరంగల్ రైల్వే స్టేషన్‌కు 45 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. పాకాల సమీపంలో ఉన్న పట్టణం నర్సంపేట. కానీ.. ఈ సరస్సు ఖానాపురం మండల పరిధిలోకి వస్తుంది. నర్సంపేట నుంచి పాకాల 10 కిలోమీటర్ల ఉంటుంది. నర్సంపేట నుంచి కొత్తగూడ వెళ్లే మార్గంలో పాకాల అడవి ఉంది. ఇక్కడి అందాలను ఆస్వాదించడానికి హైదరాబాద్ నుంచి కూడా పర్యాటకులు వస్తుంటారు.

# సైబర్ వలలో చిక్కొద్దు

## మొబైల్ ఫోన్స్ జాగ్రత్తగా వాడుకోవాలి . విద్యార్థులకు అవగాహన కల్పించిన జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ మహేందర్




మెదక్ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి :- సైబర్ జాగృత దివాస్ ను పురస్కరించుకొని మెదక్ ఎస్పీ. శ్రీ. డి.ఉదయ్ కుమార్ రెడ్డి గారి ఆదేశాల మేరకు జిల్లా పరిదిలోని మెదక్ పట్టణం లో గల తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల గర్ల్స్ సైబర్ సెక్యూరిటీ డి.ఎస్.పి శ్రీ.సుభాష్ చంద్ర భోస్ గారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించి జరిగింది. ఇట్టి కార్యక్రమానికి జిల్లా అదనపు ఎస్.పి అడ్మిన్ శ్రీ.ఎస్.మహేందర్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా కింది నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

1. క్రిప్టో కరెన్సీ మోసాలు

మోసం జరిగే విధానం:

సైబర్ మోసగాళ్ళు ప్రజలను నమ్మించి క్రిప్టో పెట్టుబడుల స్కీమ్స్ లోకి తీసుకెళ్లడానికి చట్టబద్ధమైన సంస్థల ప్రతినిధులుగా ప్రవర్తిస్తారు.

మోసగాళ్ళు "అత్యంత మంచి ఫలితాలు" ఇస్తున్న క్రిప్టో పెట్టుబడులు అంటూ అనుమానాస్పద వెబ్ సైట్లు మరియు ప్రకటనలను తయారుచేస్తారు. ఇవి నకిలీగా ఉండి, డబ్బును దొంగిలించడానికి రూపొందించబడతాయి.

మోసగాళ్ళు బాధితులకు ఇమెయిల్స్ లేదా సోషల్ మీడియా సందేశాలు పంపించి, ఫేక్ వెబ్ సైట్లు లేదా యాప్స్ సృష్టించి, వాటి ద్వారా క్రిప్టో కరెన్సీ కొనుగోలు చేసి వాటి పెట్టుబడులు తీసుకుని మాయమవుతారు.

కొన్ని స్కామ్స్ ఎక్కువ రాబడులను వాగ్దానం చేస్తాయి కానీ కొత్త పెట్టుబడిదారుల డబ్బును పాత పెట్టుబడిదారులకు చెల్లించడం జరుగుతుంది. తద్వారా బాధితులు మోసపోతారు.

జాగ్రత్త సూచనలు :

అపరిచిత వ్యక్తుల నుండి వచ్చిన పెట్టుబడి ఆఫర్లపై అప్రమత్తంగా ఉండండి. క్రిప్టో పెట్టుబడులు, వెబ్ సైట్లు మరియు యాప్స్ లో పెట్టుబడి చేసే ముందు ఎప్పుడూ ధృవీకరించండి.

ఈమెయిల్. ఫోన్ లేదా ఆన్లైన్ ప్లాట్ఫారమ్ల ద్వారా వ్యక్తిగత సమాచారం పంచుకోవడంలో జాగ్రత్త వహించండి.

క్రిప్టో కొనుగోలు లేదా వాణిజ్యం కోసం ప్రామాణిక, ధృవీకరించబడిన క్రిప్టో ఎక్స్చేంజ్ లను మాత్రమే ఉపయోగించండి.

2. జంప్ డిపాజిట్ స్కామ్స్

మోసం జరిగే విధానం:

ఎవరైనా పొరపాటున మీ %ూప్ట్రశీఅవ్రాఒ, + ్రఖుఎ% లో కొంత డబ్బు బదిలీ చేశాం అని క్లెయిమ్ చేస్తూ మీకు కాల్ చేస్తారు. కానీ అవి పొరపాటున వచ్చినవి కాదు.

ఈ స్కామ్ లో సైబర్ మోసగాళ్ళు ముందుగా యూపీఐ ద్వారా బాధితుల బ్యాంకు ఖాతాలో చిన్న మొత్తాన్ని జమ చేస్తారు. దీని తర్వాత వారు ఫోన్ చేసి పొరపాటున ఈ యూపీఐ నంబరు అమౌంట్ వచ్చిందని, ఆ మొత్తాన్ని తిరిగి పంపాలని అభ్యర్థిస్తుంటారు.

వెంటనే బాధితులు తమ ఖాతాకు డబ్బు వచ్చిందో లేదు తెలుసుకునేందుకు తరచుగా %ఖా×% యాప్ని తెరిచి, వారి బ్యాలెన్స్ని తనిఖీ చేయడానికి %ూ×చీ%ని నమోదు చేస్తారు. నిజానికి సైబర్ మోసగాళ్లు మనకు పంపేది ఉపసంహరణ రిక్వెస్ట్. తొందరపడి యూపీఐ పిన్ ఎంటర్ చేస్తే మీ అకౌంట్ లో ఉన్న డబ్బంతా నేరగాళ్లకు వెళ్లిపోతుంది.

తక్కువ మొత్తం లో ఎరవేసి, ఎక్కువ మొత్తం లో డబ్బు కాజేసే మోసం ఇది.

జాగ్రత్త సూచనలు:

గుర్తు తెలియని వ్యక్తుల నుంచి డబ్బులు వస్తే




జాగ్రత్త. వెంటనే బ్యాలెన్స్ చెక్ చేసుకోవద్దు. వారి నుంచి వచ్చే మెసేజ్లకు స్పందించొద్దు.

పొరపాటున డబ్బులు పడ్డాయని ఎవరైనా కాల్ చేస్తే స్పందించొద్దు. వెంటనే ఆ నెంబర్ ని బ్లాక్ చేయండి. బ్యాలెన్స్ని వెంటనే చెక్ చేయాల్సిన అవసరం ఉంటే, ఉద్దేశపూర్వకంగా తప్పు పిన్ని నమోదు చేయండి. ఇలా చేయడం ద్వారా ఏదైనా పెండింగ్ అభ్యర్థన తిరస్కరించబడుతుంది.

3. మల్టీ లెవెల్ మార్కెటింగ్

మోసం జరిగే విధానం:

%మీవీ% (మల్టీ-లెవల్ మార్కెటింగ్) స్కామ్స్ ప్రజలకు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించగలరు అని హామీ ఇచ్చి, వారిని ఆకర్షిస్తాయి. వాస్తవానికి ఇది అసాధ్యం.

ఈ స్కీమ్స్ లో నిజమైన ఉత్పత్తి లేదా సేవ అమ్మకాలు కాకుండా, ఇతరులను వ్యవస్థలో చేర్చడంపై దృష్టి సారిస్తారు. మీరు ఇతరులను ఈ వ్యవస్థలో చేర్చితే, మీరు ఎక్కువ డబ్బు సంపాదిస్తారు అని చెబుతారు. కానీ, ఇక్కడ ఉత్పత్తులు లేదా సేవలు అసలు అమ్మబడవు. వీటినే పిరమిడ్ స్కామ్స్ అంటారు.

ఈ స్కీమ్స్ చేరడానికి వ్యక్తులు ముందుగా కొన్ని ఫీజులు చెల్లించాల్సి ఉంటుంది. ఉత్పత్తులు కొనాల్సి ఉంటుంది లేదా డబ్బును పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. అప్పుడు వారికి ఇతరులను రిక్రూట్ చేయడంలో అధిక ఆదాయం వస్తుందని హామీ ఇవ్వబడుతుంది.

కొత్త సభ్యులు చేరడం ఆపివేయడం వల్ల స్కీం కూలిపోతుంది, తద్వారా చాలామంది తమ డబ్బును కోల్పోతారు.

జాగ్రత్త సూచనలు:

అసాధారణ ఆదాయ వాగ్దానాలు ఉన్న ఆఫర్లను ఎప్పుడూ నమ్మకండి. నకిలీ %మీవీ% స్కీమ్స్ ఉత్పత్తుల విక్రయాలు కాకుండా, కొత్త సభ్యుల రిక్రూట్మెంట్ పై దృష్టి ఉంటుంది. ఈ వ్యవస్థలు ఎక్కువ కాలం నిలవవు.

ఏదైనా పెట్టుబడికి ముందుగా, ఆఫర్ చేస్తున్న సంస్థను పూర్తిగా పరిశీలించండి. పెట్టుబడి పెట్టే ముందు సంస్థ యొక్క చట్టపరమైన పరిస్థితి మరియు పరిపాలనను గమనించడం చాలా ముఖ్యం.

4. డిజిటల్ అరెస్ట్

మోసం జరిగే విధానం:

డిజిటల్ అరెస్ట్ అనే మోసం ఇటీవల దేశంలో పెద్ద ఆర్థిక నేరం గా మారింది. వాట్సాప్, స్కైప్ వంటి సోషల్ మీడియా ప్లాట్ ఫారమ్స్ ద్వారా ఈ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయి.

మోసగాళ్ళు బాధితులకి వీడియో కాల్ చేసి, ప్రభుత్వ దర్యాప్తు సంస్థల అధికారులుగా నటిస్తారు.

ఇటువంటి సందర్భాల్లో వ్యక్తి లేదా వారి సన్నిహిత కుటుంబ సభ్యులు మాదకద్రవ్యాల అక్రమ రవాణా లేదా మనీలాండరింగ్ వంటి నేర కార్యకలాపాలలో పాలుపంచుకున్నారని, అందువల్ల వారిని వీడియో కాల్ ల ద్వారా అరెస్టు చేస్తున్నామని తప్పుగా చెబుతారు.

డిజిటల్ అరెస్ట్ లో భాగంగా మీ పేరు మీద డ్రగ్స్, తప్పుడు పాస్పోర్టులు, నిషేధిత వస్తువులు వచ్చినట్టుగా చెబుతారు. ఒకవేళ మీరు అసలు నేను ఎలాంటివి ఆర్డర్ పెట్టలేదు అని వారితో చెప్పినా, వినరు.

మీపై ఎఫ్ఐఆర్లు నమోదయింది అరెస్టు వారెంట్ ఇష్యూ ఆయనది అని నకిలీ పత్రాలను చూపించి మోసగాళ్లు బాధితులను బెదిరిస్తారు. చట్టపరంగా చిక్కుల్లో పడతారని మీకు చెబుతారు. ఈ విషయాన్ని మీరు నమ్మేలా చేస్తారు.

అరెస్టులు శిక్షల పడకుండా ఉండేందుకు బాధితులు బ్యాంక్ ఖాతాల నుంచి మోసగాల బ్యాంక్ ఖాతాలకు నగదు బదిలీ చేయించుకుంటారు.

జాగ్రత్త సూచనలు :

ప్రభుత్వ సంస్థలు లేదా అధికారులు గాని బెదిరించటం, భయపెట్టడం చేయరు. వీడియో కాల్ల ద్వారా అరెస్టులు చేయరు. ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఇలాంటి మోసాలను నమ్మకూడదు. అటువంటి కాల్స్ వస్తే నమ్మకండి, భయపడకండి. ముఖ్యంగా మీ వ్యక్తిగత వివరాలను చెప్పకండి.

అంతే కాకుండా ఆన్లైన్ మోసాలపై అడ్డుకట్ట వేయుటకు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుత సమాజంలో సెల్ ఫోన్ వలన ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో, అన్ని అనర్థాలు కూడా జరుగుతున్నాయని, సెల్ ఫోన్ వినియోగం పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు, తమ ఇంటికి వెళ్ళాక తల్లిదండ్రులకు, బంధువులకు, చుట్టూ ప్రక్కల వారికి, మీ గ్రామంలలో కూడా సైబర్ నేరాల గురించి వారు తెలుసుకున్నది వివరించి వారిని కూడా అప్రమత్తం చేయాలి అని చెప్పారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వెంటనే సైబర్ నేరాల గురించి 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ లేదా %ట్ట్రజూం://షఎఎవతీ-ఎతీఱఎవ.స్త్రశీఙ.ఱఅ%/ ద్వారా ఫిర్యాదు చేయాలని వారికి కి సూచించారు.

ఈ కార్యక్రమంలో మెదక్ పట్టణ సిఐ శ్రీ.నాగరాజు, తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల గర్ల్స్ మెదక్ ప్రిన్సిపల్ తారా సింగ్ , సైబర్ క్రైమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డ్యాన్స్ చేస్తూ ఇంటర్ విద్యార్ధిని గుండెపోటుతో మృతి

**మహబూబాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** సీరోలు మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యాక్రమంలో విషాదం నెలకొంది. స్కూల్లో మంగళవారం రాత్రి పదో తరగతి విద్యార్థులకు ఫేర్వెల్ పార్టీ నిర్వహించారు. ఈ క్రమంలో మరిపెడ మండలం తానం చర్ల శివారు సపావట్ తండాకు చెందిన సపావట్ రోజా (16)ఇంటర్ .. వేదికపై డ్యాన్స్ చేస్తూ ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. వెంటనే తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు రోజాను ఆసుపత్రికి తరలించారు. ఆమె అప్పటికే చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. విషయం తెలిసిన తల్లిదండ్రులు ఒక్క సరిగా శోక సంద్రం లో మునిగిపోయారు

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com